ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada,Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-1-2024 ఆదివారం సంపుటి: 29 సంచిక: 358 పేజీలు: 10+4 వెల: 8.00

ఆమెకు 692 కోట్లు చెల్లించాల్సిందే ట్రంప్‌కు భారీ జరిమానా

కేరళ గవర్నర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నిరసన సెగ

5




## 12 స్థానాల్లో వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థులు ఖరారు

### రేపు ఇన్‌చార్జిల ఐదో జాబితా విడుదల

### కొత్త లిస్టులో 11 మంది కొత్తవారే!

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 12 పార్లమెంటు నియోజకవర్గాలకు వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసినట్లు కీలక సమాచారం. ఇప్పటికే నాలుగు విడుతల జాబితాలను విడుదల చేసిన వైకాంగ్రెస్ పార్టీ ఆరు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులన ు(ఇన్‌చార్జిలను) ప్రకటించింది. ఈ క్రమంలో అయిదవ జాబితా విడుదలవుతుందనే ప్రచారం తీవ్రంగా జరుగుతున్నా, ఇప్పటి వరకు విడుదల కాలేదు. ఈ క్రమంలో సిఎం జగన్ ఉత్తరాంధ్ర నుంచి సిద్ధం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారమే లక్ష్యంగా ఈ సభ జరుగుతుంది. దాంతో సిఎం జగన్ అయిదువ జాబితాను సోమవారం విడుదల చేస్తారన్నది కీలక సమాచారం.

ఈ జాబితా దాదాపు 12మంది లోక్‌సభ నియోజక వర్గాలకు సంబంధించి ఉంటుందన్నారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని విజయ నగరం ఎంపీ స్థానం మజ్జి శ్రీనివాస్, అనకాపల్లి ఎంపి స్థానం మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు, కాకినాడ చలమలశెట్టి సునీల్‌కు, రాజమండ్రి పార్లమెంట్ గుడూరు శ్రీనివాస్, పద్మలతలో ఒక్కరికి, అమలాపురం ఉన్నమట్ల ఎలీజాకు, నరసాపురం గోకరాజు గంగరాజు లేని పక్షంలో ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవికి. గుంటూరు కావేటి మనోహర్ లేదా ఉమ్మారెడ్డి వెంకట రమణకు, నరసరావు పేట మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు, కర్నూలు బీవై రామయ్యకు, నంద్యాల ఎంపీకి ఖాదర్ బాషా లేని పక్షంలో ఆలీ, ఒంగోలు పార్లమెంటు స్థానానికి మాగుంట శ్రీనివాస్‌రెడ్డి లేని పక్షంలో ఇంకొకరికి, నెల్లూరు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఇచ్చే ఆలోచన చేసినట్లు చెబుతున్నారు.

అయిదవ విడుత జాబితాలో 11 మంది అసెంబ్లీ ఇన్‌చార్జిలను కొత్తవారిని ప్రకటించే అవకాశం ఉంది.

## 70 రోజుల్లో కురుక్షేత్ర ఎన్నికల యుద్ధం

### నేను అభిమన్యుణ్ని కాను.. అర్జునుడిని: సిఎం జగన్

### ఒంటరిగా పోటీ చేసే దమ్ము టిడిపికి లేదు

### దత్తపుత్రుడు సహా పార్టీలతో పొత్తులకు బాబు వెంపర్లాట

### ఉత్తరాంధ్ర నుంచి సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారాం ప్రారంభం



శనివారం ఉత్తరాంధ్ర ప్రచార సభలో ఎన్నికల నగారా మోగిస్తున్న సిఎం జగన్

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో 70 రోజుల్లో సార్వత్రిక ఎన్నికల కురుక్షేత్ర యుద్ధం జరగనున్నది. ఈ కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధమైన పాండవుల సైన్యం కనిప స్తోంది. అటు కౌరవ సైన ్యం ఉంది. గజ దొంగల ముఠాఉంది కానీ ఇక్కడ ఉన్నది అభిమ న్యుడు కాదు, అర్జునుడు. అర్జునుడికి తోడుగా కృష్ణుడిలా ఈ రాష్ట్ర ప్రజలు ఉన్నారని ముఖ్య మంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఉద్ఘాటించారు. రెండు నెలలు మనకు యుద్ధమే, ఈ రెండు నెలలు కార్యకర్తలంతా సైన్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దుష్టచతుష్టయం చేసే దుష్ప్రచారాన్ని మనందరమూ తిప్పికొట్టాలని, ఈ ఎన్నికల యుద్ధంలో 175కు 175 శాసన సభ, 25కు 25 లోక్‌సభ స్థానాలు గెలవడమే అని స్పష్టంచేశారు. 2019లో టిడిపికి వచ్చిన 23 సీట్లు కూడా రావని, ప్రస్తుతం ఎన్నికలు అభ్యర్థులు లేక టిడిపి పక్కచూపులు చూస్తోందని దుయ్యబట్టారు. విశాఖ జిల్లా భీమిలి మండలం సంగివలసలో శనివారం సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారావాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన భారీ బహి రంగసభలో ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో వైఎస్సార్సీని టిడిపి అధ్యక్షుడు చంద్ర్‌బాబు ఒంటరిగా ఎదుర్కోలేక జనసేనతో సహా పలు పార్టీల జెండాలతో జతకట్టి, కుటుంబాలను చీల్చుతూ కు ట్రపన్నుతున్నారని నిప్పులు చెరి గారు. పేద ప్రజలను, రైతులను, విద్యార్థులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబుని ఆయన విరుచుకు పడ్డారు. గతంలో చంద్రబాబు 10శాతం హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. ఇచ్చాపురం నుంచి కుప్పం వరకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో మంచి చేయాలని ఆలోచన లేదని, ఎందుకంటే చంద్రబాబు అండ్ కో పెత్తందార్లు కాబట్టి అన్నారు. టిడిపి, జనసేన పొత్తులు, జిత్తులు, కుతంత్రతాలను చిత్తు చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచా ్చరు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయితే ఏ పల్లె బాగుపడదని ఆయన అన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు ఒక్కటీ అమలు పరచలేదని, 2019 ఎన్నికలో మనపార్టీ ఇచ్చిన అన్నీ హామీలను నెరవేర్చి మీ ముందుకు వచ్చాన >>2



### పదేళ్లలో 2వేల నిరర్థక చట్టాలను రద్దు చేశాం: మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 27:** చట్టసభల్లో జరిగిన చర్చలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫాం కిందికి తీసుకొచ్చే లక్ష్యం దిశగా దేశ పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు కృషి చేస్తున్నందుకు సంతోషంగా ఉందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ విధాన్, డిజిటల్ సంసద్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పార్ల >>2

### 40 మంది ఎంపిడిఒల బదలీ

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పలువురు అధికారులను ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆయా శాఖలో బదిలీ పర్వం జరుగుతుంది. ఈ క్రమంలోరాష్ట్రంలో 400 మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులను (ఎంపిడిఒ) ప్రభుత్వం బదిలీ చేసింది. ఎన్నికల సంఘం ఆదేశాలపై ఒకేచోట మూడేళ్లకు పైగా పనిచేస్తున్న వారికి స్థాన చలనం కల్పించింది. 2024 జూన్ 30 నాటికి మూడేళ్లు పూర్తవుతున్న వారిని సైతం బదిలీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ సూర్యకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

**92 మంది పుర కమిషనర్లు బదిలీ**

ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్రంలో 92 మంది పురపాలక కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది.

**ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు కూడా :**

ఎన్నికల నిర్వహణతో సంబంధం కలిగి, సొంత జిల్లాల్లో ఒకే చోట మూడేళ్లకు మించి పనిచేస్తున్న 92మంది ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లను ఆ శాఖ శుక్రవారం బదిలీ చేసింది.

## ప్రధాన రహదారుల విస్తరణ

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రధాన రహదారుల విస్తరణ, నిర్మాణానికి పూర్తి స్థాయి కార్యాచరణ చేపట్టింది. రాష్ట్రంలో రూ.15,592కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులు అందుబాటులోకి వసు ్తన్నాయి. ఇప్పటికే పలు రహదారుల నిర్మాణం పురోగతిలో ఉంది. నిర్దేశిత వ్యవధిలో ఈ ప్రాజెక్టులకు సంబంధిం చిన కార్యాచరణకు తీసుకుని రావాలని, నిధుల విషయంతో కేంద్రంతో సమ న్వయం చేసుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. విజయ వాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన ఏర్పాటు పనులకు చర్యలు చేప ట్టింది. ఆయా పోర్టులు, రైల్వే స్టేషన్లుకు అనుసం ధానంగా రోడ్లను విస్తరిస్తుంది. పలు రహదారులను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయ రహదారులకు లింక్ చేస్తోంది. జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ, కేంద్రంనుంచి అనుమతులు, కార్యాచరణ విషయంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర అధికార యంత్రాంగం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి నేషనల్ హైవే అథారిటీతో ఎపి ప్రభుత్వ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుంటుంది. రా ష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి, మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె- పీలేరు-తిరుపతి, అనంతపురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంత పురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది, ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చింద న్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ, ఎన్‌హెచ్-42కు అనుసం ధానం, పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు. అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు, ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సి వుందన్నారు. ఇందుకు అవసరమైన నిధులు, ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు.

**వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణం**
**రెండు హైవేలను కలుపుతూ కృష్ణపై బ్రిడ్జి**
**రూ. 15,592 కోట్ల విలువైన ప్రాజెక్టులు: సిఎం జగన్**

ఎన్‌హెచ్-67లో భాగంగాకావలి, ఉదయగిరి, సీతారామ పురం మధ్య ఉన్న రెండు వరుసల రహ దారిని అభివృద్ధి చేయాల్సి వుందన్నారు. ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సి వుందన్నారు. ఈ రహదారి వల్ల నెల్లూరు,. వైఎస్సార్ కడప జిల్లా, ప్రకాశం, చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుంద న్నారు. రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు. వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు. దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమవుతుందన్నారు. >>2

## విభజన సమస్యలు అపరిష్కృతం

### జూన్‌తో ముగియనున్న గడువు

### నగదు ఆస్తులపై వీడని పీటముడి

### బడ్జెట్‌తో కేంద్రం బిజీ

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం విభజన హామీలు ఇంకా పెండింగ్‌లోనే ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. పలుమార్లు కేంద్ర హోంశాఖ మధ్యవర్తిత్వంలో జరిగిన సమావేశాలు అసం పూర్తిగా మిగిలిపోవడంతో విభజన సమస్యలు తీరకుండానే ఉండిపోయాయి. వీటికి ఇంకా ఏడాదే గడువు ఉండటంతో ఇరు తెలుగు రాష్ట్రాలకు చిక్కులు తప్పేలా లేవని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తై కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కేంద్రంలో పూర్తి స్థాయి బడ్జెట్, పెండింగ్ అంశాలపై ప్రభుత్వ బిజీ అవనుంది. దీంతో చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు తీరితే చట్ట సవరణ నివార్యమేనని రాజ్యాంగ నిపుణుల భావనగా ఉంది. ఆంధ్రప్రదేవ్ పునర్విభజన చట్టంలోని 9వ షెడ్యూలలోని సంస్థల విభజన, పక్రియ ఇంకా పూర్తికాలేదు. కేవలం 53 సంస్థలకు చెందిన వివాదాలే పరిష్కారానికి నోచు >>2

## బిజెపికి జైకొడుతున్న వైఎస్సార్సీ, టిడిపి

### ఎపి పిసిసి చీఫ్ షర్మిల



శనివారం ఒంగోలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న షర్మిల

**ఒంగోలు, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసమే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిందని, ఇక్కడ టిడిపి, వైఎస్సార్సీలు బిజెపికి అమ్ముడు పోయాయని, కాబట్టే ఎపిలోకి తాను అడుగుపెట్టాల్సి వచ్చిందని ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. శనివారం ఒంగోలులో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ రక్తం ఈ బిడ్డలో >>2

## జగన్ కౌంట్‌డౌన్ షురూ!

### ఉరవకొండలో జరిగిన 'రా కదలిరా' బహిరంగ సభలో చంద్రబాబు

### టిడిపి-జనసేన పొత్తుతోనే జగన్ పతనం ప్రారంభం

### వైఎస్సార్సీ నుండి పోటీ చేయాలంటే అభ్యర్థులకు దడ



శనివారం ఉరవకొండ బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఓడిపోతానని జగన్‌కు తెలిసిపోయిందని అందుకే హ్యాపీగా దిగిపోతానని అంటున్నాడని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న 'రా కదలిరా' కార్యక్రమం శనివారం సాయంత్రం అనంతపురం జిల్లా ఉరవకొండలో స్థానిక ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అధ్యక్షతన జరుగగా భారీ బహిరంగ సభలో ఆయన గంటపాటు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జగన్ మొన్ననే ఓటమిని అంగీకరించాడన్నారు. 2021లో ఎవరూ నా వెంట్రుక కూడా పీకలేదన్న జగన్ 2022లో ప్లీజ్..ఫీజ్ అని అన్నాడని, 2023లో నాకు ఎవరూ లేరు మిమ్మల్నే నమ్ముకున్నానని అన్నాడని, 2024లో ఇప్పుడేమో హ్యాపీగా దిగిపోతానంటున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపి-జనసేన గాలి వీస్తోందన్న చంద్రబాబు జగన్ మీటింగులకు రా కదలిరా మీటింగులకు పోలికే లేదన్నారు. జగన్ విశాఖలో 'సిద్ధం' పేరుతో మీటింగు పెట్టారని ఆయన్ను దించడానికి రాష్ట్ర



శనివారం ఉత్తరాంధ్ర ప్రచార సభకు అసంఖ్యాకంగా హాజరయిన ప్రజానీకం

# కురుక్షేత్ర ఎన్నికల యుద్ధం

>>న్నారు. రుణ మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చి, వారినీ నిలువునా మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు. రైతుభరోసా అంటే గుర్తుకు వచ్చేది మీ జగన్ కాదా ఆయన అన్నారు. ప్రతీ గ్రామంలో సచివాలయంతో ప్రజల వద్దకే సేవలు అందిస్తున్నామన్నాని చెప్పారు. వయస్సు, భవిష్యత్తు ఉండేది మన పార్టీని ఆయన చెప్పారు. ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం, వై ఎపీ నీడ్స్ జగన్ వంటి కార్యక్రమాలే కాకుండా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. గతానికి, ఇప్పటికీ పోల్చి ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రజలే నా స్టార్ క్యాంపెయినర్లు, పేదల భవిష్యత్తు మారాలంటే జగన్ మళ్లీ గెలవాలని చెప్పండిని ఆయన అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మీ పిల్లలు చదవాలంటే, జగన్ గెలవాని చెప్పండిన్నారు. ప్రతీ నెల ఒకటివ తేదిన పెన్షన్ రావాలంటే, జగన్‌కు చెప్పండి అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందాలన్నా, రైతుభరోసా, ఇన్‌ఫుట్ సబ్సిడీ అందాలన్నా మీ జగన్ సిఎం కావాలని చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు మోసపూరిత హామీలు ఇస్తాయి, నాకు అబద్ధాలు చెప్పడం రాదు, మోసపూరిత హామీలు ఇవ్వను, మీ బిడ్డ చెప్పాడంటే చేస్తాడంతే ఆయన చెప్పారు.

డీబీటీ ద్వారా ప్రజలకు 2.54 లక్షల రూపాయలు, నాన్ డిబిటి దా ్వరా 1.68కోట్లు అందజేశామన్నారు. విద్య, ఆరోగ్య, పాలనా రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చామన్నారు. సామాజిక న్యాయాని ్న పాటిస్తూ అన్ని వర్గాలకు పదవులు పంపిణీ చేశామన్నారు. వైఎస్సాఆర్ సీపీ కేవలం ఒక వ ్యక్తికి చెందినది కాదు, ఇదీ జగన్‌పార్టీ కాదు, మీ అందరీ పార్టీ, ప్రతీ నాయకుడు, ప్రతీ కార్యకర్త పార్టీ అన్నారు. జగన్ ప్రజలకు సేవకుడు మాత్రమేనన్నారు. అన్నింటినీ గుర్తుపెట్టుకొని మరోసారి ఆశీర్వ దించాలని ఆయన కోరారు.

ఇదీ ఇలా ఉండగా, భీమిలి వేదిక నుంచి 2024 ఎన్నికల శంఖరావాన్ని పూరించారు. సిద్ధం పేరుతో నిర్వహించిన ఈ మొదటి సభకు ఉత్తరాంధ్రలో 34 నియోజకవర్గాల నుంచి లక్షలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలి

# చట్టాలను రద్దు చేశాం

>>మెంటు, రాష్ట్ర శాసనసభలు ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. 84వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగిస్తూ సభా నిబంధనలను ఉల్లంఘించినా కొన్ని రాజకీయ పార్టీలు తమ సభ్యులను సమర్థించుకుంటున్నాయని, ఇది చట్టసభలకు మంచిదికాదని హెచ్చరించారు. చట్ట సభల ప్రతిష్ట అందులోని సభ్యుల ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందన్నారు. ఒకప్పుడు సభలోని సభ్యులు నిబంధనలను ఉల్లంఘిస్తే సీనియర్లు వారితో మాట్లాడి, ఆ తప్పు పునరావృతం కాకుండా చూసేవారు. కానీ, ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు తప్పు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నాయి. గతంలో సభ్యుడిపై అవినీతి ఆరోపణలు వస్తే ప్రజా జీవితంలో అతడికి సంబంధాలు తెగిపోయేవి. కానీ, ఇప్పుడు దోషులుగా అవినీతి పరులను కీర్తిస్తున్నారు. ఇది కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని అవమానించడమే అని మోడీ అన్నారు. నారీ శక్తి వందన్ అధినియం గురించి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళల ప్రాతినిథ్యం పెంపొందించడానికి చర్చలు ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి శాసన కమిటీలు చాలా కీలకమని, నిర్దేశిత లక్ష్యం కోసం ఇవి ఎంతలా పనిచేస్తే ఆ రాష్ట్రం అంతగా అభివృద్ధి చెందుతుందని మోడీ అన్నారు. తమ ప్రభుత్వం గత పదేళ్లలో 2,000 అనవసర చట్టాలను రద్దు చేసిందని, వాటి తొలగింపు ప్రజలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని వారికి అర్థమయ్యేలా చెప్పాలని చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు మోడీ సూచించారు.

# రామగుండం యూరియా 50 శాతం తెలంగాణకే

## ఇసిఒ అలోక్ సింఘాల్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం రాష్ట్రానికే సరఫరా చేస్తున్నట్లు ఆ సంస్థ సీఈవో అలోక్ సింఘల్ స్పష్టం చేశారు. ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిని సగం యూరియాను స్థానికంగా రాష్ట్ర అవసరాలకు కేటాయిస్తున్నట్లు తెలియచేశారు. కాగా దేశంలోని ఆరు రాష్ట్రాలకు తెలంగాణ యూరియా పంపిణీ జరుగుతోంది. రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలాఖరు వరకూ 5.71 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగింది. ఇందులో తెలంగాణలో 2.22 లక్షల టన్నులను సరఫరా చేసింది.

# అపరిష్కృతం

>>కోగా మిగిలిన వాటి విషయంలో ఏపీ, తెలంగాణల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఆస్తుల విషయంలో భిన్నాభిప్రాయాలు సమస్యను జటిలం చేస్తున్నాయి. 10వ షెడ్యూలులోని అంశాలు ఇంకా సయోధ్యకు రాకపోవడంతో వాటిపై కూడా అయోమయం నెలకొంది.

కాగా వచ్చే ఏడాదిజూన్ 2లోగా ఆస్తులు, అప్పులు, ఇతర పంపకాలు పూర్తి కావాలి. చట్టంలోని సెక్షన్ 81 ప్రకారం ఈ విభజనను పూర్తి చేయాల్సి ఉంది. ఏపీ భవన్‌కు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదు. షెడ్యూల్ 9లోని 91 సంస్థలలో 68 సంస్థలపై ఏకాభిప్రాయం వ్యకనతమైంది. ఈ సంస్థలను ఒకేసారి విభజించాలన్న ఏపీ కోరిక నేపథ్యంలో జాప్యం నెలకొంది. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకొని ఏకాభిప్రాయం వ్యకనతం చేయని పక్షంలో చట్టం ద్వారా అధికారాల మేరకు ఆదేశం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. ఇలాగే గతంలో హోంశాఖ ఉన్నత విద్యామండలి విభజన విషయంలో ఉత్తర్వులు ఇచ్చింది. విభజన చట్టంలో పొందుపర్చని అంశాలపై కూడా పీటముడి వీడటంలేదు. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, సిగరేణి కాలరీస్, అప్మెల్‌ల విభజనతోపాటు ఉమ్మడి సంస్థలలోని వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలకు చెల్లింపులు, నగదు నిల్వల పంపిణీ, విభజన, విదేశీ ఆర్థిక సంస్థల నిధులతో నిర్మించిన ప్రాజెక్టుల రుణాలు, బియ్యం సబ్సిడీలలో భాగంగా తెలంగాణ పౌరసరఫరాలనుంచి ఏపీ పౌరసరఫరాల సంస్థకు నగదు క్రెడిట్ వంటి అంశాలలో సమస్యలు పరిష్కారానికి నోచడంలేదు. అదేవిధంగా పన్ను రాయితీలు, విద్యా సంస్థల ఏర్పాటు, ఇతర ఆర్థికపరమైన అంశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టత కోరుతోంది. లేని పక్షంలో గడువు ముగిస్తే ఎదురయ్యే పరిణామాలపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీతో చర్చలో భాగంగా ప్రస్తావించారు. కానీ గతంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జోనల్ కమిటీ సమావేశంలో ఎటూ తేలకుండానే ముగించిన ఎజెండాతోపాటు, కొత్తగా పలు అంశాలను చేర్చి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కోరుతోంది. అయితే కేంద్రం తాజాగా బడ్జెట్ రూపకల్పన, ఆయోధ్య ఆలయం ప్రారంభోత్సవం, ఆ తర్వాత బడ్జెట్ సమావేశాల బిజీలో ఉంది. దీని తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే పరిణామాలు మెండుగా ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కొంత సమాచారంతో కేంద్ర హోంశాకు నివేదించింది. అయినప్పటికీ ఇప్పట్లో విభజన సమస్యలపై కేంద్రం సమావేశం ఏర్పాటు చేసే పరిస్థఇతులు లేవని సమాచారం. వచ్చే జూన్‌లోగా సమస్యలు తీరని పక్షంలో చట్ట సవరణ అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో ఇరు తెలుగు రాష్ట్రాలు చొరవ చూపితేనే ఆయా సమస్యలు తీరే అవకాశం ఉందని రాజ్యాంగ నిపుణులు సలహా ఇస్తున్నారు.



శనివారం లక్నోలో ఆసియా క్రీడల విజేతలను సత్కరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# వైఎస్సార్సీ, టిడిపి


>> ప్రవహిస్తుందని, రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగాలని విభజన హామీలు నెరవేర్చడానికి తాను అడుగుపెట్టానని అన్నారు. మళ్లీ రైతు రాజ్యాం రావాలన్నా, రైతులకు రుణమాఫీ జరగాలన్నా ఒక కాంగ్రెస్ పార్టీ వలనే సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. అన్ని వైపుల నుండి నాపై దాడి మొదలుపెట్టారని, ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టే పార్టీలో తాను ఎప్పుడు చేరబోనని వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆమె తెలిపారు. ఇప్పుడున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాదని ఆమె పేర్కొన్నారు. నా సొంత వాళ్ల అనుకుని 3200 కిలోమీటర్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేశానని, వైసిపిని నా భుజాల మీద వేసుకుని మనసు పెట్టి పనిచేశానని అన్నారు. వైఎస్సార్సీ కోసం నా రక్తం, నా చెమటను దారపోశానని అన్నారు. ఇప్పుడు అవేమి కానరాక నేను కాంగ్రెస్ పార్టీలో చేరానని వైసీపీ వాళ్ళు నా మీద దాడి చేస్తున్నారని, నా మీద ఎన్ని రకాలు దాడులు చేసినా భయపడనని నేను రాజశేఖర్‌రెడ్డి బిడ్డనని ఆమె పేర్కొన్నారు. మీకు చేతనైంది చేసుకోండి, నేను రెడీ, యుద్దానికైనా మా కార్యకర్తలు రెడీ, నేను పోరాటం చేసి అయిన రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, హోదా తీసుకురావడానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. విశాఖస్టీల్ ఫ్యాక్టరీ కేంద్ర ప్రభుత్వం అమ్మడానికి చూస్తుందని, అందులో ఉద్యోగాలు కూడా ఉండాలని, ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం రావాలని, వైఎస్సార్ బిడ్డ అందుకోసమే ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అడుగుపెట్టిందని ఆమె తెలిపారు. జగన్ యువత కోసం నిమ్జ్ కారిడార్ ఇప్పటి వరకు మొదలైందా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందా, జిల్లాకు ఒక ఎయిర్‌ఫోర్టు అన్నారు.. దానికి ఒక పేరు పెట్టారు.. బోయింగ్ విమానాలు తిప్పుతున్నారా అవి ఏమయ్యాయి, గాలికి పోయాయా అని షర్మిల ఎద్దేవ చేశారు. జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు. వైఎస్సార్ ఉన్నప్పుడు రైతులకు ఎన్నో సబ్సిడీలు ఉన్నాయి, ఇప్పుడు ఉన్నాయా, వైఎస్సార్ పాలనకు, జగనన్న పాలనకు నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. జాబ్ క్యాలెండర్ అన్న జగనన్న మాటలు ఏమయ్యాయి. 30వేల టీచర్ ఉద్యోగాలు ఏమయ్యాయి. ఏపీలో గ్రూపు-1 ఉద్యోగానికి ఎవరు అర్హులు కారా, మాట ఇస్తే మాట తప్పని మడమ తిప్పని నేత వైఎస్సార్ అని ఆమె పేర్కొన్నారు. మద్యపాన నిషేధం అన్న జగనన్న పూర్తి మద్యపాన నిషేధం చేయకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారు అని ప్రశ్నించారు. గంగవరం పోర్టు ప్రభుత్వం చేతుల్లోకి రాకుండా చేశారని, వైఎస్సార్ ఉంటే 30 ఏళ్లకు ప్రభుత్వం చేతుల్లోకి వచ్చిఉండేదని తెలిపారు. గంగవరం పోర్టు అమ్మగా వచ్చిన 600 కోట్లతో మిగతా పోర్టులు అభివృద్ధి చేశామని సిగ్గు లేకుండా సజ్జల చెప్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన ఎలా ఉందో చూస్తున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, వైసీపీ, టీడీపీ పార్టీలు బీజేపీ తొత్తులుగా మారాయని అన్నారు. ఒక ఎంపీ సీటు కూడా బీజేపీకి ఏపీలో రాకపోయినా రాష్ట్రప్రజలను బానిసలుగా చూస్తున్నారని ఆమె విమర్శించారు. బిజెపి మతతత్వ పార్టీ కాబట్టే వైఎస్సార్ బిజెపిని పూర్తి వ్యతిరేకించారని, జగనన్న మాత్రం బిజెపికి తొత్తుగామారారని ఆమెఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంటు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతు రాజ్యాం తీసుకొస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. రైతు రుణమాఫీ జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అని అన్నారు. వైఎస్సార్ పార్టీని, తెలుగుదేశం పార్టీని ఎదుర్కొనడానికి తాను సిద్ధమేనని అన్నారు.

# ప్రధాన రహదారుల విస్తరణ

>> విజయవాడ బెంచి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన ్ల ఫ్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలి పారు. విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగ వలసివుందన్నారు. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుంద న్నారు. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతె నను తొలిదశలో నిర్మించాల్సి వుందన్నారు. వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతా లకు కనెక్టవిటీని ఏర్పాటుచేసి బెంగుళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయ మాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుంద న్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేం ద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు. రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వహయంలో మందకొండిగా సాగింది. 2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందని సిఎం జగన్ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు, పరిపాలన అనుమతులు తదితరంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతిపాదిత పనులు టెండరు స్థాయిని దాటి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు.

రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు, -అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు. తూర్పు గోదావరి, విశాఖ పట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్క దిద్దుతున్నారు. రాష్ట్రంలో నిర్మాణ ప్రతిపాదనలో వున్న జాతీయ రహదారులు, రవాణా వ్యవస్థ పటిష్ట తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేసారు. ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టి పి టి (టోల్-నిర్వాహణ-బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్ళకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు. వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రా ష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

అయిదు ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించి నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈ రహదారుల నిర్మాణం వల్ల పోర్టులకు పారిశ్రామికరంగం ఏర్పడుతుందన్నారు. విశాఖ పట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు, రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, నూతనంగా అనుసంధాన రహదారుల నిర్మాణం తదితరంశాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాష్ట్ర పారిశ్రామికరంగంలో అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలన్నారు, రాష్ట్రంలో రవాణా వ్యవస్థను తీర్చిదిద్దుకోవడం ప్రాధాన్యతంశంగా ప్రభుత్వం గుర్తించింద న్నారు. గత ప్రభుత ్వ హయంలో రా ష్ట్రంలో రహదారుల నిర్మాణం విషయంలో పురోవృద్ధి జరుగలేదన్నారు. రవాణా వ్యవస్థపూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. తమ ప్రభుత్వ హయంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకా రంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుంద న్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి, నిధుల



BINGAM BUIL WHITE SATURDAY

DrawDate on:27/01/24

DAY - BINGAM SERIES Dr No:223

1st Prize Rs.100000/- [illegible]

2nd Prize Rs.7000/- [illegible]

3rd Prize Rs.3500/-

[illegible]

DAY - BUIL SERIES Dr No:223

1st Prize Rs.100000/- [illegible]

2nd Prize Rs.7000/- [illegible]

3rd Prize Rs.3500/-

[illegible]

THANGAM YAIRAM SKILL SATURDAY

DrawDate on:27/01/24

[illegible]

## వారం - వర్జ్యం

తేది : 28-01-2024, ఆదివారం.

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం.

పుష్య మాసం, ఉత్తరాయణం

హేమంత ఋతువు, బహుళపక్షం

[illegible]

## వార్తాఫలం

మేషం : [illegible]

వృషభం : [illegible]

మిథునం : [illegible]

కర్కాటకం : [illegible]

సింహం : [illegible]

కన్య : [illegible]

తుల : [illegible]

వృశ్చికం : [illegible]

ధనుస్సు : [illegible]

మకరం : [illegible]

కుంభం : [illegible]

మీనం : [illegible]

[illegible]

# చారిత్రక సంపదను భవిష్యత్తు తరాలకు అందుబాటులో ఉంచుతాం: మంత్రి రోజా

## బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షో ప్రారంభించిన మంత్రి




బాపు మ్యూజియంలో లేజర్ షోను ప్రారంభిస్తున్న మంత్రి రోజా, బాపు మ్యూజియం

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలకు గత చరిత్రను అత్యంత సాంకేతిక విజ్ఞానంతో వివరించే ప్రయత్నం ఏపీ ప్రభుత్వం ప్రయోగత్మకంగా కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడలు మరియు పురావస్తు ప్రదర్శన శాలల శాఖామాత్యులు శ్రీమతి ఆర్ కె రోజా. అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మ్యూజియంగా బాపూ పురావస్తు ప్రదర్శనశాల. సందర్శకులకు వారసత్వ విజ్ఞానం, చారిత్రకు అంశాలను వివరించడమే లక్ష్యం, పర్యాటకకులను ఆకర్షించేలా అంబేద్కర్ స్మృతివనం, వాపు మ్యూజియం, భవానీ ఐలాండ్, గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి రాష్ట్రంలో ప్రభుత్వం తీర్చిద్దిందన్నారు. దేశంలోనే గొప్ప వారసత్వ నిలయంగా ఆంధ్రప్రదేశ్ విరాజిల్లుతోందని. ఇందుకు విజయవాడలోని బాపు మ్యూజియమే నిదర్శనమే పర్యాటక, సాంస్కృతిక, రోజా అన్నారు. రాష్ట్ర పురవాస్తు ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో శ్రీ పింగళి వెంకయ్య గ్యాలరీ (విక్టోరియా హాల్), బాపు మ్యూజియం నందు లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్ కె రోజా మాట్లాడుతూ చరిత్ర గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే కచ్చితంగా బాపు మ్యూజియా నికి రావాలని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోన్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. అత్యంత ప్రసిద్ధి చెందిన పురావతనమైన బాపు మ్యూజియాన్ని జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఘన చరిత్ర కలిగిన బాపు మ్యూజి యంలో భావితరాలకు చాలా అవసరమైన గొప్ప చరిత్రను టెక్నాలజీ ఉపయోగించి నిక్షిప్తంచేయడం జరిగిందన్నారు. విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహం, బాపు మ్యూజియం, భవా ని ఐలాండ్ వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేశామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ నాని మాట్లాడుతూ చారిత్రక వారసత్వ సందపకు విజయవాడ కేంద్రమన్నారు. బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను ప్రారంభించడం ఆనందంగా ఉందని. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో పార్యటకం మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. అనంతరం బాపుమ్యూజియంలో ప్రాక్, చారిత్రక గ్యాలరీ, బుద్ద జైన్ గ్యాలరీ, హిందూ శిల్పకళా గ్యాలరీ, ఆయుధాలు కవచాలు గ్యాలరీని రోజా పరిశీలించారు. అనంతరం మహాత్మగాంధీ, పింగళి వెంకయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు దేవులపల్లి అమర్, రాష్ట్ర ప్రదర్శనశాల శాఖ కమిషనర్ వాణి మోహన్, డిప్యూటీ డైరెక్టర్లు రామసుబ్బారెడ్డి పి.సురేష్ అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్ వెంకట్రావు శ్రీ కె నరసింహానాయుడు, ఇతర పురావసునత మరియు ప్రదర్శనశాలల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపి ఎన్జీఓ పేరు ఎపి ఎన్జీఓ జీఓగా మార్పు

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త :** ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎన్జీఓ) పేరును ఏపి నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎన్జీఓ జీఓ) గా మారుస్తూ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది. గతేడాదిలో చేసిన తీర్మానం మేరకు అసోసియేషన్ పేరుమార్పునకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేసింది. పేరు మార్పుతో నాన్ గెజిటెడ్ అధికారులే కాకుండా ఇకపై గెజిటెడ్ అధికారులకూ సభ్యత్వం లభించనుంది. విభాగాధిపతులు, దిగువన ఉండే కార్యాలయాల్లోని ఉద్యోగులకూ సభ్యత్వం ఇవ్వొచ్చు.

## ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** లక్కిరెడ్డి బాలిరెడ్డిఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ రెండవ సంవత్సరం చదువుతున్న రోషిని అనే విద్యార్థిని కళాశాల హాస్టల్ గదిలో ఉరి వేసుకొని మరణించింది. కళాశాలకు సెలవును ప్రకటించిన యాజమాన్యం. చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన విద్యార్థిని కళాశాల వద్దకు చేరుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థిని మృతిదేహాన్ని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలిస్తుండగా అడ్డుకున్న విద్యార్థిని బంధువులు ఏం జరిగిందో చెప్పాలంటూ కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించిన బంధువులు ఆత్మహత్య చేసుకుంటే వార్డెన్ పర్యవేక్షణ ఏది అంటూ ప్రశ్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన దిగారు.విద్యార్థిని ఆత్మహత్య బాధ్యత వహించాలని ఆందోళనకు దిగారు,వారు ఆందోళన కొనసాగుతున్న సందర్భంలో యాజమాన్యం, పోలీసులు వారి నచ్చచెప్పె ప్రయత్నం చేసారు.ఘటనపై పోలీసు కేసు నమోదైంది.

## 31 నుంచి ఫిబ్రవరి 6 వరకు బిఇడి కౌన్సెలింగ్

**విజయవాడ,జనవరి27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఈనెల31 నుంచి ఫిబ్రవరి 6వరకు బీఈడీ కౌన్సెలింగ్‌ను చేపడుతుంది.ఈ విషయాన్ని ఉన్నత విద్యామండలి కన్వీనర్ రామ్మోహనరావు తెలిపారు. గత ఏడాది జూలై 14న బీఈడీ ప్రవేశాలకు నిర్వహించే ఎడ్‌సెట్ ఫలితాలను విడుదల చేసారు. న్యాయ,సాంకేతిక సమస్యల కారణంగా కౌన్సిలింగ్ జరుగలేదు.ఈ క్రమంలో ఆరు నెలలు గడిచినా కౌన్సిలింగ్ నిర్వహించని దశలో కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. రాష్ట్ర వ్యాప్తంగా 411బీఈడీ కళాశాలలు ఉండగా, వీటిలో 34 వేలకుపైగా సీట్లున్నాయి.

## మెగా డీఎస్సీకోసం యువకుల ధర్నా

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నా మెగా డీఎస్సీ ఎక్కడా? అంటూ విజయవాడలో నిరుద్యోగుల దీక్షను చేపట్టారు మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలంటూ విజయవడ ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగుల దీక్ష చేపట్టారు.వారు తొలుత రాఘవయ్య పార్కు నుంచి నిరసన ర్యాలీ చేసారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు, స్థానిక అలంకార్ టాకీస్ సమీపంలో ధర్నా చౌక్‌కు చేరుకు న్నారు. ఆ చౌక్ వద్ద నిరుద్యోగులు దీక్ష చేపట్టారు. డీవైఎస్ఐ ఆధ్వర్యంలో 36 గంటల నిరసన దీక్షకు పిలుపునిచ్చారు. 10 లక్షల మంది డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లలో నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంపై మండిపడ్డారు. జగనన్నా మెగా డీఎస్సీ ఎక్కడ? అంటూ ప్రశ్నించారు.

మంత్రి బొత్స సత్యనారాయణ మాటలు ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని ధ్వజమెత్తారు.



రంపచోడవరం ఐటిడిఏ ముందు దీక్షలు చేస్తున్న వెలుగు ఉద్యోగులు

## వైయస్ఆర్ క్రాంతి పథ ఉద్యోగులు నిరవధిక సమ్మె : ఐటిడిఏ ముందు దీక్షలు

**రంపచోడవరం- రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ముందు వైయస్ఆర్ క్రాంతి పథం (వెలుగు) ఉద్యోగులు చేపట్టిన దీక్షలు శనివారంకురెండో రోజు చేరింది, సెర్ప్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కారుణ్య నియామకాలను అమలు చేయాలంటూ పలు డిమాండ్లతో నిరవదిక సమ్మెను చేపట్టారు. ముందుగా ఐటిడిఏ ప్రాజెక్ట అధికారి సూరజ్ గనోరేకు వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుతం సర్వే, ఆసరా కార్యక్రమాలు ఎక్కడికక్కడేనిలిచి పోయాయి, ఈకార్యక్రమంలో వెలుగు ఏపిడి శ్రీనివాసరావు, హెచ్ఆర్ ఏపియం అపర్ణ, ఏపియంలు దుర్గాప్రసాద్, ఆదినారాయణ, అప్పారావు, సూరయ్యమ్మ, శ్యాంబాబు, లక్ష్మిసుధాకర్, జేమ్స్, ఏడు మండలాలకు చెందిన సిసిలు పాల్గొన్నారు.

## లక్ష 30ఎకరాల పైచిలుకు భూ దోపిడీకి సిద్ధమైన జగన్

### ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి ధ్వజం



**నెల్లూరు, జనవరి, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాలపై చిలుకు భూదోపిడీకి జగనమోహన్‌రెడ్డి సిద్ధమయ్యాడని మాజీమంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపాడు. శనివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో రా కదలి రా బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఇసుక, సిలికా, మైనింగ్ క్వాడ్జలను ఎక్కడా కనిపించకుండా తంలించేశాడని ఆనం ఆరోపించాడు. మరోపైపు చీప్ లిక్కర్ ప్రజల ప్రాణాలు తీస్తూ, సొంత బ్రాండ్లు అమ్ముకుంటూ కోట్లకు కోట్లు దోచేస్తున్నారని, అంత దోచినా ధనదాహం తీరక వైసీపీ నాయకులు, ప్రధానంగా జగన్ ఇప్పుడు భూదోపిడికీ శ్రీకారం చుట్టాడన్నాడు. 13 జిల్లాల్లో ఒకొక్క జిల్లా నుండి కనీసం 10వేల ఎకరాల ప్రభుత్వభూమిని రీసర్వేలో గుర్తించి,ల్యాండ్ పుల్లింగ్‌లో ఉంచాలని, ఆతరువాత ఆ భూమిని తాము ఇచ్చిన పేర్లపై పూర్తిహక్కులు కల్పిస్తూ బదలాయింపు పత్రాలు అందచేయాలని సీసీఎల్ఏను జగన్ ఆదేశించగా అందుకు భయపడి కొంత మంది, ఇంతపెద్ద దోపిడీని అడ్డుకోవాలని మరి కొంతమంది ఐఏఎస్‌లు, సీనియర్ అధికారులు ఆస్థానాల్లో ఉన్న అధికారులు ఆ పని తాము చేయలేమంటూ కొద్దిరోజులు సెలవుపై వెళ్ళగా, వారు తిరిగివచ్చేలోపే వారిని బదిలేచేశాడని ఆరోపించాడు. ఆయా స్థానాల్లో తనకు కొమ్ము కాచే అవినీతి అధికారులను నియమించుకుని భూదోపిడికి సిద్ధమయ్యాడన్నారు. మరికొద్ది రోజుల్లో ఈ దోపిడీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు తనవద్ద పక్కా సమాచారం ఉందన్నాడు. జగన్‌కు వంతుపాడుతున్న ఐఏఎస్ అధికారులు ఇప్పటికే రీసర్వేపేరుతో సేకరించిన భూములను తమవద్ద ఉంచుకున్నారని ఆయన వెల్లడించాడు. ఎన్నికల కమిషన్ త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసే నాలుగురోజుల ముందు జగన్ బినామీలపై పూర్తిహక్కులు కల్పించ నున్నారని రామనారాయణరెడ్డి వివరించాడు. దీనిపై మీడియా తాహాశీల్దార్లపై నిఘా ఉంచాలన్నారు. మీడియా తమవంతు సమాచారాన్ని సేకరించి, ఈ భూభాగోతాన్ని బట్టబయలు చేయకపోతే లక్ష 30వేల ఎకరాలు జగన్ దేగలా తన్నుకుపోతాడని ఆయన అన్నారు.

## ప్రధాని మోడీ పురోహితుడి వేషంలో రాజకీయ జిమ్మిక్కులు


### దేశప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు, దుగ్గరాజుపట్నం దు:ఖరాజుపట్నమైంది: మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్




**తిరుపతిటౌన్,జనవరి 27ప్రభాతవార్త:** దేశప్రధాని నరేంద్రమోదీ మొదటిసారి పురోహితుడిగా మారాడని, ఇది రాజకీయజిమ్మిక్కుఅని మాజీకేంద్ర మంత్రి, మాజీఎంపి డాక్టర్ చింతామోహన్ విరుచుకుపడ్డారు. దుగ్గరాజుపట్నం నేడు దుఃఖ రాజుపట్నంగా మార్చేశారని విమర్శించారు. దానిని అడ్డుకున్నది చంద్రబాబునాయుడు అని గతాన్ని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలకులు జిఎస్‌టితో ప్రజల్ని దోచుకుతింటున్నారని, దేశ ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఈ సారి ఆంధ్రతో పాటు కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని చింతామోహన్ పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆదివారం తిరుపతిలో జరిగే కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్‌వైఎస్ షర్మిల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కోడికత్తి శీను అమాయకుడని, అలాంటి వ్యక్తిని జగన్ కోడికత్తి పథకంలో ఐదేళ్ళయినా నరకం చూపిస్తున్నారని మండిపడ్డారు. కోడికత్తి శీనును వెంటనే విడుదల చేయించేలా జగన్ చూడాలని, అలాగే దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య మమేకమై, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తిరుగుతున్నామని ,కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలని ఎందరో నేతలు తిరుగు తున్నారని, ఇది కాంగ్రెస్‌కు పెద్దవిజయమన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లిగోపీ, పూతలపట్టుప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శనీశ్వరునికి విశేష అభిషేకాలు



**శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాత వార్త:** శ్రీకా ళహ స్తీశ్వ రాలయంలో వెలసిన శనీశ్వర స్వామికి శనివా రం ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు అలం కారాలు నిర్వహించారు. .శ్రీకాళహస్తీశ్వ రాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆలయానికి భక్తుల కళ వచ్చింది.ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు .శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీతో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళ హస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు.

# 'మండలి' నాపై అన్యాయంగా ప్రవర్తిస్తోంది

## సమయం ఇవ్వకుండా, వివరణ కోరకుండా చర్యలకు ఉపక్రమించడం అన్యాయం : మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి శాసన మండలి నుంచి నాకు ఈనెల 8న నోటీసులు అందాయని, వాటిలో మీరు పారీన టమారినట్టు మీ ప్రవర్తన వల్ల తెలిసిందని, వారంరోజుల్లో వివరణ ఇవ్వాలని కోరారని, అందుకు నాలుగువారాల వ్యవధి కావాలని తాను కోరితే, వారం వ్యవధి మాత్రమే ఇచ్చారని ఎమ్మెల్సీ రామచంద్రయ్య పేర్కొన్నారు. శనివారం ఇక్కడి తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. మండలి నుంచి నాకు నోటీసులు అందినపుడు నా భార్య ఆరోగ్యం కూడా బాగోలేదన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా కచ్చితంగా నాలుగువారాల వ్యవధి కావాలని కోరానని తెలిపారు. ఈనెల 24న నా విజ్ఞప్తిని తెలియజేయగానే 25 ఉదయానికి నాకు సమాధానం వచ్చిందన్నారు. నా విషయంలో శాసన మండలి యంత్రాంగం ఎంత త్వరగా స్పందించారో చూడండి అని రామచంద్రయ్య పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాపై అమానవీయంగా, అన్యాయంగా , ఆవేశంతో చర్యలకు ఉపక్రమించటం సరైన విధానం కాదన్నారు.. వైకాపాకు రాజీనామా చేయటం నిజమేనని, పార్టీలోని అప్రజాస్వామిక విధానాలను, నియంతృత్వ పోకడలను నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్టు చెప్పానని అన్నారు. మండలి సభ్యుడిగా ఆ సభలో పలు కీలక ఘట్టాల్లో ప్రధాన భూమిక పోషించానని అన్నారు. నా వివరణ అడగకుండా చర్యలు తీసుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఏమొచ్చిందన్నారు.. నన్ను భయపెట్టే ప్రయత్నం చేయటం ఎవరివల్లా కాదన్నారు.. నియంతృత్వంగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న సిఎంకు ప్రజలే తగిన సమాధానం చెబుతున్నారని అన్నారు.

**వైకాపాకు విధేయుడిగా ఉండాలా? రాజ్యాంగానికి బద్ధుడినై ప్రవర్తించాలా?:** మండలి చైర్మన్ నా పనితీరుని ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయన్నారు.. పెద్దల సభలో ఉన్నంత కాలం నిష్పక్షపాతంగా నిజాయితీగా పనిచేశానని రామచంద్రయ్య పేర్కొన్నారు. తాను వైకాపాకు విధేయుడినై ఉండాలా? రాజ్యాంగానికి బద్ధుడినై వ్యవహరించాలా? అనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలన్నారు. అరాచక పరిపాలన చేస్తున్న పార్టీలో కొనసాగటం ఎవరికైనా ఇష్టం



ఉంటుందా? భజన బృందానికి తప్పు..అని అన్నారు. ప్రజాభిప్రాయానికి విలువ ఇవ్వని చోట మనుగడ సాగించలేమన్నారు. గత ప్రభుత్వం రాజధాని అంశంలో తీసుకున్న నిర్ణయాన్ని తిరస్కరించినందుకు, న్యాయస్థానాల ఆదేశాలు ఖాతరు చేయనందుకు ముందు సిఎం పదవికి జగన్‌రెడ్డి రాజీనామా చేయాలన్నారు.

# తిరుమల సమాచారం



## ఫిబ్రవరి 16న 'మినీ బ్రహ్మోత్సవమ్'

### రథసప్తమిన ఏడువాహనాలపై మలయప్ప


**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఫిబ్రవరి 16వతేదీ రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘ మాసంలో సప్తమితిధి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభవాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వ రస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలువాహనాలపై విహరిస్తారు.ఫిబ్రవరి 16వతేదీ శుక్రవారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేష వాహనం, చిన్నశేషవాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాల వాహనం, అశ్వవాహనం, చంద్రప్రభవాహనంతో ముగుస్తాయి. ఫిబ్రవరి 16వతేదీ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథస ప్తమి వేడుకలను వైభవంగా జరిపించేందుకు తిరు మల తిరుపతి దేవస్థానం సిద్దమవుతోంది. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమవుతున్నారు.





## అందరికీ శుభాలు కలగాలి: తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, శుభాలు కలగాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులుతెలిపారు. శనివారం ఉదయం కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లలిత, సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థలూథ్రా, తమిళనటుడు అరుల్నితి, విశాఖ ఎంఎల్‌సి వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్ కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### తెలంగాణ ఎమ్మెల్యే ఇంద్ర కిరణ్‌రెడ్డి

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ మంచి జరగాలని కోరుతూ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలంగాణా మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంద్రకిరణ్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు అమలుచేసిందని, ప్రజలు కూడా లబ్ధిపొందారన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఎస్వీబిసి ట్రస్టుకు విరాళం

**తిరుమల,జనవరి 27 ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్టులలో ఎస్వీబిసి ట్రస్టుకు దాత విరాళమిచ్చారు. శనివారం అమెరికాకు చెందిన ప్రవాసభారతీయుడు చంద్రశేఖర్ 10లక్షలు రూపాయలు చెక్కును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.


## MUNICIPAL CORPORATION: TIRUPATI

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the Work | No of Works | ECV Amount in Rupees in Crores |
|---|---|---|---|
| IFB No: Recall & 507 to 525 /GEN/23-24/To, Date: 01-2024 | Replacement of 1200mm dia damaged out fall from Industrial Estate to Sewerage Treatment Plant, Street Scaping, Supply and Fixing of 170 HP Submersible Pump Sets and Starters, Development of 100ft Road, Greenary Providing Cement Concrete Ramp and Construction of Compound wall, Laying of UDS and CC Road, Providing thermo plastic painting & Special repairs to flash mixer ad Alum tank agitator motors | 30 Works | 1007.04 |
| Total | | 30 Works | 1007.04 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market place: https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Municipal Corporation, Tirupati

# వన్యప్రాణులకు రక్షణ కరవు

తిరుమలరావు

అడవులలో ఉన్న వన్యమృగాలకు రక్షణ, ఆహారం కరవైంది. అభివృద్ధి పేరుతో అడవులు అంతమవుతున్నాయి. ఈ పరిస్థితులు వన్యమృగాల పాలిట శాపంగా మారుతున్నాయి. పర్యావరణ మార్పులతో పాటు అడవులలో తిరుగాడాల్సిన జీవాలు జనాల్లోకి వస్తూ మృత్యువాత పడుతున్నాయి. మరోవైపు జనాలను సైతం భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఆహారం కోసం అరణ్యాలను వదిలి జనావాసాల్లోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు ప్రాణాలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. జనావాసాల్లోకి వచ్చిన వన్యమృగాలు ప్రాణలకు రక్షణ లేకుండా పోయింది. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన సంఘటనే ఉదాహరణ. ఆహారం కోసం అడవిలోకి వచ్చిన పశువులను తినడంతో, అక్కడి పశువుల యజమానులు పులులను చంపాల్సిన పరిస్థితినెలకొంది. రెండుపులలు మృత్యువాత పడ్డాయి. మరో పులి ఇంకా జాడదొరకలేదు. అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం అంటూ వేస్తున్న వికృత చేష్టలు జంతు, జీవరాశులకు నష్టం చేకూరుస్తున్నాయి. ప్రకృతి విధ్వంసం కావడంతో, అడవుల్లో ఉండాల్సిన జీవరాశులు జనావాసాల మధ్య తిరుగుతున్నాయి. జనావాసాల్లోకి వన్యమృగాలు రావడంతో మానవ మరణాలు, వాటి మరణాలు కూడా సంభవిస్తున్నాయి. గత కొంత కాలం క్రితం తిరుమల సంఘటనతో పాటు, ఇటీవల జరిగిన ఆసిఫాబాద్ ఘటనలు చూస్తే అర్ధంఅవుతుంది. ఇటీవల కాలంలో జరుగుతున్న ఎన్నో మానవమరణాలకు కారణం అవుతున్నాయి. గత కొద్దిరోజుల క్రితం తిరుమలలో జరిగిన సంఘటన సమయంలో అధికారుల హాల్‌చల్ అంతా ఇంతాకాదు. తిరుమలకు కాలినడకన వెళ్తున్న చిన్నారిని చిరుత లాక్కెళ్లింది. తిరుమలతో పాటు కరీంనగర్ జిల్లాలో ఓ ఎలుగుబంటి హల్ చేసిన ఘటన, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద నిర్మాణాలు చేపట్టడంతో తరుచుగా మొసళ్లు బయటకురావడం ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లాలో పులులు మరణించాయి. పులులు దాడులు చేస్తున్నాయని, పశువులను చంపేస్తున్నాయన్న కోపంతో కొందరు కాపరులు పులులను హతమార్చాలని నిర్ణయించుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అటవీశాఖ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. కొమరంభీం జిల్లాలోని దరిగాం అటవీ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురిని అదుపులో తీసుకుని అటవీశాఖ అధికారులు విచారిస్తేపులిని మట్టు బెట్టేందుకు విష ప్రయోగం చేసినట్లు వారు అంగీకరించారు. పులి దాడిలో మృతి చెందిన పశువుపై గడ్డి మందును చల్లారని, వేటాడిన పశువును తినేందుకు పులి వస్తుందని వారు అక్కడే



కాపుకాసి ఉన్నట్లు తెలిసింది. ఈ పశువును తినడానికి మూడు పులులు వచ్చాయి. వీటిలో రెండు పులులు మృతి చెందగా మూడవ పులి పరిస్థితి ఏమిటన్న అంశంపై దృష్టి సారించారు. సాధారణంగా పులి విషాహారం తిన్నవెంటనే ఎక్కువ మొత్తంలో నీరు తాగేందుకు ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో సమీపంలోని జలవనరులు ఎక్కడఉన్నాయో అక్కడికి వడివడిగా చేరుకుంటుంది. దీనితో పులులు మృతి చెందిన ప్రదేశానికి నాలుగైదు కిలో మీటర్ల దూరంలో ఉన్న జలవనరుల వద్ద గాలింపు చర్యలు చేపట్టారు. అటవీశాఖ, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ అధికారులు, పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. 72 బృందాల్లో 380 మందికి పైగా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. దరిగాం, షెర్కపల్లి తదితర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు ఇక్కడిఅడవుల్లో పశువులను మేపుతుంటారు. 2015 నుంచి పులుల కదలికలు గణనీయంగా పెరిగాయి. దరిగాం, షెర్కపల్లి ప్రాంతం కాగజ్‌నగర్, ఆసీఫాబాద్ అటవీ డివిజన్‌లకు సరిహద్దుగా ఉంది. మహారాష్ట్రతో పాటు ఛత్తీస్‌గడ్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పులులు ఇక్కడికి వచ్చి ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. 2015 నుంచి ఇప్పటి వరకు సుమారు 35 పులిపిల్లలు జన్మించినట్లు అటవీ శాఖ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఇక్కడ నుంచి తాడోబా, ఇంద్రావతి అభయారణ్యాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. బెజ్జూరు, పెంచికల్ పేట్, కాగజ్‌నగర్, సిర్పూర్ తదితర మండలాల్లోని అటవీ ప్రాంతంలో సహజసిద్ధంగా ఏర్పడిన జలవనరులు ఉన్నాయి. అదేవిధంగా గుహలు కూడా ఉన్నాయి. ఇక్కడ అనేక జంతువులు జీవనం సాగిస్తున్నాయి. ప్రధానంగా వన్యమృగాలకు అటవీ ప్రాంతం అనుకూలంగా ఉంటే బయటకు వచ్చేందుకు ఏమాత్రం ఆసక్తి చూపించవు. అలా బయటకు వస్తున్నాయంటే ఆహారం దొరకకనే బయటకు వస్తున్నాయన్నది స్పష్టంగా తెలుస్తోంది. పులులకు ఆహారమైన జింకలు, అడవి పందులు ఇటీవల కాలంలో తగ్గిపోయాయి. దీంతో ఆహారం కోసం జనావాసాల్లోకి వస్తున్నాయి. ఒక్క పులులే కాదు కోతుల సంఖ్యకూడా జనవాసాల మధ్య విపరీతంగా పెరిగిపోతున్నాయి. కోతలుకు కావాల్సిన పండ్లతోటలు ఇటీవల కాలంలో కనిపించకుండాపోయాయి. ఇక వీటితో పాటు శ్రీకాకుళంతో పాటు పలు జిల్లాల్లో ఏనుగుల దాడులు కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాఒక్కొక్క ప్రాంతాలలో ఒక్కో వన్యమృగాల జనావాసాల మధ్యకు వస్తున్నాయి. అడవుల సంఖ్య తగ్గుతుండడంతో వన్యమృగాలు జన జీవనంలోకి వస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 1950 నాటికి భూభాగంలో 14శాతం భూమి అరణ్యాలతో నిండి ఉండేది. అడవిలో దొరికే విలువైన కలప,ప్రకృతి సిద్ధమైన గనుల తవ్వకాలకు చేపట్టిన మైనింగ్ కార్యక్రమాలు, పారిశ్రామీకరణకు అటవీ ప్రాంతాలను ఎంచుకోవడంద్వారా ప్రస్తుతం అటవీ ప్రాంతం 14శాతం నుంచి ఆరుశాతానికి పడిపోయింది. వన్యప్రాణులు సహజసిద్ధంగా ఏర్పరుచుకున్న ఆవాసాలు కూడా ధ్వంసం అయ్యాయి. దీంతోవన్యప్రాణులుజనావాసాల మీదకువచ్చి దాడి చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందించే వివరాల ప్రకారం దేశంలోన ప్రతి సంవత్సరం ఏనుగులు దాడుల వల్ల 1500మంది మృత్యువాత పడుతుండగా, పులుల దాడులవల్ల 100మంది మరణిస్తున్నారు. వేలాదిపశువులు, పంటల ధ్వంసం కారణంగా రైతులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. శాస్త్రీయమైన విధానాలతో ఏనుగులు, పులులు వంటి జంతువుల జనారణ్యంలోకి రాకుండా చర్యలు చేపట్టడంలో మన ప్రభుత్వం యాంత్రాంగాలు విఫలం అయ్యాయి. పంటలు, ఆస్తులు నష్టపోయిన వారిని ఎలాఆదుకోవాలి అనేఅంశాలపైకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించలేదు. అడవులలో ఉన్న వన్యమృగాలు బయటకు రావడానికి మనంచేస్తున్న తప్పిదాలే ఇందుకు ప్రధానకారణం. అభవృద్ధి అంటూ చేస్తున్న కార్యక్రమాలు, మైనింగ్ పేరుతోచేస్తున్న దోపిడీలు ప్రధాన కారణాలు. అభివృద్ధి పేరుతో మనం అడవుల విస్తీర్ణంతగిపోతుంది. అడవుల ఆక్రమణలు సైతం పెరిగిపోతున్నాయి. ప్రాజెక్టుల పేరు తో ప్రభుత్వమే అడవులను ధ్వంసంచేస్తుంది. ప్రత్యామ్యాయంగా చెట్లను నాటుతున్నామంటూ, కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామంటూ ప్రకటనలు చేస్తుంది. అయితే ప్రకృతిసిద్ధంగా ఉన్నఅడవులకు, ప్రభుత్వం అడవుల నిర్మాణాలకు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. క్రూరమైన మృగాలకు సహజసిద్ధమైన అడవుల్లోమాత్రమే భద్రతఉంటుంది. అలాకాకుండా నిర్మితమైన అడువులతో అవి ఉండేందుకు ఆసక్తి చూపించవు. అడవులలో రహదారి మార్గాలు ఏర్పాటుచేసి అడవులను వాణిజ్య, ఆదాయమార్గాలుగా ఉపయోగించుకుంటున్నారు. దీంతో అడువులలో మానవ సంచారం పెరిగిపోతుంది. అక్కడ ఉండాల్సిన జీవాలు బయటకు వస్తున్నాయి. ●

గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో అడవులలో చెట్ల నరికివేత కూడా విపరీతంగా పెరిగింది. అటవీచట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలం కావడంతో ఎన్నో సమస్యలు వస్తున్నాయి. అటవీ ప్రాంతాలు, పులులు ఉన్న ప్రాంతాలలో వాటికి రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంతోపాటు పులులు ఉన్న ప్రాంతాలలో కలుపుమొక్కలను తొలగించడం ద్వారా పొడవైనగడ్డిని వేగవంతంగా పెరిగేలా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇది మంచి మేతగా తయారవ్వడంతో పాటు పులులకు ఆశ్రయాన్ని అందించడంలో సహాయపడుతుందని, ఈ విధంగా చేయాలని కార్యాచరణను అటవీశాఖ అధికారులు చేశారు. ఇప్పుడు అదిమరిచిపోయారు. చిన్న చిన్న మొక్కల నివారణలో భాగంగా ఏపుగా పెరిగిన వాటిని కాల్చివేస్తున్నారు. ఈ సమయంలో అడవుల్లో మంటలు వస్తున్నాయి. అంతేకాకుండా క్రూరమృగాలకు ఆహారమైన జంతువుల సంఖ్యకూడా అడవులలో తగ్గిపోతుంది. క్రూరమృగాలకు ఆహారమైన జంతువులను మానవులు వేటాడుతున్నారు. దీంతో అక్కడ ఆహారం దొరకపోవడంతో క్రూరమృగాలు జనాల మధ్యకు రావాల్సినపరిస్థితి నెలకొంది. సాసర్ పిట్స్ వంటి నీటివనరుల కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇవి సరిహద్దు గ్రామాలలో మానవ నివాసాలు ఉన్న ప్రాంతాలలో పులులు నిరోధించేందుకు సహాయపడతాయి. కానీ ఇవి ఎక్కువ లేకపోవడంతో గ్రామాల మీదకు వస్తున్నాయి. అటవీశాఖ అధికారులు క్రూరమృగాలు సంచరించే ప్రాంతాలపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం ద్వారా మనుషులపై దాడులు నివారించడంతో, వాటికి అవసరమైన ఆహారపదార్థాలను అడువుల్లో అందుబాటు ఉంచాల్సిన బాధ్యత అటవీశాఖపైఉంది. అడవులలో జంతు అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన శిక్షలతో పాటు అడవులలో పర్యటనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉత్తరప్రదేశ్

# అయోధ్య.. ఆ తర్వాత!

ఎ.వి.వి ప్రసాద్

అయోధ్య, ఎవరు అవునన్నా, ఎంతమంది కాదన్నా వర్తమానభారత్ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టమే, సాకారమైన ఒక చారిత్రక స్వప్పనమే. 1992 డిసెంబర్-6ను చరిత్ర నుంచి ఎలా తీసివేయలేమో, 2024 జనవరి 22ను కూడా అలాగే విస్మరించలేం. ఒక విధ్వంసానికి ఆ తేదీ సాక్షిగా నిలిస్తే, ఒక అసాధారణ నిర్మాణానికి ఈతేదీ అద్దంపడుతూ కనిపిస్తుంది. ఆ రెండు తేదీల నడుమ ఎంతో న్యాయపోరాటం నడిచింది. మతవాదానికి, లౌకిక విధానానికి మధ్య ఎంతో సంఘర్షణ తలెత్తింది. ఔననే వారున్నప్పుడు వారిపక్కనే కాదనేవారు కూడా ఉంటారు గనుక న్యాయవ్యవస్థ కూడా ఒక దశలో తీవ్ర సందిగ్ధానికి గురైంది. చివరికి గత సోమవారం (22, జనవరి) భవ్యమందిరంలో దివ్వరాముని విగ్రహం కొలువుదీరింది. ప్రధాని మోడీ అడుగడుగునా తానే నిలబడి నిర్వహించినట్లుగా ప్రాణప్రతిష్ట కార్యక్రమం యావత్తు కనిపించింది. ఇంత అట్టహాసంగా, ఇటీవలి కాలంలో నిర్వహించిన ధార్మిక కార్యక్రమం బహుశా ఇదేనేమో! దేశ విదేశాల నుంచి 'వివిఐపి' అతిథులే దాదాపు 7,200 మంది వచ్చినట్లు అంచనా. ఇక విఐపిలు, సాధారణ భక్తులు, సాధుసంతులు, రాజకీయ నేతలు, ఆధ్యాత్మిక వేత్తలు, వివిధ రంగాలకు చెందిన వారు పిలిస్తే వచ్చినవారు, పిలవకపోయినా వచ్చినవారు అసంఖ్యాకం. లక్షలోపు జనాభా కలిగిన చిన్న పట్టణమైన అయోధ్య బాలరాముని ప్రతిష్ఠాపన సందర్భంగా కొన్ని లక్షల మంది రాకతో తీవ్రమైన ఒత్తిడిని చవిచూసింది. వారిని కంట్రోల్ చేయడం పోలీసు విభాగం అదుపు తప్పింది. ప్రవాహంలా వస్తున్న ప్రజలను అదుపు చేయలేక ఒక దశలో పట్టణ సరిహద్దులను పాక్షికంగానైనా మూసివేయవలసి వచ్చింది. ఏ నోటవిన్నా, 'జైశ్రీరామ్' నినాదమే. ఆ ప్రభంజనంలో ఇతర నాయకుల స్వరాలన్ని మూగబోయాయి. అయోధ్య ఘట్టాన్ని వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు, నాయకులు, సంస్థలు చాలా ఉన్నా, ఎవరూ దానిని అడ్డుకొనే ప్రయత్నం మాత్రం చేయలేదు. అంటే పరోక్షంగా వారు సైతం సహకరించినట్లే భావించాలి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది ముందు అయోధ్యఘట్టం ఆవిష్కృతం కావడం, ప్రధాని మోడీ, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాత్రమే ఈ ఘట్టంలో కేంద్రీకృతమవడంతో ఎన్నికలపై దీని ప్రభావం ఎంత ఉంటుందనే విశ్లేషణలు జరుగుతున్నాయి. ప్రధాని, యుపి గవర్నర్, ముఖ్యమంత్రి మినహా అధికార హోదాల్లో ప్రధాన కార్యక్రమంలో కనిపించినవారు ఎక్కువలేరనే చెప్పాలి. అంటే కార్యక్రమానికి రాజకీయ రంగును ఎవరూ అద్దకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నారనే అనిపిస్తుంది. కొందరు రాజకీయ నాయకులను ఆహ్వానించినా వారికి అల్లంత దూరంలోనే ఆసనాలు వేశారు గాని ప్రతిష్ఠాపన వేడుక అంతర్భాగంలోకి గాని, అనంతరం ప్రధాని ప్రసంగించిన వేదికపైగాని వారికి స్థానం లభించకపోవడాన్ని బట్టిచూస్తే ఇది పూర్తి ధార్మిక కార్యక్రమంగా మాత్రమే వారు దీనిని నిర్వహించారనే విషయం స్పష్టమవుతుంది.



ప్రధాని మోడీ

గతంలో కాంగ్రెస్ హయాంలోనే విధ్వంస ఘట్టం జరిగింది గనుక ఇప్పుడు దానిని ఎన్నికలకు ఉపయోగించుకుందామనుకొని ఆ పార్టీ అగ్రనేతలైన సోనియా, రాహుల్, ఖర్గేలలో ఎవరైనా వచ్చిఉంటే వారికి కూడా మిగిలిన అం దరి మాదిరిగానే అల్లంత దూరంలోనే ఆసనాలు లభించి ఉండేవి. వారు గాని, 'ఇండియా' కూటమి లోని ఇతర నేతలుగాని ఎవరూ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి రాకపోవడంతో 'రాజకీయ రంగు'కు చాలా దూరంగా మొత్తం కార్యక్రమమంతా జరిగిందని కూడాచెప్పవచ్చు. ఇలా రాజకీయాలకు చాలాదూరంగా అయోధ్య కార్యక్రమం మొత్తం జరగడంతో తర్వాత జరిగే కార్యక్రమాలపై దీని ప్రభావం ఎక్కువగానే పడుతుందనిపిస్తుంది. సంఘ్‌పరివార్ 38 సంవత్సరాల పాటు జరిపిన పోరాటమేగాక, అసాధారణ రీతిలో ఆలయాన్ని పునర్నిర్మించి, బాలరాముని పునఃప్రతిష్ఠించడంలో కూడా ప్రదర్శించిన శక్తియుక్తులన్నీ ఈ ఘట్టంలో కనిపించాయని చెప్పవచ్చు. రామజన్మభూమి వివాదం 1988లో చాలా స్వల్పస్థాయిలో ఉన్నప్పుడు తొలుత బిజెపి మద్దతివ్వగా, తర్వాత కాంగ్రెస్ కూడా వంతపాడింది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ రెండు పార్టీలు ఉద్యమానికి మద్దతిచ్చాయి. ధార్మిక సంస్థలు నడుంకట్టి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లినా బిజెపి, కాంగ్రెస్‌లు యధాశక్తి సహకరించడంతో గత నాలుగు దశాబ్దాలలో అనేకానేక పరిణామాలు సంభవించాయి. అయితే మందిర ప్రారంభం, విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగే సమయానికి కాంగ్రెస్‌సహ ఏ రాజకీయ పార్టీ ఆ ఛాయలకు కూడా రాకపోవడం, బిజెపియే అంతా తానై కనిపించడంతో ఆ ప్రభావం ఎన్నికలపై తప్పక కనిపిస్తుందనే చెప్పాలి. దీనికిప్రత్యామ్నాయంగా విపక్షాలవద్ద విడివిడిగా గాని, 'ఇండియా' కూటమిలో ఉమ్మడిగా గానిఎటువంటి కార్యక్రమాలు ప్రస్తుతానికి లేనట్లేకని పిస్తుంది. రాహుల్ నిర్వహిస్తున్న రెండోవిడత జోడోన్యాయ్ యాత్ర అడుగడుగునా అవరోధాలు ఎదుర్కొవడం, అధిక భాగం బస్సుయాత్ర కావ డం తగిన ప్రభావం చూపలేవనే అభిప్రాయం వినిపిస్తోంది. 1991లో సోమనాథ్ నుంచి అయోధ్య వరకు అద్వానీ రథయాత్ర చేసినప్పటి నుంచి బిజెపి 'అయోధ్య'లో పూర్తికాలపు భాగస్వామిగా మారిపోవడం, ఆఖరి ఆవిష్కృత ఘట్టంలో ప్రధాని మోడీ ఒక్కరే 'విశ్వరూపం'తో కనిపించడం ఎన్ని కల సమయంలో తగినంత ప్రభావం చూపుతా యనే అనిపిస్తుంది. మొదటినుంచి తాను కూడా ఎంతోకొంత పాత్ర పోషించినా, ఆఖరి ఘట్టంలో మాత్రం కాంగ్రెస్ అదృశ్యం కావడంతో ఎన్నికల్లో దానిని ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మిగిలినవన్నీ ఎలాఉన్నా, అయోధ్య, హఠాత్తుగా లక్షకోట్ల వ్యాపారానికి తెరతీసింది. 85వేలకోట్లు వ్యయంకాగలఅయోధ్య పునరాభివృద్ధి బృహ త్ప్రణాళిక అమలు జరుగుతోంది. దేశంలో అతి పెద్ద పర్యాటక ప్రాంతంగా మారుతోంది. ఇంత కంటె ఏం కావాలి! ●

దక్షిణకొరియా

# భర్తపదవికి ప్రథమమహిళ ఎసరు!

గన్ని మోహన్

అధికారంలో ఉన్న నాయకులను ప్రతిపక్షాలు ఎక్కడ ఏ చిన్నసాకు దొరికినా ఇరుకునపెట్టేందుకు నిరంతరం దేగకళ్లతో ఎదురుచూస్తుంటాయి. ఉప్పు నిప్పుగా కొనసాగుతున్న ఉత్తర దక్షిణకొరియాల్లో ఈపరిస్థితి ఇప్పుడు మరింత ఎక్కువగా ఉంది. ఒకరిపై ఒకరు నిఘాను పెంచుకునే ఉన్నారు. అందులోను అభివృద్ధిపరంగా దూసుకుపోతున్న దక్షిణ కొరియాలో అయితే ఈపరిస్థితి అధికారపక్షానికి ముళ్లబాటగానే ఉంటుంది. ఇప్పుడు దక్షిణకొరియా ప్రథమ మహిళ కిమ్ కియోన్ హీ2250 డాలర్ల విలువైన లగ్జరీ హ్యాండ్‌బ్యాగ్‌ను ముడుపులుగా తీసుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు అధికారంలో ఉన్న పీపుల్ పవర్‌పార్టీకి తలనొప్పిగా మారాయి. కొరియన్ అమెరికన్ పాస్టర్ రెవరెండ్ అబ్రహాం చోయ్ రహస్యంగా తన చేతివాచ్ కెమెరా సాయంతో వీటిని రికార్డుచేసి ఆపై యూట్యూబ్ చానెల్‌కు వదలడంతో ఇప్పుడు ఆ విడియో దేశవ్యాప్తం అయింది. విపక్షాలు డెమొక్రటిక్‌పార్టీ అయితే పాలనా వ్యవహారాల్లో ఆమె జోక్యం ఉందనడానికి ఈ ముడుపులే ఉదాహరణ అని విమర్శల దాడిచేస్తోంది. వచ్చే ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలకు వెళుతున్న నేషనల్ అసెంబ్లీలో మెజార్టీ స్థానాలు తెచ్చుకుని, పార్టీప్రతిష్టను పరిరక్షించుకోవాలంటే ఆమె భర్త దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్‌కు ఇప్పుడు ఈ దుమారం చిక్కులు తెచ్చిపెట్టింది. దేశ రాజకీయాల్లో ఇప్పుడు ప్రథమ మహిళ కిమ్ కేంద్ర బిందువుగా మారింది. కొరియన్ అమెరికన్ పాస్టర్ ఎందుకు గిఫ్ట్ ఇచ్చాడు. ఏం ఆశించి ఈమెకు లంచం ఎరచూపాడనన్నది ఇప్పుడు పిపిపిలో నిరంతర చర్చగామారింది. రిస్ట్‌వాచ్‌లో ని స్పైకెమేరాతో అంతగోప్యంగా ఎందుకు విడియోగ్రఫీ చేసాడని ప్రశ్నిస్తే ప్రతిపక్షాల కోసమే ఇదంతా చేస్తున్నాడని కొందరు, అమెరికా వ్యతిరేక కూటమి దేశాల కుట్రలేనని మరికొందరు వాదిస్తున్నారు. మొత్తంగా చూస్తే అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్ తన సతీమణి కారణంగా ఇప్పుడు ఎన్నికల్లో అప్రతిష్టను మూటగట్టుకుంటున్నారు. దక్షిణ కొరియా చట్టాలప్రకారం ప్రజాప్రతినిధులు, వారి భార్యలు ఎవరైనా సరే ఒక మిలియన్ కొరియన్ వాన్‌లకు మించి తీసుకోకూడదు. అంటే 750 డాలర్లకు మించిన గిఫ్ట్‌లు తీసుకోకూడదు. ఏడాదిలో అయితే మూడు మిలియన్‌ల వాన్‌లు అంటే 2250 అమెరికా డాలర్లకు మించి బహుమతులు ఆశించకూడదు. అంతేకాకుండా వీటిని అవినీతి నిరోధకశాఖ, పౌరహక్కుల కమిషన్‌కు నివేదించాలి. అవినీతిని నిర్మూలించి ప్రభుత్వపరంగా పారదర్శకతను పెంచాలన్న లక్ష్యంతో 2016లో ఈ చట్టం అమలు చేసారు. ప్రభుత్వ ప్రజాప్రతినిధి లేదా సతీమణికి వచ్చిన బహుమతులు ఇతరత్రా కూడా ప్రభుత్వ హోదాతోనే వచ్చినందున వాటిని ప్రభుత్వ ట్రెజరీకి కూడా అప్పగించాలి. అలా చేస్తే ఆరోపణల నుంచి తప్పించుకోవచ్చు. ఇప్పుడు అధికారపక్షం అదే పనిలో ఉంది. గతంలో పార్క్ గ్యూన్‌హై ఇలాంటి అవినీతి ఆరోపణలపైనే పదవీచ్యుతిపొంది, కారాగారవాసం కూడా చేయాల్సి వచ్చింది. తన మిత్రుడు చోసూన్‌సిల్ కారణంగానే గత అధ్యక్షుడు పార్క్ గ్యూన్‌హై జైలుకు పోయాడు. ఇప్పుడు అదే రీతిలో ఒకేసారి 2250 డాలర్ల విలువైన గిఫ్ట్‌ను తీసుకోవడం ద్వారా తనభర్తకు పదవీగండం తెచ్చిపెట్టింది ఈ ప్రథమ మహిళ. వాస్తవానికి కిమ్‌కియోన్‌హీకి వివాదాలు కొత్తేమీ కాదు. తన భర్త అధ్యక్షుడిగా రాకముందు నుంచే ఆమెను వివాదాలు చుట్టుముట్టాయి. అత్యంత విలాసవంతంగా జీవించడమే ఆమెకు ఇష్టం. తనను తాను ప్రముఖ ఫ్రెంచ్‌రాణి మేరీ ఆంటోయినెట్టితో పోల్చుకుంటారు. అయితే అదే రాణిని ప్రతిపక్ష నేతలు నెటిజ్ల ఆరోపణలతో విచారణల కారణంగా ఆమెకు మరణశిక్ష కూడా విధించారు. అయితే అధ్యక్షుడి సతీమణి కిమ్‌మాత్రం బయటి ప్రపంచానికి అంతగా తెలిసేందుకు ఇష్టపడదు. సాంస్కృతిక కార్యకలాపాల్లో మునిగి ఉంటుంది. సామాజిక అంశాలపై ఆమె కీలక కృషి చేస్తుందని, స్నేహపూర్వకంగానే ఉంటుందని చెపుతుంటారు. 12ఏళ్లక్రితం స్టాక్ ధరల అవకతవకల ఆరోపణలు ఆమెను చుట్టుముట్టాయి. ఇందుకోసం ఒక ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను నియమించి విచారణచేయించాలని డిమాండ్‌చేస్తే అధికార పిపిపి మాత్రం ఇదంతా ప్రతిపక్షం కుట్రఅని అడ్డుకోవడంతో ఆగిపోయింది. అంతకు ముందు విపక్ష డెమొక్రటిక్‌పార్టీ నాయకుడు లీజాయ్ మ్యుంగ్‌పై ఉన్న అవినీతి అభియోగాలు కప్పిపుచ్చుకునేందుకే ఈ విచారణ అంటూ తెచ్చారని చెపుతూ పార్లమెంటులో వీటోద్వారా బిల్లు అమలుకాకుండా యూన్‌సక్ ఇయోల్ బైట పడ్డారు. మొత్తంగా చూస్తే ఇప్పుడు ప్రథమ మహిళ కిమ్ వ్యవహారంతో వచ్చే ఏప్రిల్ పదో తేదీ జరిగే నేషనల్ అసెంబ్లీఎన్నికల్లో యూన్‌సక్ ఇయోల్ ఆయనపార్టీ బయటపడుతుందా అన్నది సందిగ్ధంగా మారింది. 300సీట్ల నేషనల్ అసెంబ్లీలో విపక్ష డెమొక్రటిక్ పార్టీనుంచి గెలిచేందుకు ఈసారి పోరాటం చేయక తప్పదని అంచనా. ఈ కుంభకోణంతో ఇప్పుడు ఓటర్లలో పిపిపిపట్ల నమ్మకం తగ్గుతుందన్న అంచనాలున్నాయి. 2027లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఈ కుంభకోణం ప్రభావం పిపిపిపై ఎక్కువ ఉంటుందని అంచనా. దక్షిణకొరియా ప్రజల్లో ఎక్కువగా నైతిక విలువలు, నీతినియమాలకు యువతపట్టం కడుతుంది. ఇప్పుడు యూన్‌సక్ సియోల్‌కు తన సతీమణి చేసిన నిర్వాకం వల్ల ఆనమ్మకం కోల్పోతామేమోనన్న భయం కూడా వెంటాడుతోంది. గతంలో కూడా కొందరు అధ్యక్షులు ఇలాగే ముడుపులకు ఆశపడి, రహస్య కెమేరాల్లో పట్టుబడి పదవులు కోల్పోయి, కారాగారవాసం చేస్తున్న సందర్భాలు అనేక ఉన్నాయి. దక్షిణకొరియాలో అవినీతికి పాల్పడే రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులకు ప్రజల్లో అంతగా విశ్వాసం ఉండదు. అందువల్లనే ఇప్పుడు యూన్‌సక్ ఇయోల్‌కు రానున్న ఎన్నికలు విషమ పరీక్షగా మారాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



కిమ్‌కియోన్‌హీ

# రహదారులపై మృత్యుకేళి ఆగేదెలా?



డాక్టర్ నీలం సంపత్

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2020 నాటికే దేశంలో రహదారి ప్రమాదాలను సగానికి సగం తగ్గిస్తామంటూ బ్రజీలియా ఒప్పందంపై సంతకం చేసిన భారతదేశం సదరు గడువును2024 కు పెంచి అది కూడా సాధ్యంకాదనే సత్యాన్ని గ్రహించి చివరిగా 2030 వరకు ఆ లక్ష్యాన్ని చేరుకుంటామని ప్రకటించడం గమనార్హం. నిజానికి వివిధ ప్రపంచ బ్యాంక్ ప్రాధికార రోడ్డు ప్రమాదాల నివారణ పథకాల అమలుతో ప్రపంచంలో రోడ్డు ప్రమాదాలు ఐదు శాతం తగ్గగా, ఐరోపా దేశాలలో మాత్రం రహదారి ప్రమాదాలు 2016 నాటికే ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన లక్ష్యమైన యాభైశాతం మేరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించగలగడం అభినందనీయమే. అయితే సర్కారు లెక్కల ప్రకారమే ప్రపంచ సరళికి భిన్నంగా మనదేశంలో మాత్రం గతేడాదితో పోల్చినప్పుడు రోడ్డుప్రమాదాలు పదకొండు శాతం, మృతుల సంఖ్య తొమ్మిది శాతం, క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతానికిపైగా పెరగడం నిస్సందేహంగా ఆందోళన కలిగించేదేనని చెప్పకతప్పదు. నిజానికి దేశ రహదారులలో రెండు శాతంగా ఉన్న జాతీయరహదారులపై అరవై రెండు శాతం ప్రమాదాలు జరగడం, దానికి కారణం మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతుండడం, రహదారుల నిర్మాణంలో లోపాలతోపాటు ప్రమాదకరమైన మలుపులు, లోపభూయిష్టమైన రోడ్ సైనేజ్‌లతోపాటు ఇంకా అనేక కారణాలు ఉన్నప్పటికీ కేవలం డ్రైవర్ల తప్పిదాల మూలానే ప్రమాదాలు జరుగుతున్నాయనే ప్రభుత్వవాదనను అఖిల భారత మోటారు ట్రాన్స్‌పోర్టర్‌ల సంఘం తోసిరాజంటోంది. ఈ నేపథ్యంలో సదరు రోడ్డు ప్రమాదాలలో పాలుపంచుకున్న వాహనాలేవో, సదరు వాహనాలను నడిపిన డ్రైవర్లెవరో తెలిసే అవకాశమే లేని హిట్ అండ్ రన్‌వాహనాలు డ్రైవర్లే రోడ్డు ప్రమాదాలలో సింహభాగాన్ని ఆక్రమించుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. ఈ తరహా ప్రమాదాల్లో గతమూడేళ్ల కాలంలో నుండి యేటా నలభైవేల పైచిలుకు వివిధ రకాల వాహనచోదకులు, రోడ్డు యూజర్లు ప్రాణాలను కోల్పోతున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు నిజానికి చోదకుల నిర్లక్ష్యంతో తప్పులతో జరిగే ఈ మరణాల ఘటనలతో పోల్చినప్పుడు దేశంలో నేరపూరిత లక్ష్యంతో, ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న హత్యలు ఇందులో సగం కూడా లేకపోవడం ప్రభుత్వాన్ని ఆలోచింపచేసిన నేపథ్యంలో నిన్న టికినిన్న భారత శిక్షాస్మృతి నుండి భారత న్యాయ సంహితగా పేరు మార్చబడిన నేర న్యాయచట్టాలలో ఓ కీలక సవరణను ప్రతిపాదించి ఆమోదించడం దేశవ్యాప్త చర్చకు డ్రైవర్ల ఆందోళనకు తెరదీసింది. ఈ చట్టం ఇండియన్ పీనల్ కోడ్ రూపంలో ఉన్నప్పుడు హిట్ అండ్ రన్ కేసుల్లో ఐపిసి సెక్షన్ 304(ఏ) కింద అభియోగంమోపి రెండేళ్లజైలు శిక్షతో పాటు సాధారణ జరిమానా లేదా నేరాన్ని బట్టి రెండింటినీ ఏకకాలంలో విధించేది. అయితే భారత న్యాయ సంహితగా మారిన తర్వాత ఇలాంటి ఘోర ప్రమాదాలను అరికట్టడం కోసం రెండు సెక్షన్ ద్వారా శిక్షలను ఖరారు చేయాలనే సవరణను తీసుకురావడం గమనార్హం. మొదటిది సెక్షన్104(1) ప్రకారం ప్రమాదాన్ని చేసిన వారు మానవతా దృక్పథంతో ప్రమాదాల బాధితులను, క్షతగాత్రులను తక్షణమే ప్రమాద స్థలం నుండి హాస్పిటల్‌కు చేర్చడం, ఒకవేళ అలా చేయడానికి ప్రయత్నిస్తే సంఘటన స్థలంలో ప్రజలు తమపై దాడి చేసి గాయపరుస్తారేమోనని భయపడినప్పుడు వంద డయల్ ద్వారా పోలీసులకు సమాచారమిచ్చినప్పుడు లేదా నేరుగా పోలీసులకు లొంగిపోయినప్పుడు, మెజిస్ట్రేట్ ఎదుట హాజరై ప్రమాద సంఘటన విషయాన్ని తెలియచేసినప్పుడు సదరు రోడ్డు ప్రమాదాల ఘటనలో గాయపడిన వారు ప్రాణాలు కోల్పోయినా ఆ నేరం బెయిలబుల్ నేరంగా భావించబడి గరిష్టంగా ఐదు సంవత్సరాల జైలుశిక్షతోపాటు తక్కువ జరిమానాలే విధించబడతాయి. రెండోది



సెక్షన్ 104(2)ప్రకారం ప్రమాదాలు చేసిన డ్రైవర్లపై చర్యలకు పూనుకోకుండా ప్రమాదస్థలం నుండి పారిపోయి అజ్ఞాతంలోకి వెళ్లినప్పుడు వారు చేసిన నేరం నాన్ బెయిలబుల్ నేరంగా గుర్తించబడి సదరు నేరానికి పాల్పడి పారిపోయిన వారికి గరిష్టంగా పది సంవత్సరాల జైలుశిక్షతోపాటు ఏడు లక్షల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది. ఓ మనిషి సాటి మనిషి మరణానికి కారకుడై ప్రమాద స్థలాల నుండి పారిపోతున్న క్రమంలో ప్రమాదాల బారి నపడినవారు గోల్డెన్ అవర్‌లో తక్షణ వైద్య సహాయం అందక మరణిస్తున్నారు. ప్రమాదాలను చేసిన వాహనాల వివరాలు తెలియక చట్టబద్ధంగా మరణించినవారికి, క్షతగాత్రులకు అందాల్సిన థర్డ్‌పార్టీ బీమా సదుపాయాలు అందడం లేదు. రోడ్డు యూజర్ల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యతలో భాగంగానే భారత న్యాయసంహిత లోని సెక్షన్ 104(2) నిబంధనను చేర్చి అందులో భాగంగానే భారీ జరిమానాలు, కఠిన శిక్షలకు తెరదీయాల్సివచ్చిందని ప్రభుత్వంవాదిస్తోంది. ఈ వాదనని తోసిపుచ్చుతున్న లారీ, ట్రక్ డ్రైవర్లు మాత్రం అత్తెసరు జీతంతో ఆరుగాలం తమ కుటుంబాలకుదూరంగా భిన్న వాతావరణ పరిస్థితులలో వాహనాలను నడుపుతున్న మేము మా నియంత్రణలో లేనికారణాలతో రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు పదేళ్ల జైలు శిక్షతోపాటు భారీ జరిమానాలు మా కుటుంబాలకు తీరని నష్టాన్నికలిగిస్తాయి. కాబట్టి గతంలోలాగే రెండేళ్లకు మించకుండా జైలుశిక్షను విధించాల్సిందే. అలాగే స్వల్ప మొత్తం జరిమానాలతో సరిపెట్టే విధంగామళ్లీ చట్టాన్ని మార్చాల్సిందేనంటూ దేశవ్యాప్త ఉద్యమానికి తెరదీయడంతో దేశంలోసాధారణ జనజీవనం స్తంభించడంగమనార్హం. ఈ ఆకస్మాత్ పరిణామంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం సవరించిన సదరు చట్టనిబంధనల అమలును తాత్కాలికంగా నిలిపి వేయడంతోపాటు మీతో సమగ్రచర్చల తర్వాతనే అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సమ్మె విరమణతో దేశంఊపిరిపీల్చుకుందని చెప్పకతప్పదు. ఈ దేశ రహదారులపై హిట్అండ్ రన్ రూపంలో ఘోరప్రమాదాలు చోటు చేసుకోవడంతోప్రజాప్రభుత్వం సదరు దురదృష్టకర సంఘటనలను నివారించడానికి అవసరమైన చట్టపరమైన చర్యలను అనివార్యంగా తీసుకోవాల్సిందే. అందులో భాగంగానే భారత న్యాయసంహితలో సెక్షన్104(2)ద్వారా ప్రమాదాలను చేసి పారిపోతున్న వారిపై కఠిన శిక్షతోపాటు భారీ జరిమానాలను ప్రతిపాదించడం జరిగిందనీ, తద్వారా హిట్ అండ్ రన్ దుర్ఘటనలు గణనీయంగా తగ్గుతాయని న్యాయ నిపుణుల నిశ్చితాభిప్రాయం. మరోవైపు ప్రభుత్వాలు సైతం రోడ్డు, రవాణాశాఖలతోపాటు పోలీసుశాఖలకు హిట్ అండ్ రన్ ప్రమాదాలను నిరోధించడానికి అవసరమైన సిసి సర్వేయలెన్స్‌తో కూడిన నిఘా నేత్రాల ఏర్పాటు, మితిమీరిన వేగాన్ని రికార్డు చేసే స్పీడ్ గన్‌లతో కూడిన రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని అభివృద్ధి చేసి అందించడంతోపాటు, వాహనాల ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయడానికి అవసరమైన సంఖ్యలో రవాణాశాఖ సిబ్బందిని నియామకం చేయడంతో పాటు వారికవసరమైన అన్ని అవస్థాపనాసౌకర్యాలను తక్షణమే సమకూర్చాలి. మెజార్టీ రోడ్డు ప్రమాదాలు మావన తప్పిదాలతోనే జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రభుత్వేతర సేవాసంస్థలతో సమన్వయంతో అన్ని రకాల వాహనాల చోదకులతోపాటు రోడ్డుయూజర్లందరికీ దేశ రహదారులపై భద్రతతో కూడిన ప్రయాణాన్ని కొనసాగించడానికి అవసరమైన అవగాహనను కలిగించడం ద్వారారోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. అదే విధంగా మారుతున్న వాహనాల ఫీచర్లను, రహదారుల స్థితిగతులను, స్వభావాన్నిబట్టి డ్రైవర్లకు ఎప్పటికప్పుడు డ్రైవింగ్‌లో పునశ్చరణ శిక్షణను ఇప్పించడం ద్వారా మాత్రమే వారిని ఉత్తమ వాహన చోదకులుగా మార్చవచ్చు. అది జరిగినప్పుడే ఐక్యరాజ్యసమితి ఆశించిన మేరకు ఈ దేశంలో రహదారి ప్రమాదాలను యాభైశాతం తగ్గించాలనే ప్రభుత్వలక్ష్యం కూడా నెరవేరుతుంది. ఈ నేపథ్యంలోనే దేశంలో ప్రతియేటా మోర్త్ నేతృత్వంలో కొనసాగే 35వ నేషనల్ రోడ్ సేఫ్టీ ఉత్సవాలను ఈ నెల 15 నుండి ఫిబ్రవరి 14వరకు జరపాలని అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న స్టేక్ హోల్డర్లందరికీ మోర్త్ విస్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగింది. నెల రోజులపాటు జరిగే సదరు అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వర్తించడం కోసం జిల్లాకు ఒకలక్ష నుండి మూడు లక్షల రూపాయల నిధులను కేటాయించడం అభినందనీయమే. ●

# వరికపూడిశాల ప్రాజెక్ట్‌ను నిర్మించాలని టిడిపి ర్యాలీ, ధర్నా

నరసరావుపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త : వరికపూడిశాల ప్రాజెక్ట్‌ను నిర్మించాలని టిడిపి నాయకులు శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు నాయకత్వం వహించి మాట్లాడారు. రైతుల సమస్యలను కలెక్టర్‌కు వివరించి వినతిపత్రం ఇవ్వడానికి వస్తే పోలీసులు లాఠీఛార్జి చేయడం దుర్మార్గమన్నారు. ప్రాజెక్ట్‌కు శంఖుస్థాపన చేసి 75 రోజులు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్ట్‌ను ఏ విధంగా కడతారని ప్రశ్నించారు. చంద్రబాబు



రూ.360 కోట్లు నిధులు కేటాయిస్తే ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదన్నారు. ప్రాజెక్ట్ కట్టి నీరు ఇస్తేనే ఓటు అడుగుతామని ప్రజలను వైకాపా మోసపు మాటలతో మాయ చేస్తుందన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎటువంటి చిత్తశుద్ధిని వైకాపా ప్రభుత్వం ప్రదర్శించడం లేదన్నారు. అధికారపార్టీ ఎమ్మెల్యేలు నోరు విప్పడం లేదని జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు అన్నారు. తొలుత ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చినవారిని గేటు వద్ద పోలీసులు అడ్డగించారు. కొందరిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో వాగ్వివాదం, తోపులాటలు జరిగాయి.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

పెదకాకాని, జనవరి27, ప్రభాతవార్త: పెదకాకానిలోని సెయింట్ జోసఫ్ పాఠశాల నందు ఇన్వెంటోర్స్ ఓసిస్ కార్యక్రమం ఎంతో వైభవంగా ముగిసింది. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెండ్. రెవరెండ్. సిస్టర్. రెజీనా మేల్ మాటా ్లడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడానికి ఇది ఒక



అద్భుతమైన వేదికఅన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రెవరెండ్. సిస్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ఇన్వెంటోర్స్ ఓసిస్ అనే ఈ ఎగ్జిబిషన్ అన్నీసబ్జెక్ట్స్‌లో విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికితీయడానికి ఒక గొప్ప అవకాశం అని, ప్రతిసబ్జెక్ట్ లో ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ ఉందని, భావవ్యక్తికరణకు, ఉచ్ఛారణకు అవకాశం ఉండేలా ఈ ఎగ్జిబిషన్‌ను రూపొందించామని తెలిపారు. ఈకార్యక్రమానికి విద్యార్థుల తల్లి, దండ్రులు హాజరై పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను వారి పిల్లలకు మంచి ఆవకాశం ఇచ్చారని అభినంధిచారు.

## 'తాడేపల్లిలోని జగన్‌కోటను పగలగొట్టడం ఖాయం'

పెదకాకాని, జనవరి27, ప్రభాతవార్త: మండలకేంద్రమైన పెదకాకానిలోని తెలుగుదేశంపార్టీకార్యాలయంలో శనివారం రాత్రి వెంకటకృష్ణాపురం, ఉప్పలపాడు, తక్కెలపాడు, కొప్పురావూరు గ్రామాలకు చెందినవైయస్. ఆర్.సిపినాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో టిడిపిసీనియర్ నాయకులు, మాజీఎమ్మెల్యే ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరినవారిలో మాజీ వైయస్సార్సీపి మండల అధ్యక్షులు గొట్టిముక్కలపూర్ణచంద్ర వారి అనుచరులు సుమారు 200మంది వరకు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయనాటినుంటి నేటివరకు ప్రజలను నమ్మించి మోసగించాడే తప్ప ప్రజలకు ఉపయోగపడే ఒక మంచిపని కూడా చేయలేదని విమర్శించారు, రాష్ట్రాన్ని దోచుకొని తింటున్నాడని అన్నారు. తాడేపల్లిలోని జగన్ కోటను పగలగొట్టడం ఖాయంఅని అన్నారు. మరో 60రోజుల్లో ఈ రాష్ట్రానికి పట్టిన పిడ వదిలిపోయి, మన పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ, టిడిపిపార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు ప్రతిఫలం ప్రశంసాపత్రం

గుంటూరు విద్య, జనవరి 27, ప్రభాతవార్త : లయన్ నూతలపాటి వీరప్రకాశరావు చేసిన సేవలకు ప్రతిఫలంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశాంసాపత్రం పొందటం ఎంతో అభినందనీయమని గుంటూరు కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలమయ్య కాలేజిలో లెక్చరర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన తర్వాత సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఏన్నో పాఠశాలల



అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. శారదానికేతన్ పాఠశాల 100వసంతాల వేడుక సందర్భంగా లక్ష రూపాయలు అభివృద్ధి పనులకు అందించారని, ఎస్ఎస్ఎన్ ఓ ప్రభుత్వ బాలికల పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి అల్పాహారం అందించడం, బాలికలు కూర్చు నేందుకు 35బెంచీలు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలకు ఒక కలర్ టివి కూడా ఏర్పాటు చేయడం, ఓరియంటల్ పాఠశాలకు రూ.1లక్షతో ప్రహరీగోడ నిర్మించడం ఎంతో అభినందనీయమన్నారు. ఉమెన్స్ కాలేజీ, నిమ్మగడ్డ మరియు నందివెలుగు పాఠశాల్లోబోరు బావులు ఏర్పాటుచేసి నీటి సౌకర్యం కల్పించారని, పత్తిపాడులోని పలు పాఠశాలలకు విద్యార్థులు కూర్చునేందుకు బెంచీలు అందించారన్నారు. పేద విద్యార్థులను ఆదుకుంటూ పలుసేవా కార్యక్రమాలు చేస్తున్న నూతలపాటి వీర ప్రకాశరావు గుంటూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొందడం ఎంతో అభినందనీయమన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ, గుంటూరు ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, ఉర్ధూ డిఐ ఎండి ఖాశీంతోపాటు ఇతర లయన్స్ సభ్యులు వారిని అభినందించారు.

## టిడిపి అర్బన్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

గుంటూరు, జనవరి 27, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అర్బన్‌పార్టీ కార్యాలయంలోగణతంత్ర దినోత్సవ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. డేగల యూత్ ఆధ్వర్యంలో డేగల ప్రభాకర్ తనయుడు డేగల అఖిల్, అనాధ పిల్లలకు పుస్తకాలు, 2 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. డేగల చేస్తున్న సేవా కార్య క్రమాలను స్ఫూర్తిగా తీసుకొని డేగల యూత్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డేగల యూత్ సునీల్ మరియు హానీఫ్‌లను పలువురు అభినందించారు.

## బెంగళూరు బ్రదర్స్ హరిహరన్ అశోక్ గాత్ర యుగళం

గుంటూరు కల్చరల్, జనవరి 27, ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి కళావేదికగా నిర్వహిస్తున్న శ్రీత్యాగరాజ స్వామి 117వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 9గంటల నుండి సంస్థ కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో జరిగిన స్థానిక ఔత్సాహిక కళాకారుల గాత్ర, వాయిద్య లఘు కచేరీలు ఆహుతులను అలరించాయి. సాయంత్రం ప్రధాన కచేరీల్లో భాగంగా జరిగిన గాత్రసంగీత సభలో బెంగళూరు సోదరులు విద్వాన్ ఎం.బి.హరిహరన్, ఎస్ అశోక్ గాత్ర యుగళం శ్రీత్యాగరాజ కీర్తనలను ఆలాపించి తమ గాన మాధుర్యంతో అద్భుతంగా గానం చేసి సంగీతాభిమానులను అలరించారు. వీరికి వయోలిన్‌పై విద్వాన్ విశ్వేష్ చంద్రశేఖర్, చెన్నై, మృదంగంపై బుర్ర శ్రీరామ్ చెన్నై, ఘటం ఎం.హరిబాబులు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ మాటా ్లడుతూ శనివారం సాయంత్రం ఎం.సుధాకర్, విజయవాడ వారి గాత్ర కచేరి జరుగుతుందన్నారు. సంస్థ ఉపాధ్యక్షులు, కార్యదర్శి సలహాదారు కళాకారులను సత్కరించారు.

# గుంటూరు వార్త



## ఒకరిపై ఒకరికి నమ్మకం లేని ప్రతిపక్ష కూటమి

### -రాష్ట్రప్రజలు వైకాపా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు: విజయసాయిరెడ్డి

అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి: అధికార దాహంతో ఏర్పన ప్రతిపక్ష కూటమిలో ఒకరిపై ఒకరికి నమ్మకం లేదని ఇటీవల ఆయా పార్టీలు ఒకరికొకరు సంప్రదించకుండా వేర్వేరుగా అభ్యర్థులను ప్రకటించుకోవటంతో అర్థమైందని వారిలో వారికేనమ్మకం లేదని వైకాపా జాతీయ ప్రధాన



కార్యదర్శి విజయసాయిరెడ్డి అనానసరు. శనివారం సోషల్‌మీడియాతో ఆయన స్పందించారు.. ఈ వైఫల్యంకేవలం ట్రైలర్ మాత్రమేనని, కూటమినే నడిపించలేని వారు రాష్ట్రాన్ని ఏవిధంగా నడిపిస్తారని పేర్కొన్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఏవిధంగా నమ్మగలరని ప్రశ్నించారు.. ఇప్పటికేఅన్నివిధాలుగా నిరూపించుకుని దేశంలోనే వేరే ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంఆ గొప్ప పాలన అందించిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే 2024లోనూకావాలని రాష్ట్రప్రజలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు కోరకుంటున్న పాలనకేవలం వైకాపాతోనే సాధ్యమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## 'జిజిహెచ్‌లో మానసిక వైద్యులకు సేవలు వెలకట్టలేనివి'

గుంటూరు, జనవరి 27, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆస్పత్రిలో మానసిక వైద్యులు అందిస్తున్న సేవలు



వెలకట్టలేమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ చెప్పారు. నాట్కో ఆధ్వర్యంలో రూ.6లక్షల వ్యయంతో నిర్మించిన మానసిక చికిత్స వ్యాధుల సెమినార్ హాలును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన మానసిక చికిత్స వైద్యులు అద్భుతంగా సేవలు అందించారని ఆయన గుర్తుచేశారు. ఈ ఆస్పత్రికి పూర్వపు వైద్యులు మంచిపేరు తీసుకొచ్చారన్నారు. మానసికంగా ఇబ్బందులు పడుతున్న వారి సంఖ్య 30నుంచి 40శాతానికి పైగా ఉన్నారని వారికోసం మానసిక వైద్యుల పోస్టులను కూడా ప్రభుత్వం పెంచుతోందని చెప్పారు. పిజి వైద్యవిద్యార్థులకు బోధన అందించేందుకు సరైన సెమినార్ హాల్ లేకపోవడతో ఇబ్బందులు పడ్డారని ఈ విభాగం హెచ్ఓడి డాక్టర్ ఉమాజ్యోతి, డాక్టర్ కిరణ్‌లు నాట్కో తో సం ప్రదింపులు చేసి నూతన సెమినార్ హాల్‌ను నిరి ్మంచే విషయంలో శ్రద్ద చూపెట్టారని ఆయన చెప్పారు. ఆస్పత్రి అభివృద్ధికోసం నాట్కో అందిస్తున్న సేవలు మరువలేమన్నారు.

## నిరుద్యోగ అభ్యర్థుల్ని మరోమారు మోసగించేందుకు సీఎం సిద్ధం

### -- పశ్చిమ నియోజవర్గ నాయకులు మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, జనవరి 27, ప్రభాతవార్త : సాధారణ ఎన్నికల ముందు నిరుద్యోగ అభ్యర్థుల్ని మరోమారు మోసగించేందుకు ముఖ్యమంత్రి జగన్ సిద్ధమయ్యారు. అధికారంలోనికి రాగానే మెగా డీఎస్సీ నిర్వహిస్తామంటూ 2019ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా జగన్ హామీ ఇచ్చి అధికారంలోనికి వచ్చిన



తర్వాత నాలుగున్నరేళ్ళుగా ఉలుకు పలుకు లేకుండా ఉండి ఎన్నికలు సమీపిస్తున ్న వేళ ఓట్లు కోసం డిఎస్సీ అంటూ హడావిడి చేస్తూ నాటకం ఆడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు మన్నవ మోహనకృష్ణ ధ్వజమెత్తారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు నెల సమయం ఉందనగా నియమకాలు చేపడతామంటూ హడావిడి చేస్తున్నారని విమర్శించారు. నాలుగైదు రోజుల్లో డిఎస్సీ ప్రకటన అంటూ నిరుద్యోగులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తెదేపా ప్రభుత్వ హాయాంలో 2014నుంచి 2019 మధ్యకాలంలో డిఎస్సీలు నిర్వహించామని గుర్తుచేశారు. నాలుగు సంవత్సరాల నుండి డిఎస్సీ మాట ఎత్తకుండా ఇప్పుడు ఎన్నికల షెడ్యూల్ నెల ముందు ప్రకటనలు ఇవ ్వడమంటే నిరుద్యోగులను మోసం చేయడమేనని మన్నవ మోహనకృష్ణ వివరించారు.

## నాట్కో ట్రస్టు సేవలకు ప్రత్యేక గుర్తింపు

### --కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి నుండి అవార్డు అందుకున్న నన్నపనేని సదాశివరావు


గుంటూరు, జనవరి 27, ప్రభాతవార్త : 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరులోని సర్వజన ఆస్పత్రిలో నాట్కో క్యాన్సర్ సెంటర్‌తోపాటుగా వివిధ విభాగాల అభివృద్ధికి నాట్కో ట్రస్ట్



అందిస్తున్న సహాయానికి గుర్తింపుగా ఆ సంస్థ ఉపాధ్యక్షుడు నన్నపనేని సదాశివరావుకు ప్రత్యేక కేటగిరి కింద అవార్డు లభించింది. ఈ మేరకు గణతంత్ర దినోత ్సవం సందర్భంగా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి నుండి అవార్డు అందుకున్నారు. గుంటూరు ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, గుంటూరు జిల్లా కలెక్టర్‌తోపాటుగా ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి.

## భారత రాజ్యాంగం ప్రపంచంలోనే విశిష్టమైంది

గుంటూరు కల్చరల్, జనవరి 27, ప్రభాతవార్త : స్థానిక నల్లపాడురోడ్డులోని బాసర కాన్సెప్ట్ స్కూల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ప్రముఖ సైకాలజిస్ట్ సుబ్బారావు పాల్గొని స్కూల్ చైర్మన్ ఎస్.మురళీమోహనరావుతో కలసి జెండా వందనం



చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యుత్తమ రాజ్యాంగం మనదేశ రాజ్యాంగమన్నారు. డైరెక్టర్ సాదినేని రాధా, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆట పాటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి దేశభక్తిని చాటుకున్నారు.

## కాకాని స్వస్థిశాలకు భక్తుల తాకిడి

పెదకాకాని, జనవరి27, ప్రభాతవార్త: బైబిలుమిషను మహోత్సవములకు హాజరైన భక్తులు పెదకాకానిస్వస్థిశాలలో ప్రత్యేకప్రార్థనలు చేసుకొవటానికి వేలసంఖ్యలో తరలివాచ్చరు. దైవజనులు ఫాదర్.యం.దేవదాసుఅయ్యగారి మహిమ సమాధి వద్ద ప్రత్యేకప్రార్థనలు జరుపుకొన్నారు. ఈక్రమంలో మహోత్సవముల ప్రాంగణం నుండి ప్రత్యేక ఉచిత బస్సుల



ప్రయాణ సదుపాయాన్ని మహోత్సవముల నిర్వహకులు చేపట్టారుభక్తులసౌకర్యార్థం మహోత్సవములో ఉచిత ఆటోసర్వీసును ఏర్పాటు చేశారు. మహోత్సవముల నిర్వాహకులతో పాటు గుంటూరు లలితసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఏలూరుహాస్పిటల్, మాక్సివిజన్ హాస్పిటల్ యాజమాన్యం ఉచితవైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

## రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత మనందరిదీ

గుంటూరు విద్య, జనవరి 27, ప్రభాతవార్త : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆంధ్ర క్రైస్తవ కళాశాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, కళాశాల కరస్పాండెంట్ మోడరేటర్ బిషప్ రెవ.డాక్టర్ కె.ఎఫ్.పరదేశిబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజెస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క విశిష్టత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పొందుపరిచిన వివిధ అంశాలను





విద్యార్థులకు తెలియజేశారు. వివిధ రంగాల్లో స్థిరపడి భారతదేశం ఔన్నత్యాన్ని భారతదేశం యొక్క లౌకికవాదాన్ని రాబోయే తరానికి అందించే విధంగా కృషిచేయాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ కె.ఎఫ్.పరదేశీ బాబు మాట్లాడుతూ రాజ్యాంగంలో వివిధ వర్గాల ప్రజలకు వారి యొక్క భద్రత గురించి, వారి అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి పొందుపరిచిన విషయాలను తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజెస్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి రాజ్యాంగానికి అనుగుణంగా దేశం అభివృద్ధిలో పాలుపంచుకొని భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా తీరి ్చదిద్దుటలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అతిధులు ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. సమావేశంలో కాలేజి బోర్డు చైర్మన్ డాక్టర్ ఎం.ఎస్.శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.కసుమకుమారి, జి.ఎ.శాలిని, డాక్టర్ జి.ఏ.ప్రీతం ప్రకాష్, డాక్టర్ కె.జోసఫ్, డాక్టర్ ఎన్‌జే సాల్మన్‌బాబు, డాక్టర ఎం.రత్నరాజు, ఎన్‌సిసి ఆఫీసర్స్ లెఫ్టినెంట్ రవి, 25బెటాలియన్ కేర్‌టేకర్ ఎల్.సాగర్, కళాశాల పూర్వ విద్యార్థి ఎస్పీగా ఎంపికైన డాక్టర్ రాజమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల విద్య దేశానికే శ్రీరామరక్ష

గుంటూరు విద్య, జనవరి 27, ప్రభాతవార్త : ఏ సమాజమైనా సామాజిక రాజకీయ అభివృద్ధి చెందాలంటే పురుషులతోపాటు మహిళలు కూడా విద్యావంతులు కావడం తప్పనిసరి అని శాసనమండలి సభ్యురాలు కె.కల్పలతా రెడ్డి పేర్కొన్నారు. అనవేమా ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక స్థంభాల గరువులో నిర్వహిస్తున్న "ఉడుముల కోటిరత్నం, సాంబిరెడ్డి బాలిక వసతిగృహం" లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దాతల సహకారంతో 50మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.5లక్షలు, బండి సాహితీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10మంది విద్యార్థినులకు



రూ.50వేల చొప్పున రూ.5లక్షలు ఉపకారవేతనాలు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మహిళా విద్యకు అందిస్తున్న ప్రోత్సాహం గతంలో మరే ప్రభుత్వాలు చేయలేదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవన మార్పుకు విద్య పునాది కావాలని బలమైన కోరికతో వేలాది కోట్ల రూపాయలు నాడు-నేడు పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యార్థుల భవిష్యత్తుకు అన్ని విధాల కృషిచేస్తున్న ముఖ్యమంత్రికి కులమతాలకు అతీతంగా సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు అందుకుంటున్న విద్యార్థినులు దాతల సహకారాన్ని మరువకుండా వారు అనుకున్న లక్ష్యాలను చేరుకొని తిరిగి వారు కూడా దాతలుగా మారాలని కోరారు. 15సంవత్సరాలుగా ట్రస్ట్ ద్వారా బాలికల హాస్టల్ నడుపుతూ వందలాది మందికి ఉచిత భోజన వసతి సదుపాయాలతో పాటు ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్పలతారెడ్డిని అనవేమా ట్రస్ట్ బాలికల వసతి గృహ కమిటి సభ్యులు, బండి సాహితీరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఇంటి ఆడపడుచుగా భావించి గంధం, పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో 31వ డివిజన్ కారొ ్పరేటర్ ఉడుముల లక్ష్మీ శ్రీనివాసరెడ్డి, దుంప రవీంద్రారెడ్డి, సృజన, ఆవుల సాంబిరెడ్డి, హైకోర్టు న్యాయవాది మారెళ్ళ రాధా, బండి అశోక్‌రెడ్డి, వసతి గృహ అధ్యక్షులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి వణుకూరి సురారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## థియేటర్ ఆర్టిస్టు తుర్లపాటి రాధాకృష్ణకు సన్మానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 27, ప్రభాతవార్త : వరి ్సటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్ ్స విభాగంలో ప్రముఖ థియేటర్ ఆర్టిస్టుగా పేరు ప్రఖ్యాతలు గాంచిన తుర్లపాటి రాధాకృష్ణకు సన్మానం చేశారు. కార్యక్రమానికి ప్రొఫెసర్ డాక్టర్ భూషణ్ అధ్యక్షత వహించి మాట్లాడారు. తుర్లపాటి రాధాకృష్ణ సుమారు 7800 ప్రదర్శనలు చేశారని, 15ఏళ్ళ వయస్సులోనే ద్రౌపది వేషం వేసి అబ్బురపరిచిన ఆయన ధుర్యోధనుని పాత్రకు జీవం పోస్తారని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదన్నారు. శనివారం విభాగంలో జరిగిన సన్మానం సందర్భంగా దుర్యోధనుని మయసభ సీను, డైలాగులు, పధ్యాలు పాడి వినిపించారు. 78ఏళ్ళ వయస్సులో కూడా పద్యాలు అనర్గళంగా



పాడటం గమనార్హం. తుర్లపాటి రాధాకృష్ణ అనుభవాలు థియేటర్ ఆర్ట్స్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. తుర్లపాటి రాధాకృష్ణ సేవలు నేటి యువతకు ఆదర్శంగా ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సంగీతం విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ మంజుల, అధ్యాపకులు పావని, థియేటర్ ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్ అధా ్యపకులు నవీన్, లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ డి.కొండలరావు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఆకట్టుకున్న త్యాగరాజ చరితము హరికథాగానం

గుంటూరు కల్చరల్, జనవరి 27, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శనివారం సాయంత్రం మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల నెలవారీ కార్యక్రమంలో భాగంగా నేమాని నాగలక్ష్మీ భాగవతారిని చే త్యాగరాజ చరితము కార్యక్రమం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేమాని నాగలక్ష్మి భాగవతారిని తమగాత్రధారణలో నాదోపాసన ద్వారా భగవంతుని తెలుసుకోవచ్చని నిరూపించిన వాగ్గేయకారుడని పలు త్యాగరాజ విశేషాలను హరికథాగానం రూపంలో భగవత్ భక్తులకు సవివరంగా తెలియజేశారు. వయోలిన్‌పై పాలేటి గోవర్ధన్, మృదంగంపై అమ్ముల ఎస్.ప్రసాద్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. అనంతరం దేవాలయ పాలకవర్గం వారు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## వైకాపాను తరిమితరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధం : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,జనవరి27,ప్రభాతవార్త: రాష్ట్రంనుంచి వైకాపాను తరిమితరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



పోరుకి సిద్ధమని పోలికేకలు కాదని, సిఎం జగన్ తల్లక్రిందులుగా తపస్సుచేసినా రోడ్లపై పొర్లు దండాలు పెట్టినా ప్రజలు అతడిని నమ్మి మరోసారి వైకాపాకు ఓటేసే సాహసం చేయరన్నారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు అని అన్నారు. వైనాట్ పులివెందులే లక్ష్యంగా పనిచేస్తునా న్నమని స్పష్ టం చేశారు. అడ్డగోలుగా సంపాదించిన అవినీతి సొమ్ము నుంచి వచ్చిన నోట్ల వరదతో ఓట్ల వరదను అడ్డుకోలేరన్నారు. అవినీతి సొమ్ముతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేదని గుర్తుంచుకోవాలని తెలిపారు. 175 నియోజకవర్గాలతో పాటు పులివెందుల లోనూ ప్రజలు జగన్ చీటి చించుతారనే భయంతో తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రలేని రాత్రులు గడుపుతూ ఉన్నారని ఎద్దేవా చేశారు. వైకాపా ఎంపి అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యకర్తకు జగనన్న భరోసాకు నిధులు ఎక్కడినుండి వచ్చాయో జగన్ సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమాన్ని డిబిటి పద్ధతిలో నిర్వహిస్తూ నేరుగా ఓటర్లకు డబ్బులు చేర్చుతున్నారని ఆరోపించారు. కల్తీ,నాసిరకం మద్యంతో రూలక్ష కోట్లు సంపాదించిన జగన్‌రెడ్డి మట్టి, ఇసుక, మైనింగ్‌ద్వారా సంపాదించిన లక్షల కోట్ల అవినీతి డబ్బుని రూ30వేల నుంచి రూ10లక్షల వరకూ కొందరు ఎంపిక చేసుకున్న వ్యక్తులకు పంచిపెడుతూ ప్రజాభిప్రాయం మారుద్దామనే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నోట్లు వెదజల్లి ప్రజల్ని ప్రజాభిప్రాయాలను కొనలేరని, ఇది ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదమని తెలిపారు. అవినీతి సొమ్మును ఎంత పంచినా ఓటర్లు తీసుకుంటారు తప్ప జగన్‌రెడ్డికి ఓటేసేందుకు సిద్ధంగా ప్రజలు సిద్ధంగా లేరన్నారు. నాలుగున్నరేళ్ల ఓట్లేసిన ప్రజలను జగన్‌రెడ్డి మరిచిపోయారని, గెలిచిన 151 మంది ఎమ్మెల్యేలు, వారి ఎంపిలు కూడా జగన్‌ను కలిసే పరిస్థితి లేదన్నారు. బలహీనవర్గాలకు చెందిన ఎంపిలు ఐదేళ్లలో 2సార్లే జగన్‌ని కలవగలిగామని చెబుతున్నారంటే నియంతపాలన ఎలా సాగుతుందో అర్థం అవుతుందని అన్నారు. ఈ పరిస్థితులలో టిడిపి, జనసేన ప్రభుత్వం ఏర్పడాలని చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రంలో అంతా కోరుకుంటున్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## 'జగన్‌ను ఇంటికి సాగనంపే బాధ్యత యువత చేతుల్లోనే'

చిలకలూరిపేట,జనవరి27,ప్రభాతవార్త: రాష్ట్ర భవిష్యత్, జగన్‌ను సాగనంపే బాధ్యత యువత చేతుల్లోనే ఉందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం ప్రత్తిపాటిని బెంగుళూరు టిడిపి ఫోరం సభ్యులు మర్యాదపూర్వకంగా ప్రత్తిపాటిని ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 వరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలలలో ఆంధ్రప్రదేశ్ ఎలా ఉంది అలాంటి రాష్ట్రాన్నిజగన్ ఐదేండ్లలో ఏం చేశారో



అందరికంటే వారికి బాగా తెలుసునని అన్నారు. సూర్యోదయ ఆంధ్రప్రదేశ్‌లో చిమ్మచీకట్లు నింపి, ఉదో ్యగం కావాలంటే పొరుగు రాష్ట్రాలవైపు చూడాల్సిన దుస్థితి కల్పించిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి, అధికారం నుంచి ఆమడదూరం విసిరివేయడానికి ఎన్నికల రూపంలో వారికి సరైన అవకాశం వచ్చిందని అన్నారు. ముఖ్యంగా ఐటి రంగం వృత్తినిపుణుల్లో గూడు కట్టుకొనిపోయిన బాధను తీర్చుకోవడానికి ఇదే సరైన సందర్భం, అవకాశం అని ప్రత్తిపాటి తెలిపారు. బెంగుళూరు తోపాటు ఇతర ప్రాంతాలలో ఉంటున్న నియోజకవర్గ ఓటర్లు, ఎన్నికల సమంలో తమ నియోజకవర్గానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ జాగృతి చేస్తామని ప్రత్తిపాటి వివరించారు. పార్టీ విభాగలకు ఏమాత్రం తీసిపోని రీతిలో బీటిఎఫ్ పనిచేస్తున్నట్లు అభినందించారు. ప్రత్తిపాటిని కలిసిన వారిలో బీటిఎఫ్ ప్రతినిధులు తూబాటి శంకర్, నల్లూరి విష్ణు, బొలినేని రమేష్, కొండవీటి హరీష్, బొగ్గవరపు శ్రీనివాస్, గడ్డం భార్గవ్, వంగవల్లు సురేంద్ర, కాసిరాజు రాధాకృష్ణ, కాకరపర్తి లోకేష్ తదితరులు ఉన్నారు.

## అబద్ధాలు,తప్పుడు ప్రచారాలే వైకాపా డిఎన్ఏ: ప్రత్తిపాటి

నాదెండ్ల,జనవరి27,ప్రభాతవార్త: అబద్ధాలు,తప్పుడు ప్రచారాలే వైకాపా డిఎన్ఏ అని, అది ప్రస్తుతం మరింత ప్రమాదకరమైన వైరస్‌లా మారినట్లుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రమైన నాదెండ్ల బిసి కాలనీలో బాబు ష్యూరిటీ–భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రత్తిపాటి పాల్గొని ఇంటింటికి వెళ్లి బాబుష్యూరిటీ కరపత్రాలన పంపిణీచేసి, వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న మోసాలను వివరించారు. అనంతరం జరిగిన ప్రజావేదికలో ప్రత్తిపాటి పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్‌లపై ఇతర నాయకులపై సాగిస్తున్న విషపూరిత, విద్వేష మోసకారి ప్రచారాలే అందుకు నిదర్శనమని మండిపడ్డారు. ఓటమి భయంతోనే టిడిపి,జనసేన మధ్య కూడా చిచ్చుపెట్టాలని బరి తెగిస్తున్నట్లు కనిపిస్తోందని అన్నారు.. టిడిపి సూపర్‌సిక్స్ పదకాలతో రాష్ట్ర ప్రజల దశ,దిశ మార్చబోతున్నారని హమీ ఇచ్చారు. అనంతరం నాదెండ్ల బీసి కాలనీలో పార్టీ నాయకులు ఎర్పాటుచేసిన టిడిపి జెండాను ప్రత్తిపాటి ఆవిష్కరించారు. చిలకలూరిపేట జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, గ్రామ నాయకులు నల్లమోతు హరిబాబు, తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.లక్ష ఆర్థికసాయం

చిలకలూరిపేట,జనవరి27,ప్రభాతవార్త: మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు శుక్రవారం లింగంగుంట్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గన్నవరపు శివపార్వతి, మరో ఇరువురు మృతి చెందిన సంగతి విదితమే. కాగా మృతుల కుటుంబసభ్యులకు వైసిపి ఇన్‌చార్జి రూ





లక్ష చొప్పున, అదేవిధంగా క్షతగాత్రులకు రూ 20వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని ప్రకటించారు. శనివారం వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు వేలూరు గ్రామానికి వెళ్లి గన్నవరపు శివపార వ్వతి భౌతికకాయాన్ని సందర్శించి ఆమె కుటుంబసభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. వారి కుటుంబసభ్యులకు తాను ప్రకటించిన విధంగా రూ లక్ష ఆర్థిక సహాయాన్ని గన్నవరపు శివపార్వతి భర్త సాంబయ్య మరియు కుటుంబసభ్యులకు రాజేష్‌నాయుడు అందించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాజేష్‌నాయుడుకి వేలూరు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, ఎంపిటిసి సభ్యురాలు జ్యోతి, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు అల్లీమియా, పంగులూరి వెంగళరాయుడు, బీసిసెల్ అధ్యక్షులు గుంజి వీరాంజనేయులు, పఠాన్ దౌలత్‌ఖాన్, కృష్ణవరపు శేఖర్, దిలిప్, ధన్‌రాజ్, సుబ్బారావు, దేవరాజు, ముసలయ్య, బొంతా రమణయ్య తదితరులుపాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు జనసేన ఆర్థికసాయం

చిలకలూరిపేట,జనవరి27,ప్రభాతవార్త: మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు శుక్రవారం వ్యవసాయపనుల నిమిత్తం వెళుతుండగా దురదృష్టవశాత్తు లింగంగుంట్ల గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించగా, 13మంది కూలీలకు గాయాలు అయిన సంగతి విదితమే. కాగా మరణించిన వ్యవసాయ కూలీల భౌతికకాయాలను శనివారం జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ సందర్శించి



పూలమాలలువేసి నివాళులు అర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు మృతులు మట్టిఖర్చుల నిమిత్తం ఒక్కొక్క కుటుంబానికి రూ 10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సుభాని, మునీర్‌హసన్, పఠాన్ ఖాదర్‌భాషా, సూర్య, సుభాని, జానీభాషా, పనుపులేటి సాయి, వెంకటేష్, వేలూరు జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

నరసరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త : నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు డిఎస్పీ కె.వి.మహేష్ శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. వివిధ కేసుల్లో ఉన్నవారు, రికార్డుల పూర్వకంగా రౌడీషీట్ ఓపెన్ అయినవారు డిఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్‌కు హాజరయ్యారు. డిఎస్పీ కె.వి.మహేష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపంలో ఉన్న నేపథ్యంలో అసాంఘిక శక్తులకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఎటువంటి అల్లర్లకు పాల్పడినా ఉపేక్షించబోమన్నారు. పూర్తిగా వారి కదలికలపై పర్యవేక్షణ ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో తమశాఖ ఉంచుతుందన్నారు. కేసుల్లో ఉన్నవారు, రౌడీషీటర్లుగా నమోదైన వారు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా డిఎస్పీ కె.వి.మహేష్ వారిని హెచ్చరించారు. కార్యక్రమంలో సి.ఐ.లు, ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త : ప్రతి ఒక్క కుటుంబానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని గురవాయపాలెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన మాజీ ఎంపిటిసి జొన్నలగడ్డ రాజు కుటుంబానికి రూ.50 వేలను ఎమ్మెల్యే గోపిరెడ్డి తన కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి సమస్య, కష్టం వచ్చినా పార్టీ పూర్తిగా వారికి మద్దతు నిలుస్తుందన్నారు. కుటుంబసభ్యులు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే గోపిరెడ్డి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రసాద్, నాయకులు యన్నం రాధాకృష్ణారెడ్డి, కనకా పుల్లారెడ్డి, వెంకటప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ...**

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో మృతిచెందిన కర్నాటి సుబ్బారావు కుటుంబసభ్యులను పరామర్శించారు. హాస్పటల్‌లో వైద్యసేవలు అందుకుంటున్న ఎం.ఆదినారాయణను వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక పార్టీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## వాగ్దేవి డిగ్రీ కళాశాల 11వ వార్షికోత్సవ వేడుకలు

నరసరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త : వాగ్దేవి డిగ్రీ కళాశాల 11వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా శనివారం నిర్వహించారు. ప్రముఖులు డాక్టర్ భవనం ఆంజనేయరెడ్డి, మాజీ ప్రిన్సిపాల్ కపలవాయి రాజా శంకరరావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ సభకు అధ్యక్షత వహించారు.




ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ గొప్పవారి జీవిత చరిత్రలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. యువత తీసుకునే నిర్ణయాలను బట్టి వారి భవిష్యత్తు ఉంటుందన్నారు. వాగ్దేవి డిగ్రీ విద్యార్థులు అద్భుతంగా ప్రముఖ మల్టీనేషనల్ సంస్థలలో అత్యధిక వేతనాలతో ఉద్యోగాలు సాధించడం సంతోషమన్నారు. కేవలం పది సంవత్సరాలలో నాక్ అక్రిడేషన్ సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలలో, క్రీడలలో అద్భుతంగా రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేసి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, సూదా సురేష్‌బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్, మద్దుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదత్తలో ఆరుగురు రోగులకు అరుదైన శస్త్ర చికిత్సలు

నరసరావుపేట, జనవరి 27 ప్రభాతవార్త : ప్రముఖ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. వివరాలను శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ తెలియజేశారు. రాజుపాలెంకు చెందిన నరసింహారావు, రొంపిచర్లకు చెందిన కోట శ్రీను, దర్శి గ్రామానికి చెందిన జి.కృష్ణ, అడవిపాలెంకు చెందిన అవినాష్, రాయవరంకు చెందిన నరసింహనాయక్, రెంటచింతల గ్రామానికి చెందిన



షేక్.రంజాన్‌బిలకు విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేశామన్నారు. షడన్‌గా కార్డియాక్ అరెస్ట్ జరగడం వలన గుండె స్పందన ఆగిపోయినవారికి చికిత్స చేశామన్నారు. గంటల తరబడి సిపిఆర్ చేసి వెంటిలేటర్ ద్వారా కృత్రియ శ్వాస అందించి యాంజియోగ్రామ్ చేయడం ద్వారా గుండెకు రక్తం సరఫరా అవుతుందన్నారు. రక్తనాళాలలో పూడికలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆధునిక వసతులు ఉన్న ఫిలిప్స్ ఎఫ్‌డి–10 క్యాత్‌ల్యాబ్ ద్వారా స్టంట్ అమరిక నిర్వహించి పునర్జన్మను ప్రసాదించడం జరిగిందన్నారు. వీరందరూ 30 సంవత్సరాలలోపు వారు కావడం గమనార్హం అన్నారు. మానసిక ఒత్తిడితో, ధూమపానం, శారీరక శ్రమ లేకపోవడం వంటి వాటి వలన రక్తనాళాలు పూడుకుపోతాయని తెలిపారు. ఆయాసం, దడ వంటివి ఉంటే గుండెపోటుకు సూచనలుగా భావించాలని డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, డాక్టర్ ఎస్.వేణుగోపాలరావు, డాక్టర్ పి.మహేశ్వరరావు, డాక్టర్ మణికంఠ, డాక్టర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

నరసరావుపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త : త్రికోటేశ్వరస్వామి ఆలయంలో హుండీ లెక్కింపులను శనివారం నిర్వహించారు. మొత్తం 45 రోజులకు రూ.29,56,536లు ఆదాయం వచ్చినట్లు ఆలయ



కార్య నిర్వహణాధికారి గోలమారి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ మల్రాజ్ వెంకట రామకృష్ణ కొండలరావు బహదూర్, ధర్మకర్తల మండలి సభ్యులు లింగారెడ్డి, జానకయ్య, లక్ష్మి, యోగేశ్వరరావు, వివిధ బ్యాంక్‌ల సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా హుండీల ద్వారా రూ.27,78,476లు, అన్నదానం హుండీ ద్వారా రూ.1,78,000లు లభించిట్లు ఈవో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు టి.సుధాకరరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల కళాశాలలో వ్యవస్థాపక వినూత్న - వృత్తి అవకాశాలు



నరసరావుపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్, వ్యవస్థాపక వినూత్న - వృత్తి అవకాశాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆదంపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల గురించి ఉదాహరణలతో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ మాట్లాడుతూ విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఎటువంటి పాత్రను విద్యార్థులు నిర్వహిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందో వారికి అటువంటి శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ సి.హెచ్.నాగేశ్వరరావు, అధ్యాపకులు పి.డి.ఆర్.మూర్తి, డాక్టర్ అనీల్, కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 'పద్మ' పురస్కారాల కేటాయింపుపై హర్షం

చిలకలూరిపేట,జనవరి27,ప్రభాతవార్త: స్వయంకృషితో సినీనటుడిగా ఎదిగిన మెగాస్టార్ చిరంజీవి, మాజీ రాష్ట్రపతి ఎం వెంకయ్యానాయుడులు పద్మవిభూషణ్ అవార్డులు అందుకోవడం పట్ల జనసేన పార్టీ తరుపున వారికి శుభాకాంక్షలను శనివారం నిర్వహించిన సమావేశంలో జనసేన నియోజకవర్గ నాయకులు, జనసేన సెంట్రల్ అంధ్రాజోన్ కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆయన కార్యాలయంలో ఎర్పాటుచేసిన సమావేశంలో హర్షం వెలిబుచ్చి, అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా బాలాజీ



మాట్లాడుతూ స్వయం కృషితో ఎదిగి, ఎదిగిన కొద్ది ఒదిగి ఉండటం వారివురికే సాధ్యమైందని తెలిపారు. చిరంజీవి రెండు దశాబ్దాలపాటు తెలుగుచలనచిత్ర రంగానికే మకుటంలేని మహరాజులాగా ఉన్నారని అన్నారు. బ్లడ్‌బ్యాంక్, చిత్రరంగానికి చెందిన చిన్ననటులకు ప్రోత్సాహం అందిస్తూ, తనను ఉన్నత స్థాయిలో నిలిపిన ప్రజలను మర్చిపోకుండా వారికి సేవా కార్యక్రమాలతో పాటు, ఆపదలో ఉన్న తోటివారికి సాయంచేస్తూ అటు చిత్రరంగంలోనూ, రాజకీయరంగంలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. అదేవిధంగా ముప్పవరపు వెంకయ్యానాయుడు ఒక సామాన్య కార్యకర్త స్థాయినుండి భారతీయ జనతాపార్టీ తొలి తెలుగు అధ్యక్షుడిగాను, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపచేశారని కొనియాడారు. ఈ సందర్భంగా కార్యలయంలో నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్‌చేసి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. జనసేన నాయకులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, బండికట్ల రాజగోపాల్, నాదెండ్ల మండల అధ్యక్షులు కొసనా పిచ్చియ్య, యడ్లపాడు ఉపాధ్యక్షుడు మల్లా కోటి, వీరమహిళ అమరేశ్వరి, పట్టణ నాయకులు ముగ్దా యోబు, ఎస్ఆర్ శ్రీను, పగడాల అచ్చుకోల ఆరుణ్‌కుమార్, గోపి, అనిల్, గోపాల్, అరుణ్ పాల్గొన్నారు.

## కౌన్సిలర్లు అంటే.. లెక్కలేదా ?

### ఎన్నిసార్లు చెప్పినా మీ తీరు మార్చుకోరా? : అధికారులను ప్రశ్నించిన మున్సిపల్ ఛైర్మన్

చిలకలూరిపేట,జనవరి27,ప్రభాతవార్త: పట్టణంలో పురపాలక సంఘంలోని మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లో శనివారం జరిగిన సాధారణ సమావేశం నిర్దేశిత సమయానికి ముందే సాదాసీదాగా ముగిసింది. సమావేశం నిర్దేశిత సమయానికి గంట ఆలస్యంగా ప్రారంభమైనప్పటికి తదుపరి కేవలం అరగంటలోనే సమావేశాన్ని ఛైర్మన్ ముగించారు. కాగా ఈ సమావేశానికి ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభంకాగానే ఎజెండాలో అనేక అంశాలు గడపగడపకు వైఎస్ఆర్ కార్యక్రమం ద్వారా అందించిన అభ్యర్ధనలతో చేపట్టనున్న అభివృద్ధి పథకాలేనని,ఎజెండాలో అంశాలపై కాకుండా సమస్యలపై స్పందించాలని సభ్యులను ఛైర్మన్ రఫాని కోరారు. టిడిపి మున్సిపల్ ప్రతిపక్ష



నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎటువంటి అధికారం లేకుండా ఓ వ్యక్తి సచివాలయం కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తూ అడ్మిన్ పేరుతో సచివాలయ ఉద్యోగులతో సమావేశాలు ఎర్పాటు చేయడం,అధికారుల సమావేశాలలో పాల్గొంటున్నారని ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని గంగా శ్రీనివాసరావు కోరారు.

ఈ సందర్భంగా స్పందించిన మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు ఈ విషయం తన దృష్టికి రాలేదని, పిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటానని తెలిపారు. టిడిపి కౌన్సిలర్ కొత్త కుమారి, కూనల ప్రమీల, పాములపాటి శివకుమారి తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారు. కొత్త కుమారి మాట్లాడుతూ తన వార్డులో ఎప్పటినుంచో యాదవుల బజారు రోడ్డు వేయాలని, అదే బజారులో మున్సిపల్ ట్యాప్‌లు రోడ్డుపైకి వచ్చి ప్రమాధభరితంగా మారాయని అమృత పథకంలో భాగంగా ఇన్నర్ కనెక్షన్‌ల పని చేయవలసి ఉన్నా గడిచిన నాలుగేళ్లుగా



ఎందుకు చేయడంలేదని సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా భాగ్యలక్ష్మి రైస్‌మిల్ బజారులో రోడ్డు కల్వర్టులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సమస్యను కౌన్సిల్ దృష్టికి ఎన్నిసార్లు తీసుకువచ్చినా పరిష్కరం చేయకపోవడం శోచనీయమని అన్నారు. జనరల్ ఫండ్‌లేదని కుంటిసాకులు చెప్తున్నారని, కానీ తన వార్డులోనే ఎటువంటి ప్రజా అవసరాలులేని ప్రాంతంలో వ్యాపార అవసరాల కోసం మాత్రం మురుగుకాలువలు, కల్వర్టులు నిర్మాణం చేశారని, వాటిని నిదులు ఎక్కడినుండి వచ్చాయని నిలదీశారు. కనీసం ప్రజాప్రతినిధులం అనే గౌరవం లేకుండా తమ దృష్టికి రాకుండానే అధికారులు చేయడం ఏమిటని కుమారి మండిపడ్డారు. మరో టిడిపి కౌన్సిలర్ కూనల ప్రమీల మాట్లాడుతూ టిడిపి గెలిచిన వార్డులలో ఎటుమీరు అభివృద్ధి చేయరు కనీసం పారిశుధ్య నిర్వహణకు కావలసిని పుష్‌కార్ట్ కూడా ఎర్పటుచేయరా అని ప్రశ్నించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో చెత్త నిలువలు పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదముందని శివకుమారి తెలిపారు. వైసిపి కౌన్సిలర్ కోటానాయక్ మాట్లాడుతూ తన వార్డు పరిధిలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికావడంలేదని ఆరోపించారు. పలు సమస్యల ప్రస్తావన అనంతరం మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు మాట్లాడుతూ నిధుల కొరత వల్ల నిర్మాణపనులు ఆలశ్యం అవుతున్నాయని, దీంతోపాటు గతంలోఆరోగ్యకేంద్రానికి రూ 90లక్షలు కేటాయించగా, ప్రస్తుతం మరిన్ని సౌకర్యాల నిమిత్తం రూ1.10కోట్లకు పెంచారని తెలిపారు. మున్సిపల్ కమీషనర్ తెలిపిన సమాధానికి కౌన్సిలర్ కోటానాయక్ తీ వ్రంగా మండిపడ్డారు. ఎస్సీ,ఎస్టీ ఏరియాలో ఉన్న ఈ ఆరోగ్యకేంద్రం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపికి చెందిన బిట్రా రాజేంద్ర, మాధవిరెడ్డి తదితరులు మాట్లాడుతూ అధికార పార్టీలో ఉండికూడా ఏమి ఉపయోగం అన్నారు. కనీసం గడపగడప నిధులతో జరుగుతున్న పనులైనా ఇంతవరకు ప్రారంభానికి నోచుకోకపోవడం పోవడం దురదృష్టమన్నారు. వార్డులలో ప్రజలు అడిగిన చిన్నచిన్న పనులకు కూడా చేయలేకపోతున్నామని అన్నారు. 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ తమ వార్డుల పరిధిలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నా కనీసం శిలాఫలకాలు వేయడంలేదని అరోపించారు. దీనిపై మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని స్పందిస్తూ అధికారుల తీరుపై మండిపడ్డారు. కౌన్సిలర్లు అంటే లెక్కలేదా అని అదికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. శిలాఫలకాల ఎర్పాటుకు చర్యలు తీసుకొని ఆయా వార్డుల కౌన్సిలర్లుకు ప్రోటోకాల్ ప్రకారం తెలియచేయాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సభ్యలను ఉద్దేశించి రఫాని మాట్లాడుతూగత వారంరోజులుగా అనారోగ్యం కారణంగా కొన్నిపనులు ఆలశ్యం అయిందని, త్వరలోనే మున్సిపాలిటికి అభివృద్ధి పనలు నిమిత్తం రూ 10కోట్లు ప్రభుత్వం నుంచి అందే అవకాశం ఉందని తెలిపారు. ఈ నిధులతో పట్టణ సమగ్రాభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని ఛైర్మన్ తెలిపి సమావేశాన్ని ముగిస్తున్నట్లు ప్రకటించారు.

## 29న పేటలో సామాజిక సాధికార బస్‌యాత్ర

చిలకలూరిపేట,జనవరి27,ప్రభాతవార్త: దేశచరిత్రలో సామాజిక న్యాయాన్ని, ధర్మాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని వైసిపి కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు అన్నారు. శనివారం వైసిపి కార్యాలయంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 29 సోమవారం చిలకలూరిపేటకు సామాజిక సాధికార బస్‌యాత్ర రానున్నదని తెలిపారు. ఈ బస్‌యాత్రలో నియోజకవర్గ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సోమవారం మద్యాహ్నం రెండు గంటలకు ఈ బస్‌యాత్ర కొత్త వ్యవసాయ మార్కెట్‌యార్డ్ వద్దకు వస్తుందని అక్కడినుంచి పాదయాత్రగా జాతీయ రహదారిమీదుగా ఎన్ఆర్‌టి సెంటర్, సబ్‌రిజిష్టార్ కార్యాలయం, రూరల్ పోలీస్‌స్టేషన్, కళామందిర్ సెంటర్‌వరకు జరుగుతుందని అన్నారు. కళామందిర్ సెంటర్ వద్ద బహిరంగసభ నిర్వహిస్తారని అన్నారు.

పాదయాత్ర మద్యలో అంబేద్కర్ విగ్రహనికి, మాజీముఖ్యమంత్రి, వైఎస్ఆర్, మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య, డాక్టర్ జాన్‌డేవిడ్, పొట్టి శ్రీరాములు విగ్రహలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారని రాజేష్‌నాయుడు తెలిపారు. ఈ యాత్రలో ముఖ్య అతిధులుగా జిల్లా వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, శాసనమండలి సభ్యుడు, కృష్ణ,గుంటూరు,ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, పల్నాడుజిల్లాలోని శాసన సభ్యులు, పార్టీకి చెందిన ఎస్సి,ఎస్‌టి,బిసి, మైనారిటి ముస్లిం నేతలు పాల్గొంటారని రాజేష్‌నాయుడు వివరించారు.

## మెగాస్టార్ చిరంజీవికి 'పద్మవిభూషణ్' పట్ల సంబరాలు

మంగళగిరి,జనవరి 27,ప్రభాతవార్త : కేంద్ర మాజీమంత్రి మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు రావడం పట్ల చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో కాజాలోని టోల్‌గేట్ వద్ద గల ఆయన కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు.



అభిమానులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి,అనంతరం ఆమోదిని అనాధ శరణాలయంలో పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఆయన ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంక్ కార్యక్రమాలతో పాటు కరోనా సమయంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు,ఆక్సిజన్ సిలిండర్ల సరఫరా ద్వారా ప్రాణాలు కాపాడటం వంటివి ఎప్పుడూ మర్చిపోలేమన్నారు.ఆయా సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఇప్పటికే అనేక అవార్డులు వచ్చాయన్నారు.తాజాగా పద్మవిభూషణ్ అవార్డు రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని తెలిపారు.కార్యక్రమంలో చిరంజీవి యువత నాయకులు,జన సైనికులు పాల్గొన్నారు.

## బిసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

తాడేపల్లి, జనవరి 27,ప్రభాతవార్త : మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయం గణతంత్ర దినోత్సవ వేడుకలను గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు హాజరై జాతీయజెండాను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగం జనవరి 26, 1950నుంచి అమల్లోకి వచ్చిందని,ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర ఫలాలు ఈనాటికి సమాజంలో అన్ని వర్గాలకు సమానంగా అందడం లేదన్నారు.పేదలు,బడుగులకు సమన్యాయం జరగాలంటే బీసీలు మిగతా ఎసీ స్,ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని ఫూలే,అంబేద్కర్‌ల ఆశయసాధనకు ఐక్యంగా కృషిచేసి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జ్ దానా గౌడ్,నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్,యువజన అధ్యక్షులు ఆలా శివాజీ,పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ,సెక్రటరీ ఎనుముల నరసింహారావు,దామర్ల నారాయణ,కాట్రు ధనుంజయ్,జంజనం వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## 'డాక్టర్ అనూష వైద్యసేవలు అభినందనీయం'

మంగళగిరి, జనవరి 27,ప్రభాతవార్త : మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రోగులకు విశిష్టసేవలు అందిస్తూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో అత్యధిక ఓపి సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పి.అనూషను స్థానిక గంగాభగీరథ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు, నాయకులు దుశ్శాలువా ,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాసేవే జీవిత లక్ష్యంగా భావించి అంకితభావంతో పేదలకు సేవ చేస్తున్న డాక్టర్ అనూషను ప్రభుత్వం గుర్తించి పురస్కారంతో గౌరవించడం అభినందనీయమన్నారు.గత ఏడాది హెల్త్ సెంటర్‌కు రాష్ట్రంలోనే తొలి ఎనా క్స్ గుర్తింపు పొందిన అర్బన్ హెల్త్ సెంటర్‌గా తీసుకురావడానికి ఆమె చేసిన కృషిని ఆయన కొనియాడారు.కష్టపడి ఎంబిబిఎస్ పట్టా సాధించి చిన్న వయసులోనే వైద్యవృత్తిలో పలువురి ప్రశంసలు పొందుతున్న యువ వైద్యురాలు డాక్టర్ అనూషను ప్రస్తుత మెడిసిన్ చదివే విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.డాక్టర్ అనూష భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని,తమ సంఘం సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు.కార్యక్రమంలో గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం నాయకులు జుట్రూ ఏడుకొండలు,కర్నాటి శివసత్యనారాయణ,గండికోట రాజారావు,ముద్రబోయిన సుబ్బారావు,దుంపల నరసింహారావు,నంధ్యాల గోపాలకృష్ణ,హెల్త్‌సెంటర్ సూపర్‌వైజర్ జయలక్ష్మీ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వీరాంజనేయస్వామివారికి హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త: టెంపుల్ సిటీగా, దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో హైకోర్టు సీనియర్ జడ్జి జి.నరేందర్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన జడ్జి నరేందర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జడ్జి నరేందర్‌కు తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, దేవాలయ కార్యనిర్వాహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో అర్చక స్వాములు జడ్జి గోత్రనామాలతో విశేషార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆరవ అదనపు జిల్లా జడ్జి బాలాజీ, పొన్నూరు ఇన్‌ఛార్జ్ పి.రమాదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వర్గస్, న్యాయవాది బొనిగల రాజారావు, సూపరిటెండెంట్లు హరీష్‌బాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ఈసీ మెంబర్‌గా బాపనపల్లి

పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త: ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి, ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేసిన బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావును 2024-25సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడిగా(ఈసీ) ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుంటూరులో జరిగిన కార్యక్రమంలో బాపనపల్లికి మహాసభ అధ్యక్షుడు చిన్న రామ సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. నియామక పత్రాన్ని అందజేశారు. బాపనపల్లి లోగడ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా, శ్రీ సహస్రలింగేశ్వర స్వామి దేవాలయం ఛైర్మన్‌గా విధులు నిర్వహించారు. ఏ పదవిలో పని చేసినా అంకితభావంతో, చిత్తశుద్ధితో పనిచేసి మా బాపనపల్లి అనే విధంగా పరిపాలన చేసిన మంచి ఖ్యాతి గడించారు. ఇప్పటికీ రాష్ట్రస్థాయిలో ఉన్న ఆర్యవైశ్య సంఘాలు వారి సమస్యల పరిష్కారానికి బాపనపల్లిని సంప్రదిస్తూండడం విశేషం. ఈ సందర్భంగా బాపనపల్లిని జిల్లా ఉపాధ్యక్షుడు అవ్వారు వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, లింగమల్లి మోహనకృష్ణ, తాత రాజేంద్రప్రసాద్, కూనల సాయిబాబు, సుగ్గుల గంగాధరరావు, బొలిశెట్టి రోశయ్యగుప్తా, తాటికొండ రామకృష్ణ, ఆలపాటి



## అపరిష్కృత సమస్యకు పరిష్కారం

పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త: ఎన్నో ఏళ్ళ నుంచి అపరిష్కృతంగా వున్న సమస్యకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య జోక్యంతో పరిష్కారం అభించిందని రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా అన్నారు. 25వ వార్డులోని సర్వే నెం.425/1 మూడెకరాల స్థలంలో ఎంతో మంది నివాసాలు ఏర్పాటు చేసుకొని నివశిస్తున్నారు. అయితే ఈ సర్వేనెంబర్ వక్ఫ్‌బోర్డులో ఉన్నట్లు రికార్డుల్లో ఉండడంతో ఈ ప్రాంతంలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్థలాలు విక్రయించుకోవాలంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వక్ఫ్‌బోర్డు కింద ఉండడంతో సమస్య పరిష్కారం కాక ప్రజలు అల్లాడుతున్నారు. ఈ విషయాన్ని అంజుమన్ కమిటి దృష్టికి తీసుకెళ్ళడంతో తహాశీల్దార్, జిల్లా కలెక్టర్,వక్ఫ్‌బోర్డు, మైనార్టీ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం వక్ఫ్‌బోర్డు అధికారులు సదరు సర్వే నెంబరులో తొమ్మిది సెంట్లు మాత్రమే వక్ఫ్‌బోర్డుకు సంబందించిందని,మిగిలిన దానితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పడంతో సమస్య పరిష్కారం అయింది. మైనార్టీ కమీషన్ సభ్యులు వక్ఫ్‌బోర్డు సిఈఓ ఇంతియాజ్ అహ్మద్‌ను కలిసి సబ్ రిజిస్ట్రార్‌కు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. దీంతో మరో రెండు మూడు రోజుల్లో స్థానిక కార్యాలయాలకు ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము), వైకాపా పట్టణాధ్యక్షుడు ఎంఏ మహమ్మద్, నూర్ మసీదు కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## పారిశుద్ధ్య కార్మికులకు రూ.1.25లక్షల చేయూత

పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతలపూడి గ్రామ పంచాయితీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా జీవిస్తున్న కార్మికులకు ఎన్నారై రావిపాటి ఉదయ్‌కుమార్, చిగురుపాటి సుబ్బారావులకు రూ.1.25లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఇటీవల పలు మార్లు ధర్నాలు చేయడం, వివిధరకాలుగా ఆందోళనలు చేపట్టారు. చింతలపూడి గ్రామ పంచాయితీని పురపాలక సంఘంలో కలపడంతో ఈ పంచాయితీకి ఎన్నికలు జరగలేదు. అయితే తర్వాత కొన్ని కారణాల వల్ల ఆ ప్రక్రియకు బ్రేక్ పడింది. దీంతో గ్రామానికి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. కార్మికులకు జీతాలు చెల్లించేందుకు డబ్బులు లేవు. మునిసిపల్ అధికారులు పట్టించుకోలేదు. కార్మికులను ఆదుకొనేందుకు రావిపాటి ఉదయ్‌కుమార్, చిగురుపాటి సుబ్బారావులు వారి బంధువులు ఎన్నారై కావడంతో వారితో మాట్లాడి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా చిగురుపాటి సుబ్బారావు, ఉదయ్‌కుమార్‌లు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం పారిశుద్ధ్యకార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని వారు కోరుతున్నారు.



## ఇరువురు అధికారులకు ఉత్తమ అవార్డులు

పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త: మండల పరిధిలోని మన్నవ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ బి.శివగోపాల్‌కు ఉత్తమ డాక్టర్‌గా జిల్లా కలెక్టర్ జి.వేణుగోపాల్‌రెడ్డి అవార్డును అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జగనన్న ఆరోగ్య రక్షా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం, ఇంటి ముంగిటకే డాక్టర్ కార్యక్రమాన్ని





విజయవంతంగా నిర్వహించి ప్రజల మెప్పు పొందడంతో ఉత్తమ డాక్టర్ అవార్డును అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న గోవర్ధనం రఘునాథ చక్రవర్తి ఉత్తమ సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపికై జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకొన్నారు. సబ్ రిజిస్ట్రార్ పట్టణంలోని టిడ్కో లబ్దిదారులకు ప్రభుత్వం అందజేసిన ఇళ్ళ(ప్లాట్ల)ను సకాలంలో రిజిస్ట్రేషన్ చేసి లబ్దిదారుల ప్రశంసలు కూడా అందుకొన్నారు. ఈ ప్రాంతంలో ఉత్తమ సబ్ రిజిస్ట్రార్‌గా సేవలందించడంలో చక్రవర్తి కృతకృత్యుడయ్యారు. ఈ సందర్భంగా పలువురు పుర ప్రముఖులు చక్రవర్తికి అభినందనలు తెలిపారు.

## బాషాకు మాజీమంత్రి కన్నా పరామర్శ



సత్తెనపల్లి, జనవరి 27 ప్రభాతవార్త : పట్టణంలోని 8వ వార్డుకు చెందిన షేక్.బాష అనారోగ్యంతో బాధ పడుతున్నారు. సమాచారం తెలుసుకున్న మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ శనివారం వారి ఇంటికి వెళ్ళి బాషాను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కన్నా వెంట నాయకులు చౌట శ్రీనివాసరావు, జానీబాబు, సురేష్, శ్యామ్, గుజ్జర్లపూడి చంద్రకాంత్, స్టాలిన్, బొల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన డాక్టర్ సింగరాజు సాయికృష్ణ

సత్తెనపల్లి, జనవరి 27 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని కుంకలగుంట గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ శనివారం తెలుగుదేశంపార్టీలో చేరారు. గుంటూరు జిల్లా మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్, అంకాల రాంబాబు, గుజ్జర్లపూడి సతీష్, జి.సత్యనారాయణ, ఆదమ్, మాజీ ఎంపిటిసి మిరియాల వెంకటేశ్వర్లు, చౌటపాపాయపాలెం వార్డు మెంబర్ మర్రి శ్రీలక్ష్మి, అనుపాలెం నాయకులు రాయ చంద్రశేఖర్‌రెడ్డి, కోటనెమలిపురి గ్రామం నుండి ఆనందరావులు టిడిపిలో చేరారు. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీ కండువాలను కప్పుకొని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సత్తెనపల్లిలో ఘనంగా సీతారామశాస్త్రి 54వ వర్ధంతి

సత్తెనపల్లి, జనవరి 27 ప్రభాతవార్త : సత్తెనపల్లి మాజీ సర్పంచ్, వామపక్ష వాది చతుర్వేద సీతారామశాస్త్రీ 54వ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు నరిశేటి వేణుగోపాల్, సిపిఎం నాయకులు గద్దె చలమయ్యలు మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల సాధనకై శాస్త్రీ పోరాటం చేశారని తెలిపారు. జీవితాంతం నమ్మిన ఆశయాలు, సిద్ధాంతాల కోసం పోరాడారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తనవంతు పాత్ర పోషించారన్నారు. పార్టీ నాయకులు షేక్.చాంద్‌బాషా, సయ్యద్ పెద్ద కరిముల్లా, మాదంశెట్టి వేదాద్రి, కంభాల శ్రీనివాస్, నరిశెట్టి తాండవ కృష్ణ, సాధు ప్రసాద్, షరీఫ్, శివ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## భాష్యంలో స్పోర్ట్స్ మీట్

సత్తెనపల్లి, జనవరి 27 ప్రభాతవార్త : భాష్యం పాఠశాలలో స్పోర్ట్స్ మీట్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ దాసరి కోటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆరోగ్యవంతమైన సమాజం రూపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. విద్యార్థి దశలోనే బాల బాలికలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. భాష్యం పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించడం సంతోషమన్నారు. చక్కని సమాజాన్ని అందరం నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. జేఈవో ఎం.హృదయ్‌రాజ్, హెచ్‌ఎం వి.భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 'బెల్లం వ్యాపారులు లావాదేవీలు సమర్పించాలి'

మాచర్ల, జనవరి 27 ప్రభాతవార్తః బెల్లం వ్యాపారులు ప్రతి రోజూ తమ వ్యాపార లావాదేవీలను సమర్పించాలని సెబ్ సీఐ కిషోర్ అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం ఆయన బెల్లం వ్యాపారులతో సమావేశమయ్యారు. సారా విక్రేతలకు బెల్లం విక్రయించడం నేరమన్నారు. లైసెన్సు కలిగిన వ్యాపారులు మాత్రమే బెల్లం విక్రయించాలన్నారు. 5 కేజీలకు మించి బెల్లం



విక్రయిస్తే సదరు విక్రయదారుని ఆధార్, ఫోన్ నంబరును తీసుకోవాలన్నారు. బెల్లంను అనుమతించిన అవసరాలకే విక్రయించాలన్నారు. అనుమానిత కొనుగోలుదారుల సమాచారాన్ని సెల్ః 8520087777లకు అందించాలన్నారు. సీఐ వెంట ఎస్ఐ ప్రభాకర్ ఉన్నారు.

## వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో మెగా నేత్ర శిబిరం

మాచర్ల, జనవరి 27 ప్రభాతవార్తః పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో శనివారం వాసవీక్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యాన ఉచిత మెగా నేత్ర శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ



ఎస్ఐ సౌందర్యరాజన్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి విచ్చేసిన ప్రజలకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యదర్శి పందిరి నరసింహారావు, వాసవీ జిల్లా ఆఫీసర్ తిరువీధి వెంకట నాగేశ్వరరావు, చందోలు నాగేశ్వరరావు, పోలిశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. పందిరి కనకయ్య, భార్వతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు నరసింహారావు సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేశారు.

## 'సెబ్' అధికారుల దాడులు

మాచర్ల, జనవరి 27 ప్రభాతవార్తః మండలంలోని చింతలతండా గ్రామంలో శనివారం మాచర్ల సెబ్ అధికారులు దాడులు జరిపారు. నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన బెల్లంఊటను 300 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో సెబ్ సీఐ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.



## టీడీపీలో చేరిన బ్రహ్మనాయుడు

మాచర్ల, జనవరి 27 ప్రభాతవార్తః కాపు జేఏసీ మాచర్ల నియోజకవర్గ అధ్యక్షుడు పసుపులేటి బ్రహ్మనాయుడు శనివారం టీడీపీలో చేరారు. టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న మస్తాన్‌వలి

విజయపురిసౌత్, జనవరి 27 ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విజయపురిసౌత్ పోలీసు స్టేషన్లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్సై)గా విధులు నిర్వహిస్తున్న షేక్ మస్తాన్‌వలిని ఉత్తమ సేవ అవార్డు వరించింది. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రవిశంకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా విజయపురిసౌత్ ఎస్సై డి.వెంకట కొండారెడ్డి, పోలీసు సిబ్బంది మస్తాన్‌వలిని అభినందించారు.



## ఆర్‌సీసీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో యవ్వనస్థులకు అవగాహన సదస్సు

కారంపూడి, జనవరి 27 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని ఇందిరానగర్ మండల పరిషత్ పాఠశాల ఎదురుగా ఉన్న క్రీస్తు పునరుత్థాన సంఘం చర్చిలో ఆర్సీసీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో యౌవనస్థులకు అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. హైదరాబాదుకు చెందిన పాస్టర్లు అనిల్‌కుమార్, రాజ్‌కుమార్, పాల్‌ప్రభాకర్, చర్చి పాస్టర్ సైమన్ ప్రసంగించారు. యౌవనస్థులు కాలానికి అనుగుణంగా నడచుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో సమాజంలో మార్పు కోసం కృషి చేయాలన్నారు. చర్చిలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు శ్రీనివాసరావు, ప్రభు, లోకేష్, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న కాలనీలో పేదల ఇళ్లకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు

కారంపూడి, జనవరి 27 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ పేదలకు ఇచ్చిన జగనన్న కాలనీవాసులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమం శనివారం నుండి అమలులోకి వచ్చిందని తహశీల్దారు శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. మండలంలో మొదటి విడత 2150 మందికి ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చారని, రెండో విడతలో 145 మందికి పట్టాలు అందించామన్నారు. లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ స్థానిక గ్రామ సచివాలయాల్లో జరుగుతందన్నారు. రిజిస్ట్రార్‌గా పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులకు అనుకూలమైన వ్యక్తి వీఆర్వో సాక్షులుగా అధికారులు ఉంటారని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవవాలని తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. జగనన్న కాలనీ వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.



## వివేకానందలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కారంపూడి, జనవరి 27 ప్రభాతవార్త: స్థానిక సిబిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శ్రీవివేకానంద హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు విశాలాక్షి మాట్లాడుతూ మనం పూర్తిస్వేచ్ఛను సాధించామనే దృక్పథంతో మరల జనవరి 26న రిపబ్లిక్‌డే జరుపుకుంటామని, రిపబ్లిక్‌డే అనగా పూర్తి స్వాతంత్ర్యం తెచ్చుకున్న దినమును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. జాతీయ గీతం ఆలపించేటప్పుడు గుండెల్లో నుంచి రావాలని, మన జాతీయ గీతాన్ని, మన భారతదేశపు జెండాని గౌరవించాలని, మన దేశాన్ని గురించి ఇతర దేశాలు కూడా మాట్లాడుకునేలా మనమంతా కృషి చేయాలని, భారతదేశంలో పుట్టిన మనమంతా గర్వంగా ఉండాలన్నారు. విద్యార్థులంతా విద్యార్థి దశ నుంచే దేశభక్తిని అలవాటు చేసుకోవాలని, మీరంతా ఉత్తమ విద్యార్థులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ కేతిపల్లి ప్రవీణ్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

**బాలభాను విద్యాలయంలో** ..మండల కేంద్రమైన కారంపూడి బాలభాను విద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ కె.మల్లేశ్వరి త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ప్రాశస్త్యాన్ని వివరించారు. దేశభక్తిని, మంచితనాన్ని, క్రమశిక్షణను విద్యార్థులు అలవర్చుకోవాలని, సేవాభావం కలిగి ఉండాలని కరస్పాండెంట్ సి.శివానందం సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్లు విష్ణుప్రియ, సత్య, శైలజ, రేఖ, నాగలక్ష్మి, లలిత, గౌరి, ఊర్మిళ, షాకీరా, జ్యోతిర్మయి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్‌కు పద్మవిభూషణ్ పట్ల హర్షం

పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త: మెగాస్టార్ చిరంజీవి(కొణిదెల శివశంకర వరప్రసాద్) పద్మవిభూషణ్ వరించడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారతదేశం రెండవ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ ప్రకటించడంతో ఎంతో అభినందనీయమని పలువురు స్పష్టం చేశారు. పద్మవిభూషణ్ పురస్కారానికి చిరంజీవి నిజంగా అర్హులని చెప్పారు. పట్టణంలోని తెలగపాలెం రామమందిరం వద్ద యస్వంత నాయుడు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాసరావు, మిరియాల చంద్రకాంత్, తోట నాగరాజు, గమిడి కృష్ణ, జడ అవినాష్, ఎస్.ఎసిఆర్ పెద్దబాబు, జనసేన పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, దేశంశెట్టి సూర్య,మెగా ఫ్యామిలీ అభిమానులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



# విశాఖలో బీచ్ పర్ఫెక్ట్ విత్ 'మిస్ ఫర్ఫెక్ట్' క్యాంపెయిన్

పరిశుభ్రతపై అవగాహన కల్పించే ఓ ప్రత్యేక కార్యక్రమంలోభాగమయ్యేందుక హీరోయిన్ లావణ్యా త్రిపాఠిముందుకు రాబోతున్నారు.డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కొత్త వెబ్‌సిరీస్ మిస్ పర్ఫెక్ట్‌లో కీ రోలన చేసిన అభిజ్ఞ పుతలూరుతోకలిసి లావణ్య త్రిపాఠి ఆదివారం వైజాగ్ వైఎంసిఏ బీచ్‌లో బీచ్ పర్ఫెక్ట్ విత్ మిస్ పర్ఫెక్ట్ క్లీనింగ్ క్యాంపెయిన్‌లో పాల్గొననున్నారు.. ఈనెల 30 జాతీయ పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఉదయం 7.30 గంటలకు ఈ కార్యక్రమాన్ని లోకల్



ఎన్జీఓ, వైజాగ్ వలంటీర్స్‌తోకలిసి లావణ్యాత్రిపాఠి ప్రారంభించనున్నారు. ఈనెల 30నుంచి నాలుగు వారాలపాటు ఈ క్లీనింగ్ క్యాంపెయిన్ కొనసాగనుంది.. ఫిబ్రవరి 2న నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానున్న మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌లో మిస్ లావణ్య క్యారెక్టర్‌లోనటించింది లావణ్య త్రిపాఠి.. మిస్ లావణ్యకు క్లీన్ నెస్ అంటే ఇష్టం. ఇల్లు నీట్‌గా లేకుంటే ఆమె ఊరుకోదు.. వెంటనే రంగం లోకి దిగి మొత్తం శుభ్రం చేస్తుంది. కేవలం రీల్ లైఫ్‌లోనేకాదురియల్ లైఫ్‌లోనూ పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'లో కొత్తదనం....

యంగ్ ప్రొడ్యూసర్గా టాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంటున్నారు ధీరజ్ మొగలినేని.. ఆయన సుహాస్ హీరోగా జీఏ2 పిక్చర్స్ , మహాయన మోషన్‌పిక్చర్స్ , ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు.. ఈసినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహించారు. అంబాజీ పేట మ్యారేజి బ్యాండు సినిమా ఫిబ్రవరి 2న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత ధీరజ్ మొగిలినేని మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

లాక్‌డౌన్ తర్వాత దర్శకుడు దుశ్యంత్ నాకు ఈ సినిమా కథను చెప్పాడు.. తన జీవితంలో జరిగిన కొన్ని రియల్ ఇన్సిడెంట్స్‌తో రాసుకున్నాడు.. స్టోరీ చాలా బాగుందని అన్పించింది.. దుశ్యంత్ చెప్పిన కథలోని ఎలిమెంట్స్ సహజంగాఉండి ఆకట్టుకున్నాయి.. ఈసినిమా కథ ఎలా సహజంగా ఉందోఅలాగే కాస్టింగ్ ,లొకేషన్స్ ఉండాలని ప్లానింగ్ చేసుకున్నాం.. ప్రీప్రొడక్షన్ పనులకుకావాల్సిన టైమ్ తీసుకుని సినిమా షూటింగ్ బిగిన్ చేశాం.. ట్రైలర్ చూసి మా సినిమాలో కులాల గురించి డిస్కషనన ఉంటుందేమో అనుకుంటున్నారు. కానీ అలాంటిదేమీ ఉండదు.. ఊరిలో జరిగే కథ కాబట్టి సహజంగా పెద్ద కులాలు, చిన్న కులాలు ఉంటాయి.. అంతేగానీ ఒక కులాన్నికించపరచటం గానీ, మరోకులాన్ని గొప్పగా చూపించటం గానీ చేయలేదు.



మొదట్లో ఇది కామెడీ మూవీ అనుకున్నారు. పాటలు రిలీజ్ చేశాక ఇది లవ్‌స్టోరీ కావొచ్చని అన్నారు. ట్రైలర్ చూశాక సీరియస్ సబ్జెక్టు అని రివీల్ అయ్యింది, సుహాస్ కలర్ ఫొటో లాంటిమూవీ చేశాడు.. పెద్ద హీరోల సినిమాల్లో కమెడియన్‌గా, విలన్‌గా, క్యారెక్టర్ నటుడిగా చేశాడు.. తన నెక్స్ట్ మూవీ అంబాజీపేట మ్యారేజి బ్యాండు అవ్వాలని సుహాస్‌కోరకున్నాడు.. అలాగే ఎంతో కమిట్‌మెంట్‌తోకష్టపడి నటించాడు. సుహాస్ పెర్ఫామెనన ఎంత బాగుంటుందో స్క్రీన్ మీద చూస్తారు.. మేం కూడ అతన్ని ఓ సీరియస్ సబ్జెక్టులోనే చూపించాలని అనుకున్నాం.

మా సినిమా ద్వారా ఎలాంటి సందేశం చెప్పటం లేదు. ఇలా ఉండాలని సూచించటం లేదు. ఒక ప్రాంతంలో జరిగిన రియల్ ఇన్సిడెంట్స్‌ను అలాగే సినిమాగా తెరకెక్కించి చూపిస్తున్నాం... ఇది మంచీ ఇది చెడు..ఇలా మారిపోండి..అని ప్రేక్షకులకు చెప్పాలని అనుకోవటం లేదు. అంబాజీ పేట మ్యారేజిబ్యాండ్ ఒక ప్రేమకథ మాత్రమే కాదు. ఇందులో లవ్ అనేది ఒక ఎలిమెంట్ మాత్రమే. సుహాస్ అక్క క్యారెక్టర్‌లో స్కూల్ టీచర్‌గా శరణ్య ప్రదీప్ నటించింది.. ఆమెది కథలో కీరోల్ కథలోని ప్రధాన భాగం ఆమె క్యారెక్టర్ చుట్టూ సాగుతుంది.. శరణ్య క్యారెక్టర్ ద్వారా స్టోరీలోని కొన్ని అంశాలను చెప్పాం. హీరోయిన్‌గా పేరునన వారిని తీసుకుంటే కమర్షియల్ ఫీల్ వస్తుందేమో అనుకుని కొత్తవాళ్లకోసం ఆడిషన్ చేశాం. శివానీ హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్‌కు వచ్చింది. అయితేఆమె పెర్ఫామెన్స్ చూసి హీరోయిన్‌గాతీసుకోవచ్చు అని డైరెక్టర్ అన్నారు. అలా మళ్లీ ఆమెను పిలిచి హీరోయిన్‌క్యారెక్టర్‌కు ఆడిషన్ చేశారు. చాలా బాగా చేస్తుందనే కాన్ఫిడెన్స్ రావటంతో హీరోయిన్‌గా తీసుకున్నాం. మేం అనుకున్నట్టే తన రోల్ బాగా ప్లేచేసింది. గీతా ఆర్ట్స్‌లో చాలా పెద్ద పెద్ద కమర్షియల్ సినిమాలుచేస్తుంటారు. మేం ఈ మూవీని డిజైన్ చేసిందే కొత్తదనం కన్పించాలని,, గీతా ఆర్ట్స్ గుడ్‌విల్ కాపాడేలా ఉంటూనే ఒక ఫ్రెష్‌నెసన , కొత్తవాళ్లతోసినిమా చేశాం.. మా సినిమాకు శేఖర్ చంద్ర మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆయన చేసిన బ్యాగ్రౌండ్ స్కోర్ కూడ ఆకట్టుకుంటుంది.. వెంకటేష్ మహాను ప్రెజెంటర్‌గా ఉంచి మేం నిర్మించాం..ప్రస్తుతం రష్మిక మందన్నతో ది గర్ల్‌ఫ్రెండన మూవీచేస్తున్నాం... ఈసినిమా 40శాతం షూటింగ్ చేశాం.. ఈ ఏడాదే విడుదల చేస్తున్నాం.. మరోమూడు ప్రాజెక్టులను రెడీ చేసుకుంటున్నాం.. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తాను.



న్యూ ఫోటో లుక్: ఆకాంక్ష పూరి

**కస్తూరి క్రియేషన్స్ అండ్ గోలెనడన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కస్తూరి నిర్మించిన చిత్రం గేమ్ ఆన్... గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈచిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్యమీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు దయానంద్ మీడియాతో మాట్లాడారు.**

## 'గేమ్ ఆన్' రియలిస్టిక్‌గా ఉంటుంది:

స్కూల్ డేస్ నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది.. హ్యాపీడేస్ సినిమా చూశాక అది మరింత ఎక్కువైంది.. ఏంమాయ చేశావే సినిమాచూశాక మేకింగ్ నాచురల్‌గా చేయొచ్చు అన్పించింది.. పూరిజగన్నాద్ గారి స్ఫూర్తితో డైరెక్టర్ కావాలనుకున్నా... అక్కడ నుంచి షార్ట్ ఫిల్స్‌కొన్ని చిత్రీకరించాను.. తర్వాత అన్నపూర్ణ ఫిలిం స్కూల్‌లో కోర్సు చేశాను.. అక్కడే ప్రొడక్షన్, సౌండింగ్‌గురించి నేర్చుకున్నాను.. కొంతమందిరైటర్స్‌తోట్రావెల్ చేశాక మంచి కథ రాయాలనిపించింది.. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలా కాకుండా అన్నీ ఉంటూనే డిఫరెంట్‌గా ఉండాలనుకున్నా... మొదటి చిత్రంతోనే నా మార్క్ ఉండేలా ప్రయత్నించాను.. చచ్చిపోదాం అనుకునే వ్యక్తి జీవితంలోకి ఒక గేమ్ ప్రవేశిస్తే.. అతని జీవితం ఎలా మారింది.. అనేది సినిమాటిక్‌గా చూపిం చాం... ఒక్కొకన టాస్క్ దాటుకూంటూ ముందుకు వెళ్తాడు. ఇలాంటి టాస్క్‌లు తొమ్మిది ఉంటాయి.. సెకండాఫ్‌లో వచ్చే టాస్క్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఒక ట్రోమాలోకి వెళ్లిపోయిన వ్యక్తికి ఈ గేమ్ ఏ విధంగా హెల్ప్ చేసిందనేది మెయిన్ కాన్సెప్ట్. రా రస్టిక్‌గా ఉంటుంది.. యూత్ ను ఎట్రాక్ట్ చేస్తూనే ఫ్యామిలీ ఎమోషన్స్ కూడ చాలా ఉంటాయి.. వాటిని టీజర్ , ట్రైలర్‌లోరివీల్ చేయలేదు.. మధుబాలగారి క్యారెక్టర్ కొత్తగాఉంటుంది.. ఐకానిక్‌గా ఉంటుంది.. ఆదిత్యామీనన్ గారిది చాలా స్మార్ట్ క్యారెక్టర్.. ఇందులో సైకలాజికల్ డాక్టర్‌గా ఆయన నటించారు.. ఆయన యాక్టింగ్‌లోచాలా షేడ్స్ ఉంటాయి. శుభలేఖ సుధాకర్ గారు మరోఇంపార్టెంట్ రోల్ చేశారు. వీరంతా సినిమాకుచాలా ప్లస్ అయ్యారు. నేహా సోలంకి పాత్ర చాలా మాసీగా ఉంటుంది.. సెకండ్ హీరోలా ఆమె పాత్ర ఉంటుంది.. నిర్మాత రవి కస్తూరిగారికి స్క్రిప్టునచ్చి నాకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. క్రియేటివ్ పరంగా ఆయన నాకు చాలా సపోర్ట్‌చేశారు. ఫస్ట్ షెడ్యూల్ అయ్యాక మాలో కాన్ఫిడెంట్ పెరిగింది.. దీంతో సెకండ్ షెడ్యూల్ నుంచి బడ్జెటజన పెంచి ఇంకా బాగా తీయాలనుకున్నాం.. చాలా రియలిస్టిక్‌గా సినిమా సాగుతుంది... ప్రతి ఒక్కరూ చూడాల్సినసినిమా ఇది.. తక్కువ థియేటర్లలో విడుదలైనా నెమ్మదిగా థియేటర్లుపెరిగే అవకాశం ఉంటుందని నమ్మకం ఉంది.. ఇప్పటికే వేసిన కొన్ని ప్రివ్యూలకు మంచి స్పందన వచ్చింది. ఎక్కడా బోర్‌కొట్టకుండా ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా చూడొచ్చు..



# 'రోటి కపడా రొమాన్స్' రిలీజ్ డేట్

హుషారు.. సినిమా చూపిస్త మావ.. మేం వయసుకు వచ్చాం. ప్రేమ, ఇష్క్ కాదల్ , పాగల్ వంటియూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన సంస్థ లక్కీమీడియా అధినేత బెక్కం వేణుగోపాల్ , సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్.. .హర్ష నర్రా, సందీప్ సరోజ్ , తరుణ్,, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖన ,ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల విడుదలచేసిన ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌డోస్ (టీజర్)కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు..



మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్ణయించారు..ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, నలుగురుస్నేహితుల కథ ఇది అన్నారు. వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈచిత్రంలో చూపిస్తున్నామని అన్నారు. నేటి యువతరాన్ని అమితంగా ఆకట్టుకునే ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌లో కుటుంబ ప్రేక్షకులను అలరించే భావోద్వేగాలు కూడ ఉన్నాయి.. అభిరుచిగల నిర్మాత బెక్కంతో కలిసి సృజన్ కుమార్ బొజ్జం ఈచిత్రాన్ని రాజీపడకుండా నిర్మించారు. తప్పకుండా ఈచిత్రం యూత్‌కు ఓ ఫెస్ట్‌లా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

# వచ్చేనెల్లో ..'భ్రమయుగం'

భ్రమయుగం చిత్రం ఈఏడాది ఫిబ్రవరి 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..ఈమేరకు నైట్ షిఫ్ట్ స్టూడియోస్ సంతోషంతో ఉంది.. మలయాళంతోపాటు తెలుగు, తమిల, కన్నడ, హిందీ, భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రం మలయాళ వెర్షన్ ఓవర్సీస్ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ ట్రూత్ గ్లోబల్ ఫిల్మ్స్. కాగా ఈచిత్రం కేరళ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ మిస్టర్ అంటో



జోసెఫ్.. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ జనవరి 26న అన్ని స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌లోవిడుదల చేసిన సౌండ్ ట్రాక్‌తోచలన చిత్ర మార్కెటింగ్ ప్రచారాన్ని చురుగ్గా ప్రారంభించారు. చక్రవర్తి రామచంద్ర, ఎస్.శశికాంత్ నిర్మిసునతన్న భ్రమయుగం చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా షెహనాద్ జలాల్ అందిస్తున్నారు. భ్రమయుగం అనేది మమ్ముట్టి ప్రధాన పాత్రలో రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న మలయాళ చిత్రం.. ఈ బ్యానర్ ప్రత్యేకంగా హారర్, థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించటానికి స్థాపించబడిన సంస్థ . ఈచిత్రం భారీ స్థాయిలోవిడుదల కానుంది.

# 'హ్యాపీ ఎండింగ్' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వరావ్ హీరోయిన్‌గా నటించారు. హమ్స టెక్ ఫిలింస్, సిల్లీ మాక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్‌కుమార్, సంజయ్‌రెడ్డి అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు.. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకానుంది.. ఈసందర్భంగా సినిమా హైలెట్స్‌ను దర్శకుడు కౌశిక్ భీమిడి మీడియాతో పంచుకున్నారు. ఆయన మాటల్లోనే... నేను పెళ్లిచూపులు, వికీ డోనర్ లాంటి న్యూ అప్రోచ్ మూవీస్‌ను ఇష్టపడతాను.. ఒకరోజు మహాభారతం చదువుతుంటే, అందులో చాలా శాపాలు గురించి తెలిసింది.. ఇలాంటి శాపాల్ని ఇప్పటి జనరేషన్ కుర్రాడు ఎదుర్కొంటే ఎలా ఉంటుందనే కాన్సెప్ట్‌తో 'హ్యాపీ ఎండింగ్' కథ మొదలైంది... ఇలాంటి మూవీస్ ఏవైనా తెలుగులో వచ్చాయా? అని ఆలోచించాను.. అప్పట్లో బాలకృష్ణ గారు నటించిన ఒక సినిమా ఉంది కానీ ఈమధ్య ఏదీ రాలేదు.. దీంతో స్క్రిప్టు రైటింగ్ మీద దృష్టిపెట్టాను. పురాణాల నుంచి తీసుకున్న అంశం .. కాబట్టి కథకు ట్రీట్మెంట్ మాత్రం చాలా మోడ్రన్‌గా ఉండాలని అనుకున్నా... అపుడే ఈ జనరేషన్ ప్రేక్షకులకు సినిమాను రీచ్ చేయగలమని బిలీవ్ చేశాను.. కథ బ్రీఫ్‌గా అనుకున్నపుడు సిల్లీ మాక్స్ అనిల్‌గారిని కలిసి నా దగ్గర ఉన్న ఐడియా చెప్పాను.. ఆయనచాలా బాగుందని చెపఇ్ప మళ్లీ మీట్ అవుదాం అన్నారు.. నేను స్క్రిప్టు వర్క్‌లో ఉన్నాను.. ఈలోగా జీ5 కోసం హవాలా అనే వెబ్‌సిరీస్ రూపొందించాను.. అనిల్‌గారు మళ్లీ పిలిచి యష్ అనే యంగ్ హీరో ఉన్నాడు.. మీ కథ చెప్పండి అని పంపారు.. యష్‌నుచూడగానే నాకు చాలా ప్రామిసింగ్‌గా అన్పించాడు.. నా స్టోరీకి సెట్ అవుతాడని నమ్మాను.. యష్‌కు కూడా కథ నచ్చింది..అలా హ్యాపీ ఎండింగ్ ప్రజెక్టు టేకాఫ్ అయ్యింది. ఈ కథను థియేటర్లలో చూపించాలని అనుకున్నాం. వికీ డోనర్ లాంటి మూవీస్ ఐడియా పరంగా అడల్ట్‌గా ఉనాన,,, మూవీ ట్రీట్మెంట్ మాత్రం అందరూ చూసేలా కన్విన్సింగ్‌గా ఉంటుంది. మేం కూడా హ్యాపీ ఎండింగ్.. ను అలా ప్రేక్షకులంతా చూసేలా తెరకెక్కించాలని అనుకున్నాం... ఓటిటి రిలీజ్‌కు వెళ్తే మా సినిమా ట్రైలర్‌ను బట్టి ఆడియెన్స్ ప్రైవేట్‌గా మూవీ



చూస్తారు. బాగుంటే మిగతా వాళ్లకు చెబుతారు.. నా దృష్టిలో సినిమా అంటే థియేటర్‌లో సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి.. అందుకే థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్నాం. ఈ చిత్రం మంచి రొమాంటిక్ డ్రామా అని చెబుతాను. కథలో హీరోకు శాపం ఉంటుంది.. కాబట్టి అది అతనికి ట్రాజెడీ.. కానీ చూసే ఆడియెన్స్‌కు మాత్రం నవ్వుకునేలా ఉంటుంది. ఈసినిమా పోస్టర్‌లో హీరోయిన్స్‌నుచూపించలేదు.. గానీసినిమాలోవాళ్ల క్యారెక్టర్స్ చాలా కీలకంగా ఉంటాయి. నాకు కె.విశ్వనాథ్, శేఖర్ కమ్ములగారి మూవీస్ ఇష్టం. వారి సినిమాలోన్ల లేడీ క్యారెక్టర్స్‌కు ఇంపార్టెన్స్ ఉంటుంది.. అలాగే నేనూ ఈ మూవీలో హీరోయిన్స్‌కు ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్స్ డిజైన్ చేశాను.. చిన్నపుడు ఓ బాబా శాపం పొందిన ఓ యువకుడు ప్రేమలోపడితే... ఎలాంటిపరిణామాలు ఎదుర్కొంటాడు అనేది చూపిస్తున్నాం.. శాపం వల్ల తన పార్టనర్‌తో ఫిజికల్‌గా ఉండలేకపోయినా, అతను వేరే పద్ధతులతో తను ప్రేమను ఆమెపై చూపిస్తాడు.. తన ప్రేయసిన ఎంతగా ప్రేమిస్తున్నాడో తెలియజేస్తాడు.. ఇప్పటిదాకా మన సినిమాల్లో రొమాన్స్, సన్నిహితంగా ఉండటాన్ని ఒకరకంగా చూపించాం.. కానీ హ్యాపీ ఎండింగ్‌లో ఆ రొమాన్స్ డిఫరెంట్‌గా ఉంటుంది... అయితే ఎక్కడా అసభ్యత లేకుండా ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఎంటర్‌టైనింగ్‌తో సినిమా రూపొందించాను..

# దేశంలో 96 కోట్ల మంది ఓటర్లు



న్యూఢిల్లీ, జనవరి 27: దేశంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన ఓటర్ల సంఖ్య 96 కోట్లకు చేరిందని కేంద్ర ఎన్నికల కమిషన్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరిలో మహిళా ఓటర్లు 47 కోట్ల మంది ఉన్నారని ఇసి తెలిపింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 96 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులని పేర్కొంది. ఈ సంఖ్య 2019

## వీరిలో 47 కోట్ల మంది మహిళా ఓటర్లు

సార్వత్రిక ఎన్నికల్లో 91 కోట్లు ఉండగా ప్రస్తుతం దానికంటే 5 కోట్ల అధికం కావడం విశేషం. అలాగే, అర్హులైన ఓటర్లలో 1.73 కోట్ల మంది 18,19 యేళ్ల వయసువారు ఉన్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా 18వ లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం 12 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, దాదాపు 1.5 కోట్ల మంది సిబ్బందిని విధుల్లో నియమించనున్నట్లు ఇసి వర్గాలు వెల్లడించాయి. గతేడాది రాజకీయ పార్టీలకు ఎన్నికల కమిషన్ పంపిన ఓ లేఖ ప్రకారం దేశంలో 1951లో 17.32 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉండగా 1957 నాటికి 19.37 కోట్లు ఉన్నారు. ఇక 2019 నాటికి ఈ సంఖ్య 91.20 కోట్లకు చేరింది. తొలి సాధరణ ఎన్నికల్లో 45 శాతం పోలింగ్ నమోదయింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇది 67 శాతంగా ఉంది. మొత్తం ఓటర్లలో 18 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. కాగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేంద్ర ఎన్నికల కమిషన్ పనితీరుపై ప్రశంసలు కురిపించారు. మన ప్రజాస్వామ్యం విశాలత, ప్రయాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నందుకు ఇసిని అభినందించారు. ఇసి ఇప్పటివరకు 17 పార్లమెంట్ ఎన్నికలు, 400కి పైగా అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించిందని ఆమె పేర్కొన్నారు. కాగా, పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇసి ఓటర్ల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఎన్నికల పండుగ దేశానికి గర్వకారణం అనే ట్యాగ్‌లైన్‌తో దీనిని చేపట్టింది. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ రాజకీయ పార్టీలు విభజన కంటే ప్రేరణ కల్పించే చర్చల్లో పాల్గొనాలని కోరారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లకు ఏర్పాట్లు చేయడం అంత సులభం కాదు. అన్ని రకాల సవాళ్లు ఉన్నప్పటికీ, ఎన్నికల కమిషన్ బృందం ఈ కష్టమైన పనిని నిర్వహిస్తుంది. ఇది మన ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం అని రాష్ట్రపతి అన్నారు. కాగా, మరో నెల రోజుల్లో ఎన్నికలకు షెడ్యూల్ వెల్లడి కానుంది.



## 11 సీట్ల ఫార్ములా ప్రకటించిన

# సమాజ్‌వాదీ పార్టీ

## చర్చలు కొనసాగుతున్నాయన్న కాంగ్రెస్

లక్నో, జనవరి 27: బీహార్ రాజకీయాల్లో తలెత్తిన హైడ్రామా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిపై పోరాటానికి ఏర్పడిన ఇండియా కూటమికి గట్టి దెబ్బగా విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య సీట్ల ఒప్పందంపై అవగాహన కుదిరిన సంకేతాలు వెలువడుతున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 11 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ ప్రకటించారు. 'కాంగ్రెస్‌తో మా స్నేహపూర్వక కూటమి 11 బలమైన సీట్లతో శుభారంభమైంది. గెలుపు ఈక్వేషన్లతో ఈ ట్రెండ్ ముందుకు సాగుతుంది. ఇండియా కూటమి, పిడిఎ వ్యూహం చరిత్రను మారుస్తుంది'అని అఖిలేష్ ట్వీట్ చేశారు.

**కాంగ్రెస్ స్పందన..**

అఖిలేష్ ట్వీట్ వెలువడిన కొద్దిసేపటికే కాంగ్రెస్ స్పందించింది. డీల్ ఇంకా కుదరలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌కు సంబంధించిన అఖిలేష్ యాదవ్, అశోక్‌గెహ్లాట్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వారు కలుసుకుంటారని, చర్చలు ముగిసిన తర్వాతే ఫార్ములా (సీట్ల పంపకం) ఏమిటనేది చెప్పగలమని ఆయన అన్నారు. కాగా, తనకు ఇంకా ఎలాంటి సమాచారం లేదని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ తెలిపారు. సీట్ల పంపకాలపై సమాజ్‌వాదీ పార్టీతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉండగా.. రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్‌డి)తో ఇప్పటికే సీట్ల పంపకాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఖరారు చేసింది. ఆ ప్రకారం ఆర్ఎల్‌డి 7 సీట్లలో పోటీ చేయనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 71 సీట్లు గెలుచుకోగా, సమాజ్‌వాదీ పార్టీ 5 సీట్లు, కాంగ్రెస్-2, ఆర్ఎల్‌డి ఒక సీటు గెలుచుకున్నాయి.

కాగా, పశ్చిమబెంగాల్‌లో 'ఇండియా' కూటమితో పొత్తు లేదని మమతాబెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి పలు ప్రతిపాదనలు ఇచ్చినప్పటికీ వాటిని నిర్ద్వంద్వంగా ఆ పార్టీ తోసిపుచ్చినందున టిఎంసి ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తుందని ఆమె తెలిపారు. మరోవైపు, పంజాబ్‌లోనూ కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని 'ఆప్' ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఇటీవల తెలిపారు.

# పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభణ

## మూడువారాల్లో 200 మంది చిన్నారుల మృతి!

ఇస్లామాబాద్, జనవరి 27: పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభిస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు సుమారు 10వేలకు పైగా న్యుమోనియా కేసులు నమోదయ్యాయి. ఈ మూడు వారాల్లో న్యుమోనియా కారణంగా పంజాబ్ ప్రావిలో 200మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ప్రావిన్సు జనవవరి తేదీ నుంచి ఇప్పటి 10,520 కేసులు నమోదైనట్లు పంజాబ్ ప్రభుత్వం తెలిపింది. మొత్తం 220మంది చిన్నారులు మరణించినట్లు పేర్కొంది. ఐదేళ్ల లోపు వారే. పంజాబ్ రాజధాని లాహోర్‌లో అతిశీతల కారణంగా ఈ మరణాలు సంభవించినట్లు తెలిపింది. ప్రాణాలు కోల్పోయినవారు పోషకాహార లోపంతో చనిపోయినట్లు న్యూమోనియా వాక్సిన్ తీసుకోని వారేనని స్పష్టం చేసింది. దీనికారణంగా ఆపధర్మ ప్రభుత్వం ఉదయం పాఠశాలలు తెరుచుకోవడంపై నిషేధం విధించింది.

# ఒక్కో ఆప్ ఎమ్మెల్యేకు రూ.25 కోట్లు ఆఫర్ చేసింది

## బిజెపిపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ, జనవరి 27: తమ ప్రభుత్వాన్ని కూల్చేయడానికి బిజెపి కుట్రలు చేస్తోందని ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఆఫర్ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. తమ ఎమ్మెల్యేలతో బిజెపి చర్చలు జరుపుతోందని, ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి ముఖ్యమంత్రిని త్వరలో అరెస్టు చేస్తామని బెదిరించిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు వ్యూహరచన చేస్తోందని ఈ మేరకు కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ఢిల్లీలో ఆప్‌కు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలతో బిజెపి ఇటీవల సంప్రదింపులు జరిపింది. కొద్ది రోజుల్లో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తామని తర్వాత ఎమ్మెల్యేలను చీల్చి తమ వైపు తిప్పుకుంటామని చెప్పారు. ఇప్పటికే 21 మంది ఆప్ శాసన సభ్యులతో మాట్లాడాం. మరికొంత మందితోనూ టచ్‌లో ఉన్నాం. అనంతరం ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని కూల్చివేస్తాం. మీరు కూడా మా వెంట రావాలి రూ.25 కోట్లు ఇస్తాం, బిజెపి టికెట్‌పై పోటీ చేయాల్సి ఉంటుంది అని చెప్పినట్లు కేజ్రీవాల్ ఆరోపించారు.

21 మంది ఎమ్మెల్యే లను సంప్రదించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ కేవలం ఏడుగురు ఎమ్మెల్యేలను మాత్రమే సంప్రదించారని ఆప్‌కి అందుబాటులో ఉన్న సమాచారం సూచిస్తోందని, వారందరూ వారి ఆఫర్‌ను గట్టిగా తిరస్కరించారని కేజ్రీవాల్ చెప్పారు. మద్యం కుంభకోణంలో నన్ను అరెస్టు చేయలేక ఢిల్లీలోని మా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి కుట్ర పన్నుతోంది. కానీ వారి ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావు. దేవుడు, ప్రజలు ఎల్లప్పుడూ మాకు మద్దతుగా ఉంటారు.

మా ఎమ్మెల్యేలంతా కూడా గట్టిగానే కలిసి ఉన్నారు. ఈసారి కూడా ఈ వ్యక్తులు తమ దుర్మార్గపు కుట్రల్లో విఫలమవుతారు అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఆప్ చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక తన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజలు ఆప్ పట్ల అపారమైన ప్రేమను కలిగి ఉన్నారని, ఎన్నికల్లో బిజెపిని ఓడించారని అన్నారు. అయితే గతంలోనూ కేజ్రీవాల్ ఇటువంటి ఆరోపణలు చేయడం గమనార్హం.



# తండ్రి కాబోతున్న ముఖ్యమంత్రి

చండీగఢ్, జనవరి 27: రిపబ్లిక్ వేడుకల్లో భాగంగా పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తన వ్యక్తిగత విషయానికి సంబంధించిన గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో తాను తండ్రి కాబోతున్నట్లు చెప్పారు. తన భార్య గురుప్రీత్‌కౌర్ ప్రస్తుతం ఏడు నెలల గర్భిణీ అని వెల్లడించారు. రిపబ్లిక్ డే సందర్భంగా లూథియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మాన్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రజలనుద్దేశించి ప్రజలనుద్దేశించి ప్రసంగించిన భగవంత్‌మాన్ తన భార్య డాక్టర్ గురుప్రీత్‌కౌర్ గర్భవతి అని మార్చిలో బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు ప్రకటించారు. మార్చిలో ఒక శుభవార్త వస్తుంది.

నా భార్య డాక్టర్ గురుప్రీత్ కౌర్ 7 నెలల గర్భవతి. ఒక సామాజిక సమస్యపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రకటన చేస్తున్నా అని మాన్ ప్రకటించారు. కొందరు లింగనిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు చేయడాన్ని వ్యతిరేకించాలన్నారు. ఆరోగ్యం ప్రకృతిప్రసాదించిన అతి పెద్ద వరమన్న మాన్ అబ్బాయి అయినా అమ్మాయి అయినా సరి సమానంగా ప్రేమించాలన్నారు. అబ్బాయిలు, అమ్మాయిలు అనే తేడాలు వద్దని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

పుట్టబోయే బిడ్డ లింగాన్ని గుర్తించేందుకు ప్రయత్నించవద్దని ప్రజలకు విజప్తి చేశారు. దేవుని ఆశీర్వాదం ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. తాము కూడా ఇప్పటి వరకు పుట్టేది ఆడ, మగ అనేది తెలుసుకోలేదని తెలుసుకోవాలనుకోవటం లేదని అన్నారు. కాగా భగవంత్‌మాన్ పంజాబ్ సిఎంగా బాధ్యతలు చేపట్టాక డాక్టర్ గురుప్రీత్ కౌర్‌ను జులై 2022లో వివాహం చేసుకున్నారు. ఆమె మాన్‌కి రెండవ భార్య. అంతకుముందే అతను మరో పెళ్లి చేసుకుని విడాకులు తీసుకున్నారు. వీరి వివాహానికి ఆప్ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు సన్నిహితులు హాజరయ్యారు.

# నేడు సుప్రీంకోర్టు వజ్రోత్సవ వేడుకలు

## హాజరుకానున్న ప్రధాని మోడీ

### ఒకే వేదికపై 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త : సుప్రీంకోర్టును 1950 జనవరి 28 న ప్రారంభించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సిజేఐ) వైవి చంద్రచూడ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ వేడుకలకు న్యూఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. విద్యుద్దీపాల ధగధగలతో క్యాంపస్ వెలిగిపోతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం వేడుకలను సుప్రీంకోర్టు అడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నారు. వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే చారిత్రక వేడుకలకు 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, దేశంలోని 25 హైకోర్టులకు చెందిన ప్రధాన న్యాయమూర్తులు సైతం ఒకే వేదికను పంచుకోవడం విశేషం. ఈ సందర్భంగా 75 సంవత్సరాల సావనీర్‌ను ప్రధాని ఆవిష్కరిస్తారు. ఎన్నెన్నో చారిత్రక సన్నివేశాలు, సందర్భాలు, తీర్పులు సావనీర్‌లో అందుబాటులోకి తెచ్చారు. అంతేగాక సర్వోన్నత న్యాయస్థానానికి సంబంధించిన డిజిటల్ సుప్రీంకోర్టు రిపోర్ట్స్, డిజిటల్ కోర్టులు 2.0 కొత్త వెబ్‌సైట్‌ను లాంచ్ చేస్తారు. ఈ వెబ్‌సైట్‌లో సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగానే చూసే అవకాశం ఉంది. 1950 నుంచి ఇప్పటి వరకు 519 వాల్యూమ్స్, 36,308 కేసుల రిపోర్టులను గూర్చి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చారు.


# దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 159

## ఒకరు మృతి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి27: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 159 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,24,894కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,89,827మంది కోలుకోగా 1623మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,444కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,035కి చేరగా, 80,26,127 మంది వరకు కోలుకున్నారు.

# 'ఆమెకు రూ. 692 కోట్లు చెల్లించాల్సిందే'

## ట్రంప్‌నకు భారీ జరిమానా




న్యూయార్క్, జనవరి 27: అమెరికా అధ్యక్ష పీఠంపై రెండోసారి కూర్చోవాలని కలలు కంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కోర్టు కేసుల్లో వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో న్యూయార్క్‌లోని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ట్రంప్ ఆమెకు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.692 కోట్లకు పైమాటే) చెల్లించాలని ఆదేశించింది. కొన్నేళ్ల క్రితం తనపై లైంగిక వేధింపులకు పాల్పడిన ట్రంప్ .. ఇప్పుడు పరువు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కరోల్ ఇటీవల దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా ట్రంప్‌నకు ఏ భారీ జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చింది. ఆమెకు నష్టపరిహారం కింద 18.3 మిలియన్ డాలర్లతో పాటు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా మరో 65 మిలియన్ డాలర్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసుపై ఫెడరల్ కోర్టులో విచారణ జరుగుతుండగా ట్రంప్ అనూహ్యంగా కోర్టుహాలు నుంచి బయటకు వెళ్లి పోయాడు. కాగా .. ఈ వ్యవహారంలో ట్రంప్‌నకు ఇప్పటికే మరో కోర్టు జరిమానా విధించింది. కరోల్ ట్రంప్ లైంగికంగా వేదించారని గతేడాది మే నెలలో కోర్టు నిర్ధారించింది. అందుకు గాను ఆమెకు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. అయితే, కరోల్ తన రచనలను విక్రయించుకోవడం కోసం అసత్య ఆరోపణలు చెస్తున్నారని ట్రంప్ విమర్శించడంతో పరువునష్టం కేసు దాఖలైంది. దీనిపైనే తాజాగా మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు విచారించి.. అమెకు అదనంగా మరో 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ జరిమానాపై ట్రంప్ స్పందిస్తూ బైడెన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఈ తీర్పు హాస్యాస్పదం. మన న్యాయవ్యవస్థ నియంత్రణ కోల్పో యింది. దీన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్నారు' అని మండిపడ్డారు. దీనిపైకోర్టులో అప్పీలు చేయనున్నట్లు తెలిపారు. 1996లో మాన్‌హటన్‌లోని ఓ డిపార్ట్‌మెంట్‌స్టోర్‌లో కరోల్‌కు ట్రంప్ చయమయ్యారు. అప్పుడు వేరే మహిళకు లోదుస్తులను బహుమతిగా ఇవ్వాలంటూ ట్రంప్ తనతో మాట కలిపారని ఆమె తెలిపారు. ఆ సమయంలో ఒంటరిగా ఉన్నతనపై లైంగిక దాడికి పాల్పడానడరని ఆరోపించారు.

దాంతో తాను షాక్‌కు గురయ్యానని.. అత్యాచార బాధితురాలిగా తనను తానుచూసుకోలేకపోవడం వల్లనే అప్పట్లో పోలీసులకు పిర్యాదు చేయలేదన్నారు. అయితే, ఈ ఘటన జరిగిన కొన్నేళ్ల తర్వాత ఓ పుస్తకంలో ఆమె వెల్లడించిన వివరాలను న్యూయార్క్ మ్యాగజైన్ 2019లో ప్రచురించింది. వాటిపై ట్రంప్ స్పందిస్తూ. ఆమెనుద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# నిజ్జర్ హత్య కేసులో భారత్ నుంచి పూర్తి సహకారం

## కెనడా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ కీలక వ్యాఖ్యలు




ఒట్టావో, జనవరి 27: ఖలిస్తానీ ఉద్యమ నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ నుంచి పూర్తి సహకారం అందుతోందని కెనడా తాజా మాజీ నేషనల్ సెక్యూరిటీ అండ్ ఇంటెలిజెన్స్ అడ్వైజర్ జోడీ థామస్ తెలిపారు. శుక్రవారం ఆమె తన పదవి నుంచి పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. 'నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ పూర్తిగా సహకరిస్తోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ బలోపేతమయ్యే దిశగా ముందుకు వెళుతున్నాయి. నిజ్జన్ హత్య కేసులో ఇంటిగ్రేటెడ్ హోమిసైడ్ ఇన్వెస్టిగేషన్ టీమ్ విచారణ చేస్తోంది. విచారణ సాఫీగా సాగేందుకు భారత్ మాతో కలిసి పనిచేస్తోంది' అని థామస్ చెప్పారు. కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఉన్న సర్రే నగరంలో 2023 జూన్ 18న నిజ్జర్ హత్య జరిగింది. ఈ హత్యకు భారత్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ (రా) వింగ్‌కు చెందిన ఏజెంట్లకు ఉన్న లింకుపై విచారణ చేపట్టామని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అప్పట్లో ఆ దేశ హౌజ్ ఆఫ్ కామన్స్‌లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యల తర్వాత ఇరు దేశాలు రాయబారులను పరస్పరం బహిష్కరించాయి. ట్రూడో వ్యాఖ్యలు అభ్యంతరకరమని అప్పట్లో భారత్ ఖండించింది.

# కేరళ గవర్నర్‌కు ఎస్ఎఫ్ఐ నిరసన సెగ

తిరువనంతపురం, జనవరి 27: తన కాన్వాయ్ వెళ్తుంగా ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు నిరసన తెలపడంతో కేరళ గవర్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. కెరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ అనూహనయంగా వ్యవహరించారు. తన కారు దిగి, రోడ్డుపక్కన ఒక షాపు ముందు బైఠాయించారు. తనపై నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను అరెస్టుచేయాలంటూ డిమండ్ చేస్తూ అలా అభ్యంతరం వ్యక్తం చేశారు. కొల్లాం జిల్లాలో ఈ ఘటన జరిగింది. గవర్నర్ ఓ కార్యక్రమానికి వెళ్తుండగా, అధికార సిపిఎం అనుబంధ సంస్థ ఎస్ఎఫ్ఐకు చెందిన కార్యకర్తలు నిబంధనలు విరుద్ధంగ నల్లజెండాలను ప్రదర్శించి నరసన తెలపడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. ఆయన వెంటనే కారుదిగి, దగ్గర్లోని షాపు నుంచి కుర్చీతీసుకుని రోడ్డు పక్కన వేసుకుని కూర్చున్నారు. పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా దృశ్యాలు టీవీ ఛానెళ్లలో ప్రసారం అయ్యాయి. కేరళలో గవర్నర్, సీఎంలమధ్య చాలా కాలంగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రభుత్వం పంపించిన ఏ బిల్లులను గవర్నర్ ఆమోదించక పోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోక్యం వంటి అంశాలపై ఇద్దరి మధ్యా గవర్నర్ ఆమోదించకపోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోకనయం వంటి అంశాలపై ఇద్ద మధ్యా బేధాభిప్రాయాలు నెలకొన్నాయి. ఈక్రమంలోనే తాజా ఘటన చోటు చేసుకుంది.

# మళ్లీ రాఘవేంద్రనే ఎంపిగా గెలిపించండి

## శామనూరు ఎమ్మెల్యే శివశంకరప్ప సంచలన వ్యాఖ్యలు

బెంగళూరు, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి : ఆయన సాక్షాత్తు దావణగెరె జిల్లా ఇంఛార్జీ మంత్రి తండ్రి. ఆరుసార్తు కాంగ్రెస్ ఎంఎల్ఎగా గెలుపొంది మూడుసార్లు మంత్రిగా పనిచేసిని సీనియర్ నాయకుడు. ఆయనే శామనూరు శివ శంకరప్ప.

సంచలన వ్యాఖ్యలకు పేరుమోసిన శివశంకరప్ప కాంగ్రెస్‌లో పెద్దాయనగానే చెలామణి అవుతున్నారు. 92 సంవత్సరాల వయస్సున్న ఈయన అఖిలభారత వీరశైవలింగాయత మహాసభకు అధ్యక్షుడు. లింగాయత నాయకులంటే ఒకింత ప్రీతి జాస్తి. ఇటీవల ఈయన కర్ణాటక ప్రభుత్వం జరిపిన కులగణన నివేదికను ఎట్టి పరిస్థితుల్లోను ప్రకటించకూడదని డిమాండ్ చేసి సిద్దరామయ్యను ఇరుకున పెట్టారు. ఆ నివేదిక ప్రకటిస్తే లింగాయతులకు అన్యాయం జరుగుతుందని బాహాటంగానే సర్కారుపై ధ్వజమెత్తిన వ్యక్తి. ఆయనే సాక్షాత్తు శివమొగ్గలో జరిగిన లింగాయత మఠం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అక్కడ మాజీ సిఎం యడ్యూరప్ప తనయుడు తాజా బిజెపి ఎంపీ బివై. రాఘవేంద్రను పొగడ్తలతో ముంచెత్తారు. రాఘవేంద్ర మాబాగా శివమొగ్గ జిల్లాను అభివృద్ధి చేస్తున్నారని ఈయనే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి ఓటువేసి గెలిపించాలని సభలో పిలుపిచ్చారు. దీంతో కంగుతినటం కాంగ్రెస్ నాయకుల వంతయ్యింది.

శివమొగ్గ సీటును ఎలాగైనా గెలవాలని ఆజిల్లా ఇంఛార్జీ మంత్రి మాజీ సిఎం ఎస్. బంగారప్ప తనయుడు మధు బంగారప్ప రేయనకపగలనక కృషి చేస్తుంటే తమ పార్టీ సీనియర్ నాయకుడు శివశంకరప్ప కాంగ్రెస్ నాయకత్వాన్ని ఇరుకున పెట్టే వ్యాఖ్యలు చేసి ఇబ్బందికి గురి చేశారని అన్నారు. దీనిపై హోం మినిస్టర్ జి. పరమేశ్వర స్పందిస్తూ పెద్దాయన అలా మాట్లాడటం తగదని చెప్పారు. ఆయన కాస్తంత ముందు వెనకా చూసుకుని మాట్లాడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. సిఎం మాత్రం దీనిపై ఎటువంటి స్పందన చూపలేదు. ఒకవంక కాంగ్రెస్ కర్ణాటకలో కనీసం 20 సీట్లను గెలవాలని కృతనిశ్చయంతో ఉంటే శివశంకరప్ప వ్యాఖ్యలు వీరికి ముళ్లుగా పరిణమించాయి.



అంబాజీపేటలో జరిగిన బీసీ సదస్సులో మాట్లాడుతున్న హరీష్‌మాధూర్

## నిధులు లేని కార్పోరేషన్‌లు..కుర్చీలు లేని పదవులు

### బీసీలను మోసం చేస్తున్న వైఎస్సార్సీ

### అధికార పార్టీపై మండిపడ్డ టిడిపి,జనసేన పార్టీల నాయకులు

**అంబాజీపేట,జనవరి 27, ప్రభాతవార్త:** రాజకీయంగాను, ఆర్థికంగాను ఎదిగేందుకు బీసీలకు అధిక ప్రోత్సాహమందించామని గొప్పలు చెప్పుకుంటున్న అధికార వైసీపీ నిధులు లేని కార్పోరేషన్‌లు.కుర్చీలు లేని పదవులు కట్టబెట్టి బీసీలను మోసం చేస్తుందని అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్,పి. గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్‌మాధూర్ ఆరోపించారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో టీడీపీ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'జయహో బీసీ' సదస్సుకు హరీష్ మాధూర్‌తో పాటు ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,నియోజకవర్గ సమన్వయకర్త మద్దా చంటిబాబు,ఇరుపార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు .స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవీ కళ్యాణమండపంలో జిల్లా టీడీపీ బీసీ కార్యదర్శి బొంతు గంగాధరరావు ( పెదబాబు) అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో హరీష్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను వైసీపీ పాలనలో 24 శాతానికి తగ్గించి 16,800 పదవులను బీసీలకు దూరం చేసిందన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ రాజకీయంగాను,ఆర్థికంగాను ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు కల్పించిందన్నారు. రాజకీయం గాను, ఆర్థికంగాను ఎదిగేందుకు బీసీలకు టీడీపీ ఎక్కువ అవకాశాలు కల్పించిందన్నారు.బడుగు, బలహీన వర్గాలు,బీసీ కులాలతో తెలుగుదేశం పార్టీకి విడదీయరాని బంధమని,బీల అభ్యున్నతి,సాధికారత టీడీపీకే సాధ్యమన్నారు. తెగువ, త్యాగానికి మారుపేరైన బీసీలు టీడీపీ,జనసేన పార్టీల కూటమికి మద్దతునివ్వాలని కోరారు.జనసేనపార్టీ నాయకులు మాట్లాడుతూ టీడీపీతో పాటు జనసేనపార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని,పార్టీ పదవుల్లో 65 శాతం బీసీకే కట్టబెట్టామన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు,ఆదర్శాలు నచ్చి వైసీపీకి చెందిన బీసీ నాయకులు జనసేనపార్టీ వైపు అడుగులు వేస్తున్నారన్నారు.పి.గన్నవరం నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా సరే అత్యధిక మెజార్టీతో గెలిపించి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్‌కల్యాణ్‌లకు బహుమతిగా అందిద్దామన్నారు.బీసీ కులానికి చెందిన సంచారజాతుల్లో ఉన్న 32 ఉప కులాలను తెలుగుదేశం పార్టీ ఆదరించి,తగిన గుర్తింపునిచ్చిందని రాష్ట్ర బీసీ సాధికార ఎంబీసీ కన్వీనర్ పెంద్ర రమేష్,డైరక్టర్ యడ్లపల్లి తుక్కియ్యలు అన్నారు.మహిళలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ రాజకీయంగా ఉన్నత పదవులు కట్టబెట్టిన టీడీపీకి మహిళలంతా మద్దతుగా నిలవాలని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ, నాయీబ్రాహ్మణ, రజక, గౌడ,కమ్మరి, కుమ్మరి, దేవాంగ కులాలతో పాటు టీడీపీ,జనసేన పార్టీల నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



జస్టిస్ కిరణ్మయిని సత్కరిస్తున్న ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్ సంఘ నాయకులు

## దేశ ఆర్థిక పురోగతిలో టాక్స్ ప్రొఫెషనల్స్ పాత్ర ప్రశంసనీయం

### ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** టాక్స్ ప్రొఫెషనల్స్ చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం కిరణ్మయి అన్నారు. .దేశ ఆర్థిక పురోగతిలో టాక్స్ ప్రాక్టీషనర్స్, ట్యాక్స్ అడ్వోకేట్స్, ఛార్టర్డ్‌ఎకౌంటెంట్ పాత్ర ప్రశంసనీయమని . స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం జరిగిన ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్(సదరన్ జోన్) నూతన కార్యవర్గప్రమాణ స్వీకారానికి జస్టిస్ కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రాక్టీషనర్ నిబద్ధతతో తమ వృత్తిని నిర్వహిస్తూ వ్యాపార వర్గాలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ వ్యాపారస్తుల సమస్యలను తగురీతిలోపరిష్కరించాలని కోరారు. వ్యాపార వర్గాల సమస్యలను పరిష్కరించటమే కాకుండా వారు నిజాయితీగా ప్రభుత్వానికి పన్నులు చెల్లించేలా చూడవలసనిన బాధ్యతను తీసుకోవాలన్నారు. నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ రామరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సోదర సభ్యుల సహకారంతో అమలులో వున్న చట్టాలలోని ఇబ్బందులను తొలగించటంలో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మరో అతిథి ప్రముఖ న్యాయవాది డా ఎమ్వీకే మూర్తి మాట్లాడుతూ ప్రాక్టీషనర్స్ చట్టాల పట్ల పూరినత అవగాహన కలిగి తమ క్లయింట్కు తగిన రీతిలో సరైన సలహాలు ఇవ్వాలని కోరారు. ప్రముఖ న్యాయవాది, వాణిజ్య పన్నుల శాఖ పూర్వ జాయింట్ కమిషనర్ పి వి సుబ్బారావు మాట్లాడుతూ టాక్స్ ప్రొఫెషనల్స్ వృత్తిపట్ల నిబద్ధతతో చట్టాల పట్ల అవగాహనతో తమ క్లయింట్స్కు సేవ చేయాలని కోరారు. హైకోర్టు న్యాయవది ఎం వి జె కె కుమార్ మాట్లాడుతూ సౌత్జోన్కు ఈ రోజు బాధ్యతలు చేపట్టిన వారు జోన్‌లోని సమస్యల్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రాక్టీషనర్సు చట్టం పట్ల అవగాహన కలిగించేందుకు సెమినార్లు నిర్వహించాలని కోరారు. కార్యదర్శిగా ప్రమాణం చేసిన చక్ర రమణ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి నుండి 600లకుపైగా సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు జరిగిన రామరాజు లక్ష్మి శ్రీనివాస్ వీణ కచేరి సభికుల్ని విశేషంగా అలరించింది.జస్టిస్ కిరణ్మయిని సభలో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.



## 'యువగళం' పాదయాత్ర యేడాది వేడుక

### కేక్ కట్‌చేసిన రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర ప్రారంభించి శనివారంతోఏడాది పూర్తయిన సందర్భంగా పార్టీశ్రేణులు వేడుక జరిపారు.. పార్టీ జాతీయ కార్యాలయంలోని ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం వద్ద భారీ కేక్ కట్‌చేశారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, టిడి జనార్ధన్, ఏవీ రమణ, హసన్ భాషా, తదితరులు పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిఎం అయితేనే ప్రజలకు మంచి భవిష్యత్'

### -అచ్చెన్నాయుడు, కన్నా సమక్షంలో టిడిపిలో చేరిన సత్తెనపల్లి వైఎస్సార్సీ, మైనార్టీ నేతలు

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర టిడిపి అధయక్షుడు అచ్చెన్నాయుడు సమక్షంలో సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, కన్నా లక్ష్మీనారాయణ నేతృత్వంలో పలువురు పార్టీలో చేరారు. శనివారం తెదేపా జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా నేతలకు అచ్చెన్నాయుడు తెదేపా కండువాలోకప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు..సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి పలువురు వైకాపా నేతలు, మైనార్టీలో టిడిపిలో చేరారు.. ప్రముఖ వైద్యుడు శింగరాజు సాయికృష్ణ, ఉమ్మడి గుంటూరుజిల్లా వైకాపా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ మహబూబ్, వైకాపా యువజన విభాగం పల్నాడు జిల్లా కార్యదర్శి అంకాళ్ల రాంబాబు, వైకాపా కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్, మాజీ ఎంపిటిసి మిరియాల వెంకటేశ్వర్లు, వైకాపా సీనియర్ నేతలు రాయ చంద్రశేఖర్‌రెడినడ, గంటా సత్యనారాయణ, కాళహస్తి ఆదామ్, మర్రి శ్రీలక్ష్మితోపాటు 200 మంది వైకాపా నేతలు, కార్యకర్తలు తెదేపాలోచేరారు..అనంతరం పార్టీలో చేరిన మైనారిటీ నాయకులు అచ్చెన్నాయుడును సత్కరించారు.

# నోట్లతో..ఓట్ల వరదను అడ్డుకోలేరు

### దోచుకున్న సొమ్ముతో మళ్లీ గెలవాలన్న జగన్ ఆశ ఆడియాశే..

### పులివెందులలో కార్యకర్తకు 'జగనన్న భరోసా' పేరుతో విచ్చలవిడిగా డబ్బు పంపిణీ

### ఎంపి సారధ్యంలో ఒక్కో కార్యకర్తకు రూ.30 వేలనుంచి రూ.10లక్షలు

### మీడియా సమావేశంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి



**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నోట్ల వరదతో ఓట్ల వరదను అడ్డుకోలేరని, అవనీతి సొమ్ముతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేరనే సత్యాన్ని సిఎం జగన్‌రెడ్డి గ్రహించాలని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పులివెందుల ప్రజలు కూడ తన సీటును చించుతారన్న భయంతోనే జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రలేని రాత్రుళ్లను గడుపుతున్నారన్నారు. శనివారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. కారకర్తలకు జగనన్న భరోసా పేరుతో పులివెందులలోడబ్బు పంపిణీకి జగన్‌రెడ్డి అవినాష్‌రెడ్డిలు తెరతీశారన్నారు.. అధికారం అడ్డుపెట్టుకుని దోచేసిన అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో గెలవటానికి జగన్‌రెడ్డి అతని పార్టీ సిద్ధమయ్యారన్నారు.. ఎంపి అవినాష్‌రెడ్డి నిర్వహిస్తున్న 'కార్యకర్తలకు జగనన్న భరోసా' కార్యక్రమానికి నిధులు ఎక్కడ నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలన్నారు.. అధికార పార్టీ ఎంపి మార్గదర్శకత్వంలో నేరుగా ఓటర్లకు డబ్బులివ్వటం, అవినీతి సొమ్మును ప్రజలకు పంచటం నిజం కాదా? అని అన్నారు.వైనాట్ 175 అన్న జగన్‌రెడ్డి చివరకు మద్యం, డబ్బు, ఇతర ప్రలోభాలతో ఎన్నికల్లో గెలవటానికి కుట్రలు పన్నుతున్నారన్నారు.. ఇన్నేళ్ల అధికారంలో ఉండి ఇసుక, మద్యం, ఖనిజ సంపద, భూదోపిడీతో కొట్టేసిన లక్షల కోట్ల సొమ్మును జగన్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు నేరుగా ప్రజలకు పంచుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు.. పులివెందులలో ఇప్పటికే కార్యకర్తకు జగనన్న భరోసా ద్వారా ఒక్కో వ్యక్తికి రూ.30 వేల నుంచి రూ.10 లక్షల వరకు పంచుతున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. ఈ విధంగా డబ్బుతో ప్రజాభిప్రాయాన్ని మార్చేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నించటం ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదంగా పరిగణించాలన్నారు.డబ్బు ఉందన్న అహంకారంతోనే జగన్‌రెడ్డి ఇన్నేళ్లు సొంత పార్టీ నేతలకు ముఖం చూపించలేదని, దోపిడీ సొమ్ముతో అధికారంలోకి రావాలనుకుంటున్న జగన్‌రెడ్డి ఆశ ..అడియాసే అవుతుందన్నారు.

**ఇతర పార్టీల వైపు వైకాపా నేతల చూపు:** సిఎంగా జగన్‌రెడ్డి ప్రజలకు, రాష్ట్రానికి చేసిన అన్యాయం, ద్రోహం ఎప్పటికీ మాసిపోవని అన్నారు. జగన్‌రెడ్డి అవినీతి, నియంతృత్వాన్ని సొంతపార్టీ నేతలే భరించలేక ఇతరపార్టీలవైపు చూస్తున్నారని అన్నారు. ఇక ప్రజలు ఆయన్ని నమ్ముతారా? అని అన్నారు. రాష్ట్రంలో త్వరలోనే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పాటు కావటం ఖాయం అని అన్నారు. ఇరుపార్టీల మధ్య సీట్ల వ్యవహారంపై మీడియా లేవలెత్తిన అంశాలపై ప్రత్తిపాటి స్పందిస్తూ.. టిడిపి -జనసేన పార్టీల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవని, ఇరుపార్టీల అధినేతలు కూర్చొని మాట్లాడుకుంటే సీట్ల వ్యవహారం త్వరలోనే సమసిపోతుందన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇప్పటికే జనసేన వ్యాఖ్యలపై తమ అధినేత చంద్రబాబుతో మాట్లాడారని అన్నారు. కాగా ఎంపిలు, ఎమ్మెల్యే లను కలవని జగన్‌రెడ్డి ఇపుడు సిద్ధం' అంటూ కార్యకర్తల ముందుకొస్తే.. వారెవరూ జగన్ మాటలను నమ్మే పరిస్థితిలేదని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో సమగ్ర కులగణన చేస్తున్నాం: మంత్రి వేణుగోపాల్



**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో కులగణన ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తోంది కాదని మంత్రి వేణుగోపాల్ కృష్ణ స్పష్టం చేసారు.ప్రజల ప్రయోజనం కోసం, వారికి సంక్షేమ ఫలాలను అందించేందుకు చేస్తున్న కార్యక్రమం అన్నారు.మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన జనగణన కార్యక్రమం అత్యంత ప్రయోజనకర ఫలితాలను ఇస్తుందన్నారు. ఇంతకీ పవన్ కళ్యాణ్ కులగణనకు అనుకూలమా? వ్యతిరేకమా స్పష్టం చేయాలన్నారు. అవగాహన రాహిత్యంతో పవన్ కళ్యాణ్ కులగణనపై వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలో సమగ్ర కులగణన చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీహార్ లో కులగణనపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు అనుగుణంగానే కులగణన జరుగుతుంది. రాష్ట్రంలో పౌరులు ఏవిధంగా జీవిస్తున్నారు. వారి అవసరాలపై కులగణన జరుగుతుంది. సామాజిక, విద్యా, నివాస స్థితి తెలుసుకోవడంలో తప్పేముంది అని మంత్రి వేణుగోపాల్ కృష్ణ ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కులగణనతో భయపడుతున్నారని మంత్రి వేణుగోపాల్ కృష్ణ ఎద్దేవా చేశారు. అందుకే ఇలాంటి ప్రశ్నలు చేస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కులగణన ఎక్కడ జరగలేదు. ఏపీలో మాత్రమే సాహసోపేతంగా చేస్తు న్నాం సామాజిక న్యాయ, రూప శిల్పం అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్రంలో కులగణన చేపట్టాం అని ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 67 శాతం కులగణన పూర్తైంది. 1,26,000/- కుటుంబాలను నేరుగా చూశాం. 2 కోట్ల జనాభాతో మాట్లాడాం. కులగణన జరిగితే బీసీలు టీడీపీకి దూరమవుతారని చంద్రబాబు భయపడుతున్నారు అని మంత్రి చెల్లుబోయిన వేణు అన్నారు. చంద్రబాబు జనసైనికులను మోసం చేయడానికే టికెట్లు ముందు ప్రకటించారు అని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. చంద్రబాబు ఎనౌన్స్ చేసే సీట్ల సంఖ్యకు తగ్గట్టు పవన్ కళ్యాణ్ అదే సంఖ్య ప్రకటించే ధైర్యం ఉందా? రేపొద్దున చంద్రబాబు 150 అంటే పవన్ కళ్యాణ్ 150 అనగలడా? అని ఆయన ప్రశ్నించారు. 15 లేదా 20 సీట్లలో పవన్ కళ్యాణ్ దిగజారి పోటీ చేస్తారు, తప్పా అంతకు మించి ఏమీ లేదు. జగన్ మోహన్ రెడ్డిని ఓడించడమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ పని చేస్తున్నాడు. తప్పితే ప్రజలపై చిత్తశుద్ధి లేదు అని మంత్రి వేణుగోపాల్ కృష్ణ తెలిపారు.

## రాజకీయాలనుంచి విఆర్‌ఎస్ తీసుకుంటున్నా: మాజీ ఎంపీ ఉండవల్లి

### సిద్ధాంత విభేదాలు కారణంగా మనుష్యులను బూతులు తిట్టడం సరికాదన్న లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ

### విజయవాడలో దేవులపల్లి అమర్ మూడుదారులు" పుస్తకావిష్కరణ

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల పట్ల తనకు ఆసక్తి లేదని,స్వచ్ఛంద విరమణ(వీఆర్ఎస్) చేస్తున్నానని సీనియర్ రాజకీయనాయకుడు,సామాజిక విశ్లేషకుడు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ స్పష్టం చేసారు.తన రాజకీయ భవిష్యత్తుపై ఆయన విజయవాడలో కీలక ప్రకటన చేసారు.విజయవాడ హోటల్ ఐలాపురంలో సీనియర్ జర్నలిస్టు కెబిజి తిలక్ అధ్యక్షతన జరిగిన సభలో రిటైర్ట్ ఐఏఎస్ అధికారి లోక్‌సత్తా డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ ప్రఖ్యాత జర్నలిస్టు దేవులపల్లి అమర్ రచించిన మూడుదారులు పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సభలో ఉండవలి అరుణ్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ తాను వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడానికి ప్రత్యేకించి కారణాలు లేవన్నారు.సమకాలీన పరిస్థితులపై తనకు ఒక స్పష్టత ఉందన్నారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజమండ్రితో తన ఇంటికి వచ్చిందన్నారు.దివంగత ముఖ్యమంత్రి, తాను ఎంతగానో అభిమానించే వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెగా ఆమెను స్వాగతించానన్నారు. బీజెపికి షర్మిల చెప్పిన నిర్వచనం బాబు,జగన్, పవన్ బాగుందన్నారు.అమర్ మంచి అవగాహన, వాస్తవికంశాలపై పట్టున్న పాత్రికేయుడుగా మంచి రచన చేసారన్నారు.

దేశంలో మోడీ వ్యతిరేక ఓటింగ్ ఉందన్నారు. ఇది ఇండియా కూటమికి కలిసివస్తోం దన్నారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్న సమస్య పెద్ద విభేదం ఏమీ చూపద న్నారు.నేనేమి పెద్ద కష్టాలు చూస్తాననుకోవడం లేదన్నారు.వైఎస్సార్ చాలా జాగ్రత్తగా ఉండేవారు అన్నారు.రాజకీయాల్లో తాను రావడానికి కారణ వేరు అన్నారు.దేవులపల్లి అమర్‌కి రాజశేఖరరెడ్డి అంటే లవ్వు,జగన్ అంటే పిచ్చ అన్నారు.ఆయనకు జగన్ అంటే పడదన్నారు. మూడుదారులను ఆవిష్కరించిన జయప్రకాశ్ నారాయణ్ మాట్లా డుతూ యుక్తాయుక్త విచక్షణ లేకుండా సమాజం ఉందన్నారు.మధ్యయుగ పైశాచికాన్ని ఇవాళ రాజకీయాలలో చొప్పించారు.నిజమైన రాజ్యాంగం పవిత్రమైన వ్యాసాంగం,రాజకీయాన్ని వ్యతిరేకించే తీరు ప్రమాదకరమన్నారు.రాజకీయ పార్టీల ద్వేషం,ఆ ఇంటి మీద కాకి ఈ ఇంటిమీద వాలకూ డదా అన్నారు,. ఏ పార్టీ అయినా,ఏ కులం అయినా, ఏ సమాజమైనా పార్టీల మధ్య ద్వేషం సిగ్గుచేటు అన్నారు.సిద్దాంత విబేధాలు కారణంగా మనుషులను బూతులు తిట్టడం కుసంస్కారం అన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమాన్ని, అభివృద్దిని కొంత వరకు సమన్వయం చేసారన్నారు.నేటి తరం రాబోయే రోజుల్లో ముఠాలుగా చీలిపోయిన పెద్దవారికి బుద్ధి చెబుతారని ఆశిస్తున్నా అన్నారు. సీనియర్ సంపాదకులు ఆర్వీ రామారావు, విశ్రాంత న్యాయశాస్త్ర అధ్యాపకులు ఏ సుబ్రహ్మణ్యం తదితరలు ప్రసంగించిన ఈ కార్యక్రమానికి సీనియర్ .జర్నలిస్టు బుద్దవరపు రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## విద్యార్థి దశలోనే వికసించిన పద్మం

### ఎంకె శ్రీధర్‌కు పద్మశ్రీ పురస్కారం



**హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో బాల్యం, విద్యాభ్యాసం చేసి ప్రస్తుతం బెంగుళూరులో స్థిరపడిన ఎంకె శ్రీధర్‌ను పద్మశ్రీ అత్యున్నత అవార్డుకు ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ప్రాంతంలో హర్షం వ్యక్తమవుతోంది. భారతదేశంలో నూతన విద్యా విధానం పాలసీని రూపొందించడం కోసం 2019లో కేంద్ర ప్రభుత్వం మాజీ ఇస్రో చైర్మన్ కస్తూరి రంగన్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేయగా అందులో సభ్యులుగా వున్న ఎంకె శ్రీధర్ చేసిన విశేష కృషిని గుర్తించిన కేంద్రం ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది. వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం పట్టణంలోని వాసవి ధర్మశాల రోడ్డులో నివసించిన మాకం కృష్ణమూర్తి, సుమిత్రమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె సంతానం కాగా శ్రీధర్ మూడవ కుమారుడు, స్థానిక మెయిన్ బజార్‌లో మాకం కృష్ణమూర్తి క్లాత్ స్టోర్‌ను అప్పట్లో నిర్వహించేవారు. పోలియో కారణంగా అంగవైకల్యంతో జన్మించి వీల్‌చైర్‌కే పరిమితమైనప్పటికి ఆయన కొండంత ఆత్మ విశ్వాసానికి చదువులతల్లి సరస్వతిదేవి కటాక్షించడంతో అపార మేధా సంపత్తు కలిగి కర్ణాటక, కేరళ కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాల రూపకల్పనలో కీలక భూమిక పోషించి నేడు భారతదేశ వ్యాప్తంగా అభినందనలు అందుకుంటున్నారు.

## నర్సింగ్ అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు : కలెక్టర్ డిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), జనవరి 27, ప్రభాతవార్త :** నర్సింగ్ చదివిన అభ్యర్దులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన వారికి ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జర్మనీలో అసిస్టెంట్ నర్స్‌గా అవకాశం కల్పిస్తున్నట్లు శనివారం ఒప్రకటనలో ఆయన పేర్కొన్నారు. అభ్యర్దుల వయసు 20-35సంవత్సరాల మధ్య ఉండాలని, సాదారణ అసుపత్రులలో కనీస అనుభవం ఉండటంతోపాటు, జర్మన్ బాష నేర్చుకునేందుకు ఆసక్తికలిగి ఉండాలన్నారు. అభ్యర్దులకు విజయవాడ భవానిపురంలోని ఏపిఎస్‌ఎస్‌డిసీ స్కిల్ కాలేజిలో బి1 స్థాయి వరకు జర్మన్‌బాష శిక్షణ కోసం నిర్భంధ ఆన్‌లైన్ తరగతులకు హాజరుకావాలని సూచించారు. బి1 ఉత్తీర్ణత సాధించిన తరువాత జర్మనీలో పనిచేసేందుకు ఆఫర్‌లెటర్ ఇస్తామన్నారు. ఈనెల 30వతేదీ నుండి జరిగే శిక్షణకు హాజరయ్యే విద్యార్దులకు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలియచేసారు. ఆసక్తికల అభ్యర్దులు ఎపిఎస్‌ఎస్‌డిసి వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని, లేదా 99888 53335, 9885047939లో సంప్రదించాలన్నారు.

## బిజెపి అవకాశం ఇస్తే..హిందూపురం ఎంపిగా పోటీ

### మీడియాతో పరిపూర్ణానందస్వామి




చారుకీర్తి నివాసంలో మాట్లాడుతున్న పరిపూర్ణానందస్వామి

**హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ అవకాశం ఇస్తే హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా వున్నానని కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి ప్రకటించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో శనివారం సరస్వతి విద్యా మందిరం పూర్వ విద్యార్థుల సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి కేంద్ర, రాష్ట్ర పార్టీ అధిష్టానంతో ఇప్పటికే తాను మాట్లాడానని, పార్టీ సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో హిందూ పేరుతో వున్న హిందూపురం అంటే తనకు ఎంతో మక్కువని, ఈ ప్రాంతం నుండి పోటీ చేయాలని తనను కోరుతున్నారని అందుకే ఇక్కడి నుండి పోటీ చేస్తానన్నారు. పురాతన కట్టడాలు, దేవాలయ భూముల పరిరక్షణ, హిందూపురం అభివృద్ధిపై దృష్టి పెడతానన్నారు. టిడిపి, బిజెపి పొత్తు ఇంకా ఖరారు కాలేదు కదా అని అనగా ఆ విషయం పార్టీ చూసుకుంటుందన్నారు. ఇక్కడి నుండి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పోటీ చేయనుందని వార్తలు వస్తున్న విషయాన్ని ప్రస్తావించగా ఆమెతో కూడా తాను పోటీ చేసే విషయం మాట్లాడానన్నారు.

**స్వామీజీకి పూర్ణకుంభస్వాగతం :** శ్రీఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కెవి చలపతి నివాసానికి ఈ రోజు ఉదయం విచ్చేసిన స్వామీజీకి పూర్ణ కుంభ స్వాగతము లభించింది. అల్పాహార విందు అనంతరం వివిధ కుల సంఘాల ప్రతినిధులు స్వామీజీతో కలిసి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి జగదీష్, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు శంకరప్ప, ఆదిత్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**విహెచ్‌పి నేత ఇంటిలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు :** విశ్వహిందూపరిషత్ ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్ఎ చారుకీర్తి నివాసంలో మధ్యాహ్నం భోజనం అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, మేడికుర్తి హరి, తదితరులతో పాటు ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు శ్రీపరిపూర్ణానందస్వామితో చర్చలు జరిపారు. తదుపరి భక్తులకు ఆశీర్వాద కార్యక్రమం నిర్వహించారు. దండు రోడ్డు ప్రాంతంలో 33 అడుగుల శ్రీహనుమాన్ ఏకశిలా విగ్రహం ఫిబ్రవరి నెలలో ప్రారంభించనున్నందున స్వామి హాజరు కావాలని కమిటి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## రూ.12కోట్లతో అభివృద్ధి చేసిన ఆసుపత్రి భవనాలు ప్రారంభం



శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రూ.12కోట్లుతో నిర్మించిన అదనపు భవనాలను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఏ మధుసూదన రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 35 సంవత్సరాల పాటు ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన తెలుగుదేశం నాయకుడు 1999లో ప్రపంచ బ్యాంకు నిధులు రూ.5కోట్లతో ఆసుపత్రిని నిర్మించి అభివృద్ధిని పట్టించుకోకుండా గాలికి వదలిపెడితే తాను ఎంఎల్ఏగా గెలిచిన తరువాత రూ.12కోట్లు నిధులు సాధించి అభివృద్ధి చేసామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శనివారం ఆసుపత్రి ఆవరణలో నిర్మించిన అదనపు భవనాలను ఎంఎల్ఏ ప్రారంభించారు.కార్పొరేట్ స్థాయి వైద్యసదుపాయాలను అందించాలనే మహోన్నత లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు.నిరుపేదలకు అందుబాటులో వైద్య సదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వం ఆరోగ్యసురక్షను ప్రవేశ పెట్టిందన్నారు.అంతేకాక ప్రతి ఇంటిలో ఆరోగ్యంగా ఉండాలనే మహోన్నత లక్ష్యంతో 40రోజుల పాటు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు ఎంఎల్ఏ వివరించారు.గతంలో ఏ ప్రభుత్వం అందించని రీతిలో ఆరోగ్యశ్రీ పథకంలో రూ.25లక్షల వరకు ప్రభుత్వం ఖర్చు భరించుటకు నిర్ణయించిందన్నారు.

**దేవస్థానం నుంచి భోజనాలు:** శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రికి దూర ప్రాంతాల నుంచి ప్రమాద వశాత్తు వస్తున్న రోగులకు వారి అటెండర్లకు భోజన వసతి కల్పిస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ప్రతి రోజూ వంద మందికి భోజన వసతి కల్పిస్తున్నామని వివరించారు. కరోనా కష్ట కాలంలో బాధితుల సౌకర్యార్థం ఆక్సిజన్ సదుపాయం కల్పించామన్నారు.అంతేకాక రాబోవు రోజుల్లో ఏరియా ఆసుపత్రిలోని ప్రతి పడకకు 'ఆక్సిజన్ సదుపాయం' కల్పిం చనున్నట్లు వివ రించారు.నాలుగున్నర సంవత్సరంపాటు దాక్కున్న తెలుగుదేశం నాయకులు ఎన్నికల వస్తుందనగా తగుదనమ్మా అంటూ ప్రచారాలకు దిగుతున్నారని నమ్మితే మోసపోతారన్నారు.ఈ కార్యక్రమాల్లో డిసిహెచ్‌ఎస్ ఆనందమూర్తి,జగన్ సురక్ష నోడల్ అధికారి డాక్టర్ తేజస్విని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, చింతామణి పాండు, బోర్డు సభ్యులు సుమతి, భాస్కర్, కొండూరుసునీత, మాజీ ట్రస్టుబోర్డు సభ్యులు చిట్టివేలు జయగోపాల్, నాయకులు ఫతాన్ ఫరీద్‌ఖాన్, మునిరెడ్డి, సునీతసింగ్, మునిరత్నం, గరటారెడ్డి, పిఎంచంద్ర, చందమామల కోటయ్య, శివకుమార్‌యాదవ్, డాక్టర్ శంకర్, సాగిరాబీ, ప్రమీలమ్మ, శ్యామల, లక్ష్మి, మహబూబ్ బాషా, మొగరాలగణేష, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాను అభివృద్ధిపథాన నిలిపేందుకు కృషి : జడ్‌పి చైర్‌పర్సన్

**గన్నవరం(కృష్ణా), జనవరి 27, ప్రభాతవార్త :** కృష్ణాజిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నంలోని జిల్లాపరిషత్ కన్వెన్షన్‌హాలులో హారిక కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, ఏలూరుజిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్‌లతో కలిసి ఉమ్మడిజిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈసమావేశం అనంతరం హారిక సమావేశం వివరాలను విలేకర్లకు వెల్లడించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాలను అభివృద్ధి పథంలో నడుపుతున్నట్లు చెప్పారు.

2024-25 ఆర్థికసంవత్సరానికి రూ.226.32కోట్ల మిగులు బడ్జెట్‌ను అమోదిస్తూ తీర్మానం చేసామన్నారు. జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్దులకు రూ.18లక్షల ఖర్చుతో స్టడీమెటీరియల్‌ను అందించినట్లు చెప్పారు.

# రాయలసీమను పండ్ల తోటల హబ్‌గా తయారు చెయ్యాలి

## టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం
## యువతకు వర్క్‌ప్రమ్ హోమ్ కల్పిస్తాం
## రాయలసీమ ద్రోహులుగా జగన్ మిగిలిపోయారు
## టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు



**పీలేరు, జనవరి 27 ప్రభాతవార్త:** రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పీలేరులో తెలుగుదేశం జాతీయనేత, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పీలేరు- మదనపల్లె మార్గంలో రా.. కదలిరా.. సభ నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ ఎరో 70 రోజుల్లో యుద్ధం ప్రారంభం కానుందన్నారు. 2019 ఎన్నికల్లో జగన్ నేను రాయలసీమ బిడ్డను ఈప్రాంతం అభివద్ది చేసింది నేనే , జగన్ అభివద్ది మరచి దోచుకోవడం దాచుకోవడం చేస్తున్నాడు, రాయలసీమకు నీళ్ల తెచ్చింది నేను కాదా అని మాజీ సీఎం ప్రశ్నించారు. రాయల సీమ ద్రోహులుగా జగన్ మిగిలిపోయారు. గోదావరి నీళ్లను 120 టీఎంసీ నీటిని తెచ్చింది తెలుగుదేశంతో సాధ్యం అయ్యిందన్నారు. రాయలసీమను పండ్లతోటల హబ్‌గా తయారు చెయ్యాలని అది తెదేపాతోనే సాధ్యమన్నారు. అన్నమయ్య ప్రాజెక్టుకు గ్రీస్ వేయలేని వాళ్ల మూడు రాజధానులు ఎలా కడుతారని ప్రశ్నించారు. ఇప్పటికి తెదేపా నిబద్దతోనే పనిచేస్తుందన్నారు. మద్యంలో కూడా రక్తం తాగే వ్యక్తి జగన్ అని విమర్శించారు. తెదేపా ప్రభుత్వంలో ఇసుక ఉచితం ఇప్పుడు ఇసుక బంగారంతో సమానంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. సీఎం రాజకీయ వ్యాపారి అని విమర్శించారు. మాట తప్పిన జగన్‌కు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. వైనాట్ పులివెందుల అని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించే బాధ్యత తెదేపాతోనే సాధ్యమన్నారు. యువత తలచుకుంటే ఇతర పార్టీలను డిపాజిట్‌లు కూడా రావన్నారు. యువతకు వర్క్‌ఫ్రమ్‌హోమ్ కల్పిస్తామన్నారు. 74 రోజులు సైకిల్ ఎక్కండి తెలుగుదేశం పార్టీని గెలిపించండి 5సంవత్సరాలు మేము మీకు సేవ చేస్తామన్నారు. రైతు పండించే పంటలకు టమోటా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్నారు. పాపాల పెద్దిరెడ్డి వచ్చి చూడవయ్యా నీపాపులారిటీ, బకాసురుని మించిపోయారు ఈపెద్దిరెడ్డి అని విమర్శించారు. పుంగనూరులో పెద్దిరెడ్డి ఓడిపోతాడని తెలిపారు. పెద్దిరెడ్డి నిన్ను శిక్షించే బాధ్యత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. మంగళంపేట గనులు ఖాళీ చేసింది మీరుకాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారం లోకి రాగానే పీలేరు, మదనపల్లె, తంభళ్ళపల్లె, పుంగనూ రలను కలిపి ఒక జిల్లాగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 7 నియోజక వర్గాల తెదేపా, జనసేన పార్టీల ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, అత్యధిక సంఖ్యలో తెదేపా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉరవకొండలో చంద్రబాబు సభ సక్సెస్‌తో తెలుగు తమ్ముళ్లలో హుషారు

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా ఉరవకొండలో శనివారం సాయంత్రం జరిగిన బహిరంగ సభకు జనం భారీగా తరలివచ్చారు. ఉరవకొండ సభకు ఉవ్వెత్తున జనం వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. జనం భారీగా రావడం ఒక ఎత్తు అయితే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రసంగానికి కూడా ప్రజల నుంచి మంచి స్పందన రావడం విశేషం. ఉరవకొండ ఎమ్మెల్యేపయ్యావుల కేశవ్‌తోపాటు అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, అనంతపురంపార్లమెంట్ పరిధిలోని ఇతర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఇతర నేతలు తీవ్రంగా కృషి చేసి చంద్రబాబు సక్సెస్ బాబు సభ సక్సెస్‌తో తెలుగు తమ్ముళ్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇదే సమయంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అధ్యక్షతన శనివారం సయంత్రం ఉరవకొండలో జరిగిన సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలపైన, ఉరవకొండ వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డిపైన తన ప్రసంగంలో పలు ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వైసీపీ ఎమ్మెల్యేలపై చేసిన ఆరోపణలు ఆయన మాటల్లోనే ఇలా ఉన్నాయి..

అక్రమాల్లో విశ్వరూపం చూపిస్తాడు..ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఎక్కడ లే అవుట్ వేసినా ఆయనకు కప్పం కట్టాల్సిందే. చివరకు సెక్యురిటీ జీతాల్లో కూడా ఆయనకు వాటా ఇవ్వాల్సిందే. తప్పుడు ఎన్‌ఓసిలు సృష్టించి ఆడబిడ్డల భూములను విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుడు కొట్టేశారన్నారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు ఇన్‌చార్జ్‌గా జగన్‌రెడ్డి నియమించారు. ఈ నియోజకవర్గానికి ఏదైనా అభివృద్ధి జరిగిందంతే అది టిడిపి ఎమ్మెల్యే కేశవ్ వల్లే. మంత్రి ఉషాశ్రీ చరణ్ కరప్షన్ క్వీన్, 30 కోట్ల విలువైన సుజలాన్ విండ్ పార్క్‌కు చెందిన భూములను డ్రైవర్ పేరుతో పెట్టుకుంది. పెన్నానదిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. అక్రమ లేఅవుట్‌లు వేసి ఇస్తాను సారంగా అమ్ముకున్నారు. పేద వారికి ఇచ్చే ఇంటి జాగాల్లో 100 ఎకరాలను రూ.6 లక్షల చొప్పున కొని 25 లక్షల చొప్పునప్రభుత్వానికి అమ్ముకుంది. అందుకే మంత్రి ఉషాశ్రీ చరణ్‌ను కళ్యాణదుర్గం నుంచి పెనుకొండకు ఇన్‌చార్జ్‌గా మార్చారన్నారు. ఈ ఊర్లో ఉన్న చెత్త ఏ ఊర్లోను బంగారమవ్వదు. చెత_ను డంప్ యార్డుకు పంపిస్తాం అన్నారు. ప్రశాంతంగా ఉన్న తాడిపత్రిలో మరలా ఫ్యాక్షన్ ఇజాన్ని తీసుకు వచ్చారన్నారు. శింగనమలనియోజకవర్గాన్ని ముక్కలు ముక్కలు చేసిన ఎమ్మెల్యేకు సీటే లేకుండా పోయింది. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు జగన్‌రెడ్డికి కాపు కాశాడు. ఇప్పుడు టికెట్ లేదు పోమంటే తాడేపల్లి ప్యాలెస్‌కు సెల్యూట్ పెట్టి బాయ్‌బాయ్ చెప్పాడన్నారు. గుంతకల్లులో స్టాక్ పాయింటింగ్ పెట్టి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ఇసుక అమ్ముతున్నారు.ఎవరు గాలి పీల్చినా కప్పం కట్టాలంటాడు. అనంతపురం ఎమ్మెల్యే రిటైర్‌మెంట్‌కి వచ్చేసి చిల్లర కొట్టుల్లు కొట్టుకుంటున్నారన్నారు.



గన్నవరంలో నిరసనదీక్షలో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ యార్లగడ్డ వెంకట్రావ్ జనసేన నాయకులు

# టిడిపి నాయకుడిపై దాడిచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి : యార్లగడ్డ డిమాండ్

**గన్నవరం(కృష్ణా), జనవరి 27, ప్రభాతవార్త :** టిడిపి నాయకుడిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన కిరాయి హంతకులను తక్షణమే అరెస్ట్ చేయాలని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ పోలీసులను డిమాండ్ చేసారు. ఇటీవల గన్నవరం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కాసర్నేని రంగబాబుపై కిరాయి గుండాలు దాడిచేసి హత్యాయత్నం చేసారు. తీవ్రంగా గాయపడిన రంగబాబు ప్రస్తుతం వైద్యశాల్లో చికిత్స పొందుతున్నాడు. ఇతనిపై దాడికి పాల్పడిన నిందితులను అరెస్ట్ చేయకుండా పోలీసులు మీనమీషాలు లెక్కిస్తుండటంతో శనివారం యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో గన్నవరంలో టిడిపి నాయకులు నిరసనదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరంలో టిడిపి నాయకులపై దాడులు అధికం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేసారు. టిడిపి కార్యాలయాన్ని ధ్వంసం చేయటం, టిడిపి నాయకులు కార్లు ధ్వంసం చేసిన ఘటనలపై పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించటంతో ఇప్పుడు హత్యాయత్నాలకు తెగబడుతున్నారని తక్షణం పోలీసులు నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. సిసిపుటేజి, కార్లు నెంబర్లు ఇచ్చినా పోలీసులు స్పందించకపోవటం దారుణమన్నారు. కేసు నమోదు చేసేందుకే పోలీసులు వెనకంజవేసారని దీనిని బట్టి చూస్తే దాడులు చేయించింది ఎవరో అందరికీ అర్ధం అవుతుందన్నారు. దాడులు చేసి టిడిపి నాయకులని బెదిరించాలని చూడటం అవివేకమన్నారు. ఇటువంటి ఘటనలకు బెదిరే ప్రసక్తేలేదని, రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి గన్నవరంలో అరాచకశక్తుల ఆట కట్టించి తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని వెంకట్రావ్ ధీమా వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు, టిడిపి నాయకులు పాల్గొనగా, మాజీ యంపి కోనకళ్ళ నారాయణరావు, మాజీ ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, రావి వెంకటేశ్వరావు తదితరులు దీక్షాశిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు.

# పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావుపై రెవెన్యూ' కక్షపూరిత చర్యలు

## కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై రెవెన్యూ అధికారులు కక్షపూరిత చర్యలకు పాల్పడతున్నారని పేర్కొంటూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కేంద్ర ఎన్నికల సంఘానికి శనివారం ఫిర్యాదుచేశారు. అధికార పార్టీ ఓట్ల అక్రమాలపై ఎమ్మెల్యే న్యాయ పోరాటం చేస్తున్నారని, ఫామ్-7, ఫామ్ -6ల నమోదుపై కేంరద, రాష్ట ఎనినకల సంఘాలకు ఎమ్మెల్యే సాంబశివరావు ఫిర్యాదలు చేశారని తెలిపారు. దీంతో అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో ఎపి స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెనన్స అధికారులు ఎమ్మెల్యేపై కక్షసాధింపులకు దిగారని పేర్కొన్నారు. సాంబశివరావు వ్యాపారాలపై, ఆస్తులపై దాడులు మొదలుపెట్టి తప్పుడు కేసులు , తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. సాంబశివరావు కంపెనీలో పనిచేసిన ఉద్యోగి నోట్‌బుక్‌లో2019 ఎన్నికల్లో సాంబశివరావు నగదు పంపిణీ చేసినట్టుగా ఆధారాలు దొరికాయని డిఆర్ఐ అధికారులు చెబుతున్నారని , దీనిపై ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రచురితమైందన్నారు. సాంబశివరావు కంపెనీ సేల్స్ టాక్స్ చెల్లించలేదనే నెపంతో ఆయన కంపెనీపై అన్యాయంగా దాడులు చేశారన్నారు. ఈ దాడులు ఎమ్మెల్యే సాంబశివరావు ప్రతిష్టను దిగజార్చటమేనన్నారు.. గతంలో ఇదే రెవెన్యూ అధికారులు సాంబశివరావు కంపెనీలో పనిచేసిన ఉద్యోగులపై ఒత్తిడి చేసి ఎమ్మెల్యే అక్రమ మార్గంలో నగదు సంపాదించినట్టు చెప్పాలన్నారన్నారు.. దీనిపై కోర్టులోకేసు కూడ ఉందన్నారు. రెండు, మూడు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సందర్భంలోఎమ్మెల్యేపై రెవెన్యూ అధికారుల దాడులు అధికార దుర్వినియోగమే అవుతాయని అచ్చెన్నాయుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే ప్రత్యేక రైల్లు మార్చి వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** .తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోలాకు బయల్దేరే నెంబర్ 07605 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 29 వరకు పొడిగించగా, తిరుగు ప్రయా ణంలో ప్రతి ఆదివారం అకోల నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్ 07606 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 31 వరకు, ప్రతి సో మవారం పూర్ణా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07608 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 25 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార ఇచ 26 వరకు, ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి న ర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07631 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార ఇచ 30 వరకు, ప్రతి ఆదిఆవారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07632 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 31 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07481 ప్రత్యేక ఎక్ స్ప్రెస్‌ను మార్చి 31 వరకు, ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07482 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 1 వరకు, ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లికు బయల్దేరే నెంబర్ 07445 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 29 వరకు, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ, టౌన్‌కు బయల్దేరే నెంబర్ 0 7446 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్ స్ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 30 వరకు పొడిగించామన్నారు.

# నెల్లూరు కాంగ్రెస్‌లో జోష్ నింపిన వైఎస్ షర్మిల

**నెల్లూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త**

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్‌లో రాష్ట్ర అధ్యక్షురాలుగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా విచ్చేసిన వైఎస్ షర్మిలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్ షర్మిల రాకతో నెల్లూరు కాంగ్రెస్‌లో కొత్త జోష్ కనిపించింది. ఎన్నో ఏళ్లుగా వెలవెలబోతున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలతో కిక్కిరిసింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు చేవూరు దేవ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉనికి కోల్పోతున్న కాంగ్రెస్‌కు నూతన ఉత్తేజంగా రాజశేఖర్‌రెడ్డి బిడ్డ మన ముందుకు వచ్చిందని జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజశేఖర్‌రెడ్డి అభిమానులు ఆమె అండగా నిలవాలని కోరారు. జిల్లా ప్రజలకు అభివాదం తెలిపిన షర్మిల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రజలకు టీడీపీ పార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటూ గ్రాఫిక్స్ చేసి చూపిస్తే మరో ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో మూడు ముక్కలాట ఆడిందని ఆమె ఎద్దేవ చేశారు. జగనన్న ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదా నేను రాగానే తెస్తానన్నాడు.

గెలిచాక ఆ ఊసే లేదని కనీసం రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పోలవరం పూర్తి చేయలేపోయాడని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితుల్లో జగనన్న లేదని ఆమె అన్నారు. బీజేపీకి ఆమె కొత్త అర్థం చెప్పారు. బి అంటే బాబు అని, జే అంటే జగన్ అని, పి అంటే పౌనని బీజేపీ మూడు అక్షరాలకు వీళ్ల ముగ్గురు అమ్ముడుపోయారని ఆమె అన్నారు. రాష్ట్రంలో బీజేపీ లేకపోయినా వీళ్ళ ముగ్గురు ఉంటే బీజేపీ ఉన్నట్టే అని బీజేపీ వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దేశం రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఇకనైనా ప్రజలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌ని గెలుపించుకుందా మని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సీని యర్ నాయకులు మాజీ శాసనసభ్యులు సివి శేషారెడ్డి, నగర అధ్యక్షులు ఉడత వెంకటరావు, ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీకి కొత్త అర్థం చెప్పిన షర్మిల

## ప్రాజెక్టులను పట్టించుకోరు.. డాన్సులే వచ్చు : అంబటిపై షర్మిల సెటైర్లు



**ఒంగోలు, ప్రభాతవార్త :** ఏపీసీసీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల వైసీపీ ప్రభుత్వంపై మాటల యుద్ధాన్ని మరింత పెంచారు. నేరుగా తన అన్న ఏపీ సీఎం జగన్‌నే టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రలు సందిస్తు న్నారు. తాజాగా జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబుపై సెటైర్లు వేసి ఏపీలో పొలిటికల్ హిట్‌ను మరింత పెంచారు. శనివారం ప్రకాశం జిల్లా మద్దిపాడు సమీపంలో గుండ్లకమ్మ ప్రాజెక్టును వైఎస్ షర్మిల పరిశీలించారు. షర్మిల వెంట మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి, కేంద్ర మంత్రి పల్లంరాజు, పీసీసీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి, మరికొందరు కాంగ్రెస్ నేతలు ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే ఈ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి నిర్మించిన గుండ్లకమ్మ ప్రాజెక్టును వైసీపీ సర్కారు గాలికి వదిలేసింది. ప్రాజెక్టు నిర్వాహణకు ఏడాదికి రూ.కోటి రూపాయలు కూడా కేటాయించడం లేదని ఆమె ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ప్రాజెక్టును పట్టించుకోని మీరా వైఎస్ రాజశేఖరెడ్డి ఆశయాలను నిలబెట్టేవాళ్లు అని ఆమె ఆరోపించారు. ఏపీ తాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆ శాఖ మంత్రి అంబటి రాంబాబుపై ఘాటు విమర్శలు గుప్పించారు. అంబటి సంక్రాంతి డాన్సులు చేస్తున్నారు తప్ప ప్రాజెక్టుల బాగోగులను చూడటం లేదని షెటైర్లు వేశారు. వైఎస్సా ర్‌సీపీలో వైఎస్సా ర్ లేడని, వైఎస్సా ర్ అంటే వైవీ సుబ్బారెడ్డి(వై), సాయిరెడ్డి(ఎస్),(రామకృష్ణారెడ్డి సజ్జల)(ఆర్) అని షర్మిల వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీకి కొత్త అర్థం చెప్పారు.

# భానూ ఆరోగ్యం పాడుచేసుకోవద్దు

## ఎన్నికల్లో విజేతగా నిలిచి నీకు షేకెండ్ ఇస్తా
## మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** రాజకీయాలను స్పోర్టివ్‌గా తీసుకోవాలేగాని ప్రెస్టేషన్‌కు వెళ్ళి ఆరోగ్యం పాడుచేసుకోకూడదని, రానున్న ఎన్నికల్లో ఎవరు దద్దమ్మలో ప్రజలు తీర్పుచెపుతారని, అభివృద్ధి గురించి చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి రాజగోపాల్ పాల్గొన్నారు. ప్రభుత్వవిప్ ఉదయభాను శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి జరిగిందంటే అది తన వల్లనేనని, మాజీ ఎంఎల్ఏ తాతయ్యకు అభివృద్ధి చేతకాలేదని, దద్దమ్మలు అంటూ ఇందుకు చర్చకు రావాలని తాను సవాల్ చేస్తున్నట్లు వ్యక్తిగతంగా ఆహ్వానిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలకు శ్రీరాం తాతయ్య ప్రతిసవాల్ విసిరారు. కూల్‌గా మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో గెలిచి షేకెండ్ ఇస్తాను ఉదయభాను అంటూ ఈప్రభుత్వంలో మీరుచేసిన అవినీతి అక్రమాల గురించి కూడా చెప్తున్నానంటూ పలు ఆరోపణాస్త్రాలు సంధించారు. సహజంగా డీలర్లను ప్రభుత్వ నియమిస్తుందని, కాని ఉదయభాను డీలర్లను నియమించుకుని రేషన్ బియ్యాన్ని ఆయన కుటుంబ సభ్యులు కాకినాడకు ఎగుమతిచేసి సంపాదించుకుంటున్నారని, అదే రేషన్ బియ్యాన్ని పేద ప్రజలకు అందించామేగాని అలా మేము సంపాదించుకోలేకపోయామని వ్యంగ్యంగా విమర్శించారు. పశువుల సంతను కూడా వదలకుండా కుటుంబ ఆదాయంగా మార్చుకుని సంపాదిస్తున్నారని, అక్రమ మైనింగ్‌లో మట్టి అమ్ముకుని సంపాదిస్తూ ఇసుక ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ సంపాదించుకున్నారని, అలా తాము సంపాదించలేదు కాబట్టి దద్దమ్మలేనని అన్నారు. సిగ్గు, దమ్ము గురించి మాట్లాడుతున్న ఉదయభాను గురించి దద్దమ్మలు ఎవరో కూడా ప్రజలకు తెలుసునని ఇది ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. తన హయాంలో రూ.242 కోట్లతో నందిగామ మండలం మాగల్లు, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు, వత్సవాయి మండలం పెంట్యాల వారి గూడెంలో ఎత్తిపోతల పథకాలు నిర్మించామన్నారు. వేదాద్రి, అనిగండ్లపాడు, మంగొల్లు గ్రామాల్లో లెవెన్ కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించామన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో ఇండోర్ స్టేడియం, ప్రభుత్వవైద్యశాలలో డయాలసిస్ సెంటర్, రూ.103 కోట్లతో బలుసుపాడు రోడ్‌లో 3424 టిడ్కో ఇండ్ల ఏర్పాటు, ముక్త్యాల కృష్ణానది నుండి జగ్గయ్యపేటకు కృష్ణాజలాలు, బూదవాడ-రెడ్డినాయకతండలను కలుపుతూ పాలేటిపై బ్రిడ్జి నిర్మాణం, జగ్గయ్యపేట ఊరచెర్వు పక్కన మిని బైపాస్‌రోడ్డు, బుద్ధవిహార్, ఫుట్‌పాత్‌ల ఏర్పాటు, గురుకుల పాఠశాల, కాలేజీలకు భవనాల ఏర్పాటు, అగ్నిమాపక కేంద్ర నిర్మాణం, వంటి అసంఖ్యాక అభివృద్ధి పనులు చేయటంతోపాటు నియోజకవర్గంలో 4530 మందికి రూ.44.60 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్యసహాయానికి నిధులు అందించామన్నారు. ఇది అభివృద్ధిగా మీకు కన్పించటం లేదా అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ రోడ్ లోగల జెడ్‌పి స్థలంలో 72 సెంట్ల స్థలాన్ని ఏడాది క్రితం ముస్లింలకు షాదీఖానా కోసం కేటాయిస్తున్నామని, రూ.75 లక్షల నిధులు తెచ్చానని రంజాన్‌రోజున ఈద్గాలో 5 వేల మంది ముస్లిం సోదరుల సాక్షిగా అల్లాహ్ సాక్షిగా మంజూరయ్యిందని ప్రగల్బాలు పలికి కాగితాన్ని గాల్లో చూపిస్తూ నమ్మబలికి చివరికి ఈస్థలం కాకుండా మున్సిపాల్టీకి సంబంధించిన 29 సెంట్ల స్థలాన్ని షాదీఖానాగా చూపుతూ మోసం చేస్తున్నది ఎవరు అంటూ నిగ్గదీశారు. మున్సిపల్ చైర్మన్, అధికారపార్టీ కౌన్సిలర్లు ఇది సామూహిక/సామాజిక భవనమని కౌన్సిల్ సమావేశంలోనే ప్రకటించారని, ఎన్నికల స్టంట్‌గా వాడుకుని ముస్లిం సోదరుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.

మైనార్టీ నాయకులు సయ్యద్ అన్వర్ మాట్లాడుతూ షాదీఖానా నిర్మాణం జరుగనీయకుండా కోర్టుకు వెళ్ళింది వైఎస్ఆర్‌సిపికి చెందిన వారేనని దాన్ని టిడిపి మీదకు తోస్తున్నారని అన్నారు. కాగా సమావేశంలో పార్టీ నాయకులు మేకా వెం కటేశ్వర్లు, షేక్ సత్తార్, షేక్ సయ్యద్ అన్వర్, షేక్ మదార్‌సాహెబ్, షేక్ అస్లాం, షేక్ ఇంతియాజ్, షేక్ ఫయాజ్, పితాని శ్రీనాథ్, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలో శ్రీరాం తాతయ్య నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్ శనివారానికి 572వ రోజుకు చేరుకోగా 1246 మంది భోజనాలుచేసి తమ ఆకలి తీర్చుకున్నారు.

# వచ్చే నెలలో రూ.500 గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్

## మార్గదర్శకాల రూపకల్పనపై తెలంగాణ సర్కార్ కసరత్తు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** తెలంగాణలో వచ్చే నెల నుండి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీలను అమలు చేయాలని నిర్ణయించుకుంది. ప్రధానంగా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్ సరఫరాతో పాటు, మరో హామీ అయిన గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి అమల చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలియవచ్చింది. దీనికి సంబంధించి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ రెండు పథకాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో వీటి అమలుకు మార్గదర్శకాలను రూపొందిస్తూ కార్యాచరణను సిద్ధం చేసే పనిలో సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు. కాగా ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల నుండి తొలి విడతగా అర్హులను గుర్తించనున్నారు. దరఖాస్తులో ఈ రెండు పథకాలకు నమోదు చేసుకున్న వారి జాబతాలను రూపొందించి, వాటిలో ఎవరిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేయాలనే దానిపై కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే దరఖాస్తుల డేటా ఎంట్రీ చివరి దశకు రాగా, ఈ రెండు పథకాల అర్హతలను గుర్తించేందుకు రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు కూడా ఫైనల్ కానున్నట్లు సమాచారం. వాటి ప్రకారం దరఖాస్తు నుండి రూపొందించిన జాబితాలో అర్హులైన వారిని ఎంపిక చేయనున్నారు. గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ రెండు పథకాలనూ మహిళల పేరుమీదనే అమలు చేయనున్నట్లు అధికారవర్గాల ద్వారా వెల్లడైంది.

# ఈతల పోటీల్లో స్వర్ణపతకం సాధించిన ఉపాధ్యాయుడు లక్ష్మణరావుకు సన్మానం

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** ఇటీవల కర్నూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఈతల పోటీల్లో పాల్గొని స్వర్ణపతకం సాధించిన సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావును సహ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పేరెంట్స్ కమిటి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ధర్మవరప్పాడుతండ పాఠశాలలో శనివారం ఈ అభినందన, సన్మాన సభ నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం మంగతాయారమ్మ సుజాత, ఆరోగ్యమేరి, దయామణి, వసంత, పల్లవి, బాలాజీ, గ్రామ సర్పంచ్ మణి హుస్సేన్, పేరెంట్స్ కమిటి సభ్యులు తావురియ, రవీంద్రనాయక్, సీతారామయ్య తదితర గ్రామ పెద్దలు పాల్గొని లక్ష్మణరావును అభినందిస్తూ, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.





# రాష్ట్రంలో కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం కొండంత అండ

## ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరి సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం కొండంత అండగా ఉంటుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి డిపో వద్దగల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం జరిగిన ఎలక్ట్రీషియన్స్ డే కార్యక్రమంలో ఉదయభాను పాల్గొని వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. తొలత విద్యుత్ బల్బ్ కనిపెట్టిన థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎక్కడా లేనివిధంగా ఆర్టీసి బస్‌డిపో ఎదురుగా 11 కార్మిక సంఘాల వారికి భవన నిర్మాణాలకు స్థలాలను మంజూరు చేయించటమే కాకుండా యూనియన్ కారా ్యలయాల ఏర్పాటుచేశామన్నారు. సొంతిల్లులేని కార్మికులెవరైనా దరఖాస్తు చేసుకుంటే వారికి ఇంటి స్థలం, నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్మికులంతా తను చేసిన కృషిని గుర్తించి వైఎస్ఆర్‌సిపికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అధ్యక్షులు యోహాన్, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## ట్రిపుల్‌సెంచరీ హీరోపై ఐపిఎల్ జట్ల ఆరా

### రంజీట్రోఫీలో తన్మయ్ అగర్వాల్ 366 పరుగులు

**హైదరాబాద్:** రంజీక్రికెట్‌లో హైదరాబాద్ ఆటగాడు తన్మయ్ అగర్వాల్ చరిత్ర లిఖించాడు. ఫస్ట్‌క్లాస్‌నరకికెట్‌లో అత్యంత వేగమైన ట్రిపుల్‌సెంచరీ సాధించి ప్రపంచ రికార్డు సాధించాడు. రంజీట్రోఫీలో అరుణాచలప్రదేశ్‌తో జరుగుతున్న ఈమ్యాచ్‌లో ఈఘనత సాధించాడు. ఆతడి వీర విహారానికి పలు రికార్డులు బద్దలయ్యాయి. దేశవాళీ క్రికెట్‌లో అత్యంత వేగంగా డబుల్‌సెంచరీసాధించిన క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. రంజీట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా నిలిచాడు. తన్మయ్ అగర్వాల్ 181 బంతుల్లో 366 పరుగులుచేసాడు. 119 బంతుల్లో డబుల్‌సెంచరీ సాధించిన ఆతడు 147 బంతుల్లోనే ట్రిపుల్‌సెంచరీ అందుకున్నాడు. 34 ఫోర్లు, 26 సిక్సర్లు బాదేశాడు. అయితే ఇటీవల ఐపిఎల్ వేలానికి మాత్రం జాబితా కాలేకపోయాడు. దుబాయి వేదికగా జరిగిన ఐపిఎల్ వేలంలోకి రాలేదు. గతంలో తన్మయ్ అగర్వాల్‌సన్‌రైజర్స్ జట్టులోసభునయుడు. ఆఇంటర్‌స్టేట్ టి20 టోర్నీల్లో సత్తాచాటిన ఆతడిని 2017లో సన్‌రైజర్స్ 10 లక్షలకు తీసుకుంది. 2018లో కూడా జట్టులోనే ఉన్నాడు. అయితే ఒక్కజట్టులో కూడా ఆడలేదు. తర్వాత తన్మయ్‌ను ఆరెంజ్ ఆర్మీ వదిలేసింది. 2022 వేలంలో పరీక్షించుకోగా నిరాశే ఎదురయింది. ఎడమచేతి వాటం టాపార్డర్ బానయటర్ అయిన ఆతడిపై ఏజట్టు ఆసక్తిచూపించలేదు. ఇపుడు ట్రిపుల్‌సెంచరీ హీరోను అందరూ ఆరాతీస్తున్నారు. సన్‌రైజర్స్ తన్మయ్‌ను వదిలేసి పొరపాటుచేసిందని కామెంట్లతో సోషల్‌మీడియాలో హోరెత్తిస్తున్నారు.

# మూడోరోజు ఇంగ్లండ్ జోరు

### భారత్‌పై 126 పరుగుల ఆధిక్యం



**ఉప్పల్(హైదరాబాద్):** భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టులో ఇంగ్లండ్ తొలిరెండురోజులు తేలిపోయినా మూడోరోజు మాత్రతం సత్తా చూపించింది. బౌలింగ్, బానయటింగ్‌లో తన పటిమను చాటిచెప్పింది. యంగ్ బ్యాటర్ ఓలీపోప్ అజేయశతకంతో టీమిండియా ముందు పోరాడే లక్ష్యం నిలిపే దిశగా ఇంగ్లండ్ పయనిస్తోంది. ఓవర్‌నైట్ స్కోరు 421/7తో మూడోరోజు ఆటప్రారంభించిన భారత్ మరో 15 పరుగులు మాత్రమే జోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. జట్టు స్కోరు 436 వద్దే చివరి మూడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ అయింది. దీనితో తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 190 పరుగుల ఆధిక్యం లభించింది. రవీంద్రజడేజా 87 పరుగులచేసి సెంచరీమిస్‌చేసుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్; జోరూట్ నాలుగు వికెట్లు తీసాడు. టామ్ హార్ట్లీ రెండు, రెహాన్ అహ్మద్ రెండు, జాక్ లీచ్ ఒక వికెట్‌తీసారు. అనంతరం భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ప్రారంభించిన ఇంగ్లండ్ ధాటిగా బ్యాటింగ్‌చేసింది. తమ జట్టుకు అచ్చొచ్చిన బజ్‌బాల్‌తరహాలో ఇంగ్లీష్ బానయటర్లు పరుగులు రాబట్టారు. దీనితో సుమారు ఐదు రన్‌రేట్‌తోపరుగులు వచానచయి.

అయితే జాక్‌క్రాలీ 31ని ఔట్‌చేయడంతో రవిచంద్రన్ అశ్విన్ భారత్‌కు తొలివికెట్ అందించాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఓలిపోప టీమిండియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నాడు. రెండో వికెట్‌కు డకౌట్‌తో కలిసి 57 బంతుల్లోనే68 పరుగులు జోడించాడు. ఈ దశలోబుమ్రా స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లు తీసి టీమిండియాను పోటీలోకి తెచ్చాడు. డనెట్ 47 పరుగులుచేసి క్లీన్ బౌల్డ్ చేసిన బుమ్రా జోరూట్‌ను రెండు పరుగుల తర్వేత ఎల్బీడబ్ల్యుగా పెవిలియన్ చేర్చాడు. రవీంద్ర జడేజా వేసిన అద్భుతమైన బంతికి జానీ బెయిర్‌స్టో 10 పరుగులుచేసి వికెట్ సమర్పించుకున్నాడు. కెప్టెన్ బెన్‌స్టోక్స్ ఆరుపరుగులేచేసిసింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాడు. దీనితో ఇంగ్లండ్ 163/5తో నిలిచింది. ఇంగ్లండ్ ఆలౌట్ కావడానికి ఎంతోసేపు పట్టదని అంతా భావించారు. కానీ ఓలీపోప్ మొండిగా బ్యాటింగ్‌చేసాడు.

ఈ క్రమంలోనే సెంచరీపూరినతచేసుకున్న పోప్ లీడ్‌ను వందపరుగులు దాటించాడు. బెన్‌ఫోక్స్‌తో కలిసి ఆరో వికెట్‌కు 112 పరుగులుజోడించాడు. చివరిలో ఫోక్స్ 34 పరుగులవదనద ఔట్ అయినా రెహాన్ అహ్మద్16 పరుగులతోకలిసి మరో వికెట్‌పడకుండా జాగ్రతనత పడ్డాడు. మూడోరోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ ఆరు వికెట్ల నష్టానికి 316 పరుగులతోనిలిచింది. ఓలీపోప్ 148 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 126 పరుగుల ఆధిక్యంలోకొనసాగుతోంది.



## 43 యేళ్ల వయసులో రోహన్ బోపన్న రికార్డ్!

**మెల్‌బోర్న్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతున్న భారత వెటరన్ టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సరికొత్త రికార్డు నమోదుచేసాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి ఈ ఏడాది మెన్స్ డబుల్స్ టైటిల్ నెగ్గాడు. ఆదివారం మెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో రోహన్ బోపన్న మాథ్యూ ఎబ్డెన్‌జోడీ 7-6, 7-5 తేడాతో సిమోన్ బొలెలి ఆండ్రియా వవస్సోరిలపై గెలిచి టైటిల్ నెగ్గింది.

బోపన్నకు తన సుదీర్ఘకెరీర్‌లో ఇదే తొలిగ్రాండ్‌స్లామ్ టైటిల్ కావడం విశేషం. భారత్ తరపున మెన్స్ డబుల్స్ విభాగంలో 2012లో లియాండర్‌పేస్ తర్వాత ఈ టోర్నీలో టైటిల్ నెగ్గిన తొలి భారతీయుడిగా బోపన్న రికార్డులు సాధించాడు. ఈ విక్టరీతో బోపన్న టెన్నిస్‌లో పలు ఘనతలు అందుకున్నాడు. 43 ఏండ్లవయసులోమెన్స్ డబుల్స్ టైటిల్ నెగినగన బోపన్న టెన్నిస్ ఓపెన్ ఎరాలో ఈఘనత సాధించిన సీనియర్‌గా రికార్డుల్లో నిలిచాడు. టెన్నిస్ చరిత్రలో ఇప్పటివరకూ అమెరికా టెన్నిస్ ప్లేయర్ మైక్‌బ్రియాన్ పేరిట ఈ రికార్డు ఉంది. ఆసీస్ ఓపెన్ నెగ్గేనాటికి బోపన్న వయసు 43 ఏళ్ల 329 రోజులు. బోపన్నకు ఇది మూడోగ్రాండ్ స్లామ్ ఫైనల్‌కాగా విజేతగా నిలిచింది మాత్రం ఆసీస్ ఓపెన్ 2024లోనే కావడం విశేషం. 2010లో బోపన్న పాక్ ఆటగాడు ఐమ్ ఉల్‌హక్‌ఖురేషితో కలిసి యుఎస్ ఓపెన్ ఫైనల్‌చేరాడు.



## గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్న రింకూఫాదర్

**కోల్‌కత్తా:** టీమిండియా నయా ఫినిషర్‌గా పేరు తెచ్చుకున్న రింకూసింగ్ అత్యంత పేదరికంనుంచి వెలుగులోకి వచ్చాడు. ఐపిఎల్, టి20ల్లో చెలరేగుతూ తన స్థానం సుస్థిరంచేసుకున్నాడు. వచ్చేటి20 ప్రపంచకప్‌లో భారత్‌కుప్రధాన ఆయుధంగా సిద్ధమవుతున్నాడు. అయితే రింకూసింగ్ తండ్రి ఖన్‌చంద్రసింగ్‌కు సంబందించి ఒక విడియో వైరల్ అవుతోంది.


రింకూ తండ్రి గ్యాస్ సిలిండర్లు డెలివరీచేసూనత కనిపించాడు. ఖన్‌చంద్ర సింగ్ గ్యాస్ సిలిండంర్ల సరపఙాతోనే తన ఐదుగురుపిల్లలను పెంచి పెద్దచేసాడు. వారిలోమూడో కొడుకు రింకూసింగ్ తన ట్యాలెంట్‌తో టీమిండియా తలుపుతట్టాడు. రింకూభారత జట్టులోకి వచ్చాక కూడాఖన్‌చంద్ర తన వృత్తిని కొనసాగించడంపై నెటిజన్లు ఫిదా అయ్యారు. రింకూఫ్యామిలీ గ్రేట్ అంటూ కామెంట్లు కురిపించారు. కష్టాన్ని నమ్ముకునే వాళ్లకు విజయగర్వం ఉందనడానికి ఇదే నిదర్శనమని హార్ట్‌టచింగ్ విడియో అని అంటున్నారు.

### మహిళా ప్రీమియర్‌లీగ్‌పై

## లండన్ క్రికెటర్ల సందిగ్ధం

**లండన్:** మహిళలప్రీమియర్ లీగ్ రెండోసీజన్ తేదీలు రావడంతో అన్ని ఫ్రాంచైజీలు లీగ్‌కు సన్నద్ధతపై దృష్టిపెట్టాయి. పలువురు విదేశీక్రికెటర్లు జట్టుతోకలిసేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఇంగ్లండ్‌మహిళానరకికెటర్లకు మాత్రం ఇపుడు అనిశ్చితి ఏర్పడింది. డబ్ల్యుపిఎల్ రెండోసీజన్ ఫిబ్రవరి 23నుంచి మార్చి 17వరకూ జరుగుతుంది. 22 మ్యాచ్‌ల ఈ టోర్నీ ముగిసిన రెండురోజులకే న్యూజిలాండ్‌తో టి20 సిరీస్ ఉంది. ఆ తర్వాత అక్టోబరులో మహిళల టి20 ప్రపంచకప్ జరుగుతుంది. ఒకవేళ డబ్ల్యుపిఎల్‌లో ఆడితే నేరుగా కివీస్‌తో పొట్టిసిరీస్‌లో ఆడాల్సి వస్తుంది. అందుకని దేశానికి ఆడాల లేక వుమన్ ప్రీమియర్‌లీగ్‌నుంచి తప్పుకోవాలా అని ఇంగ్లండ్‌క్రికెటర్లకు అయోమయం పట్టుకుంది. దేశానికే తొలిప్రాధాన్యం ఇవ్వాలని కొందరు పేరొనకంటున్నారు. ఇంగ్లండ్ ప్లేయర్ లారెన్‌బెల్ ఇప్పటికే టోర్నీనుంచి వైదొలిగింది. రెండోసీజన్‌లోయూపివారియర్స్ ఫ్రాంచైజీ తరపున ఆడాల్సిన ఆమె న్యూజిలాండ్ సిరీస్‌కోసం జట్టును వదిలేసింది. ఆమెస్థానంలో శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు జట్టుతో కలుస్తోంది. ఇంగ్లండ్ మహిళానరకికెటర్లలో పలువురు డబ్లునయపిఎల్‌లో ఆడుతున్నారు. అలిసే క్యాప్సే, ఇసీ వాంగ్, నాట్ స్కీవర్‌బ్రంట్, హీథర్‌నైట్, సోఫీ ఎకిల్‌స్టోన్, డానీ వ్యాట్‌లు రెండోసీజన్‌లోనూ సత్తాచాటేందుకు ఎదురుచూస్తున్నారు. నిరుడు జరిగిన తొలిసీజన్‌లో ముంబయి ఇండియన్స్ విజయాల్లో నాట్ సీనకవర్‌బ్రంట్, ఈసీ వాంగ్‌కీలక పాత్రపోషించారు. దాంతో ముంబయి ఈ ఇద్దరినీ రిటైన్‌చేసుకుంది.

## ఆసీస్ ఓపెన్ విజేతగా అరెనా సబలెంక



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియన్‌ఓపెన్ విజేతగా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన అరినా సబలెంక సాధించింది. చైనా క్రీడాకారిణి జెంగ్ క్వినెన్‌పై సబలెంక 6-3, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. తొలిసెట్‌లో కాసనత పోరాడిన జెంగ్ తర్వాతచేతులెత్తేసింది.

2013నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను వరుసగా రెండోసారి దక్కించుకున్న తొలి మహిళా ప్లేయర్‌గా సబలెంక రికార్డు సాధించింది. లీనా తర్వాత పదేళ్లలో తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడుతున్న తొలిచైనా అమ్మాయిగా 21 ఏళ్ల జెంగ్ ఘనత సాధించింది. తుదిపోరులో మాత్రం సబలెంకకు ఎదురు నిలవలేకపోయింది. ఇక టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన ప్లేయర్ సబలెంక కావడం గమనార్హం. ఇపుడు సబలెంక విజేతగా నిలిచింది.

# ఈ సారీ డిజిటల్ బడ్జెట్..

### యాప్, వెబ్‌సైట్‌లలో కేంద్ర బడ్జెట్ ప్రత్యక్షం

**న్యూఢిల్లీ, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది ఆరోసారి. గతేడాది మాదిరిగా ఈ సారీ పేపర్‌లెస్ బడ్జెట్‌నే ప్రవేశపెట్టనున్నారు. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో తయారుచేసిన ట్యాబ్ ద్వారా మంత్రి బడ్జెట్‌ను చదివి వినిపించనున్నారు. పార్లమెంట్‌లో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోని సమాచారం సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేందుకు యూనియన్ బడ్జెట్ అనే వెబ్‌సైట్‌తో పాటు, యాప్‌ను కేంద్రం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బడ్జెట్ ప్రతులను ఎలా చూడొచ్చు? అందులో ఏయే వివరాలు ఉంటాయి? ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత యాప్‌లో బడ్జెట్ పిడిఎఫ్ ప్రతులు విడుదల చేస్తారు. వాటితో పాటు మంత్రి పూర్తి బడ్జెట్ ప్రసంగం, డిమాండ్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లులు, కేటాయింపులు సహా మొత్తం బడ్జెట్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను ఈ యాప్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో బడ్జెట్



హైలైట్స్ పేరుతో సెక్షన్ ఉంటుంది. ఇందులో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భం గా అందులోకి ముఖ్యాంశాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంటారు. మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టడం పూర్తయిన తర్వాత ప్రసంగానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు సైతం ఇందులో అందు బాటులో ఉంటాయి. డిజిటల్ ఇండియా స్ఫూర్తితో ఆర్థిక వ్యవహారాల శాఖ సూచన లతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ బడ్జెట్ యాప్‌ను డిజైన్ చేసింది. ఆరోగ్యసేతు, ఈకోర్ట్ సర్వీసెస్, మై గవర్నమెంట్ వంటి యాప్‌లను ఎన్ఐసి డిజైన్ చేసింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఓఎస్‌లకు అనుగుణంగా ఈ యాప్‌ను తీర్చిదిద్దింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ఐఓఎస్ వెర్షన్‌లలో అందుబాటులో ఉంది. ప్లేస్టోర్, యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంగ్లిష్, హిందీ భాషల్లో అందుబాటులో ఉంటుంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసే ముందు ఇది ఎన్ఐసి రూపొందించిన యాప్ అవునా? కాదా? అనేది తప్పనిసరిగా సరి చూసు కోవాలి.

## ఇ-మార్కెట్లో నంబర్-1గా ఫ్లిప్‌కార్ట్

**ముంబై, జనవరి 27:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ 48శాతం మార్కెట్ వాటా తో ఈ రంగంలో దేశంలో అగ్రగామిగా నిలిచింది. ఈ మేరకు అలయన్స్ బెర్న్‌స్టీన్ తాజా నివేదిక పేర్కొంది. అలాగే దేశంలో అత్యం త వేగంగా వృద్ధి చెందుతున్న ఆన్‌లైన్ కామర్స్ పోర్టల్‌గా 'మీషో' నిలిచింది. బెర్న్‌స్టీన్ నివేదిక ప్రకారం వార్షిక ప్రాతిపదికన ఫ్లిప్‌కార్ట్ 21శాతం వృద్ధి చెందింది. అదే సమయం లో మీషో యూజర్ బేస్ 32 శాతం పెరిగింది. మరో ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా వినియోగ దారుల వృద్ధి 13శాతానికి పరిమితమైంది. ఫ్లిప్‌కార్ట్‌లో మొబైల్స్ 50శాతం, వస్త్రాలు 30శాతం అత్యధికంగా అమ్ముడవుతున్న కేటగిరీలో నిలిచాయి. ఆన్‌లైన్ స్మార్ట్‌ఫోన్ విభాగంలో 48శాతం, ఫ్యాన్ విభాగంలో 60శాతం వాటాను ఫ్లిప్‌కార్ట్ దక్కించుకుంది. నెలకు సరాసరి 12 కోట్ల యాక్టివ్ యూజర్లతో మీషో వేగంగా అభివృద్ధి చెందు తున్న సంస్థగా నిలిచింది. గత యేడాది కాలంలో ఈ ప్లాట్‌ఫాంపై ఆర్డర్లు 43శాతం వృద్ధి సాధించాయి. మళ్లీ మళ్లీ షాపింగ్ చేసే వినియోగ దారులు 80శాతం ఉండగా, రెవెన్యూ 54శాతంపెరిగింది. నీల్సన్ మీడియా అధ్యయనంలో




మాత్రం అమె జాన్ ఇండియా ప్రాధాన్యమైన ఇ-కామర్స్ బ్రాండ్‌గా నిలిచింది. రిలయన్స్‌కు చెందిన అజియో కూడా వినియోగదారులను వేగంగా పెంచు కుంటోంది. యూజర్లపరంగా 30శాతం వాటాను కలిగి ఉంది. ఇదే విభాగంలో యాక్టివ్ యూజర్లపరంగా 50 శాతాని కిపైగా మార్కెట్ వాటాతో ఫ్లిప్‌కార్ట్‌కుచెందిన మింత్రా టాప్ ప్లేస్‌లో ఉంది. కిరాణ సరుకుల విక్రయంలో ఇ-గ్రాసరీ ప్లాట్‌ఫాం బ్లింకిట్ 40శాతం, ఇన్‌స్టామార్ట్ దాదాపు 39శాతం, జెప్టో 20శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకున్నాయి.

## ఆరోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్.. ఇవీ ప్రత్యేకతలు

**ముంబై, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టి రికార్డ్ సృష్టించబోతున్నారు. ఎందుకంటే ఇప్పటివరకూ 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరున ఉంది. ఆయన వరుసగా ఆరుసార్లు బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. ఫిబ్రవరి 1న వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టడంద్వారా నిర్మలా సీతారామన్, మొరార్జీ సరసన చేరనున్నారు. అయితే ఇప్పటి వరకూ అరుణ్‌జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హా, మన్మో హన్ సింగ్ వరుసగా ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టా రు. నిర్మలాసీతారామన్ 2019జులైలో తనమొదటి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. ఈసారి ప్రవేశపెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మత్రమే. ఇందులో కొత్త పథ కాలేవీ ఉండవు. చెప్పాలంటే ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో మొదటి 4 నెలలకూ కేంద్రం చెయ్యబోయే ఖర్చుల కు పార్లమెంట్ ఆమోదం తీసుకోవడానికే ఈబడ్జెట్.

ఆ తర్వాత కొత్తగా వచ్చే ప్రభుత్వం మళ్లీ సాధారణ బడ్జెట్ ప్రవేశ పెడుతుంది. ఒకవేళ మళ్లీ బిజెపి అధి కారంలోకి వస్తే, మళ్లీ సీతారామనే సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలుంటాయి. ఈ బడ్జెట్‌పై ఏ అంచనాలూ పెట్టుకోవద్దని ఆల్రెడీ నిర్మలా సీతారామన్ ఇదివరకే చెప్పారు. అయినప్పటికీ ఎన్నికల ముందు వస్తున్న బడ్జెట్ కావడంతో దీనిపై ప్రజల్లో ఆసక్తి ఉంది.

# టాటా, ఎయిర్‌బస్ మధ్య హెలికాప్టర్ డీల్!

**ముంబై, జనవరి 27:** టాటాగ్రూప్, ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ హెలికాప్టర్లను తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయని విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా తెలిపారు. స్వదేశీ, స్థానికంగా హెలికాప్టర్లు తయారు చేయడానికి ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా చేసిన అనేక వాగ్దానాలలో భాగంగా రెండు సంస్థలు హెచ్125 హెలికాప్టర్లను తయారు చేయడానికి ఈ ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ఫ్రాన్స్, భారతదేశం మధ్య పెరుగుతున్న సంబంధాలు, ముఖ్యంగా రక్షణ, అణుశక్తి, అంతరిక్షంలో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడనున్నాయి. 2023లో మోడీ ఫ్రాన్స్‌లో బాస్టిల్ డే వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు జలాంతర్గామి కొనుగోళ్లు, రాఫెల్ యుద్ధ విమానాల ప్రణాళికలను ఆవిష్కరించారు.




వారు వడోదర సౌకర్యం వద్ద కనీసం 40 సి-295 రవాణా విమానాలను తయారు చేయనున్నారు. దీనిని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ పర్యవేక్షించనుంది. ప్రధాన కాంపోనెంట్ అసెంబ్లీలు, ఏవియానిక్స్, మిషన్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ హార్నెస్‌ల ఇన్‌స్టాలేషన్, హైడ్రాలిక్ సర్క్యూట్‌లు, ఫ్లైట్ కంట్రోల్స్, డైనమిక్ కాంపోనెంట్స్, ఫ్యూయల్ సిస్టమ్, ఇంజన్‌ల అసెంబుల్ చేయనున్నారు. 'దేశ నిర్మాణానికి హెలికాప్టర్లు కీలకం. 'మేడ్ ఇన్ ఇండియా' సివిల్ హెలికాప్టర్ నమ్మకమైన న్యూ ఇండియాకు చిహ్నంగా ఉండడమే కాకుండా దేశంలో హెలికాప్టర్‌మార్కెట్ యొక్క నిజమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుంది' అని ఎయిర్‌బస్ సిఇఒ గుయిలౌమ్ ఫౌరీ అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14